

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

---

Fiftyfirst Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 19th March 1965

The House met at Half past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

---

## ORAL ANSWERS TO QUESTIONS

*ADMINISTRATIVE TRIBUNAL FOR GOVT. OFFICERS*

1375—

* 3958 Q.—*Sri P. Rajagopala Naidu (Thavanampalle) :* Will hon. the Chief Minister be pleasey to state :

(a) whether the Government are contemplating to have an Administrative Tribunal to redress the grivances of the officials ; and

(b) if so, when it will come into being ?

*The Chief Minister (Sri K. Brahmananda Reddy) :* (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ పి రాజగోపాలనాయుడు : ఉద్యోగుల విషయంలో చాలా అన్యాయాలు జరుగుతుండడం, అన్యాయాలు జరిగినా అపోజిషన్ వారు రిప్రజెంట్

చేయడానికి వీలులేకుండా ఉండడం, ఏమైనా చేస్తే political pressures తీసుకువస్తున్నారనడం జరుగుతున్నది. Executive ను independent గా పెట్టాలంటే జరిగిన అన్యాయాలు Administrative Dribunal ముందు పెట్ట డానికి అవకాశం ఉండాలి. ఆ విషయం ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : రెవెన్యూ బోర్డును రద్దు చేసి దానిబదులు ఒక ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేయవచ్చును. అటువంటి ఆలోచన ఏమైనా ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : రెవెన్యూ బోర్డు రద్దుకు administrative tribunal కు సంబంధం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) : ముఖ్యమంత్రిగారు లేదని చాలా క్లుప్తంగా సమాధానం చెప్పారు. ఇది కొంచెం ఆలోచించవలసిన విషయమే. మా నోటీసులోనికి చాలా కేసులు వస్తున్నాయి. కాని మీకు చెప్పడానికి శాసన సభ్యులం కావడం వల్ల ఇబ్బంది ఉన్నది. మూడు నాలుగు సార్లు rejected అని వ్రాస్తారు. అప్లికేషన్ మరల పెట్టుకుంటే అదే indiscipline క్రింద భావి స్తామని అంటారు. ప్రభుత్వానికి చాలా సహాయకారిగా ఉంటుంది. Administrative Tribunal ను వేస్తే grievances ఉన్న ఆఫీసర్లు అక్కడకు పోతారు. వారు ఇచ్చిన decision పై ఆర్డరు పాస్ చేయడానికి వీలుంటుంది. Service matters లో మంత్రుల work కూడా చాలా lighten అవుతుంది. ఆలోచి స్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : బాగా ఆలోచించడం జరిగింది. ఉన్నితన్ కమిటీవారు సిఫార్సు చేయడం, దానిపై dissent రావడం, ప్రభుత్వం ఆలో చించడం జరిగింది. ఇది ఏమంత క్షేమం కాదని అనుకున్నాము. అట్లా అయితే ఏదీ solve కాదు. ఇప్పుడు కూడా administration లో అన్యాయం జరిగిం దని వారు రకరకాలుగా అప్లికేషన్లు పెట్టుకుంటూంటారు. Statutory appeals, memorials ఉన్నాయి. వాటిని తనిఖీ చేస్తుండడం, agree కావ డం, reject చేస్తూండడం జరుగుతూంటుంది. అడ్మినిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా Administrative Tribunal ఉండడం మంచిది కాదు. Discipline కూడా undermine అవుతుంది. బాగా కుణ్ణంగా ఆలోచించాము.

శ్రీ టి. కె. ఆర్ శర్మ (కర్నూలు) : Administrative reforms committee వారికి administrative tribunals ఉంటే బాగుంటుందనే విషయం refer చేసారా ? వారి పరిశీలనలో ఏమైనా ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నాకు తెలియదు Administrative Reforms Oommittee లో అన్ని విషయాలు ఆలోచించుకోవచ్చును. చేయ దలచుకున్న సిఫార్సులు చేయవచ్చును.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) లేదని ముఖ్యమంత్రి గారు curt గా చెప్పారు. ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటో, ఆ నిర్ణయానికి రావ డానికి గల కారణాలు ఏమిటో వివరణ చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కారణాలు కాదు - అనేకమైన representations వస్తాయి. దానికి డిపార్టుమెంటల్ హెడ్స్, సుపీరియర్ ఆఫీసర్స్ ఉంటారు. అనేక రకాలుగా సిఫార్సు చేయడం ఉంటుంది. Administrative tribunal is unconnected with the administrative. దీనిపై అప్పీలు ఉండాలికదా. ఇది endless అవుతుంది. Somehow we are not prepared to agree.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) · ప్రభుత్వ వ్యవహారాలు ఎట్లా నడ వాలి ఇవన్నీ ఆలోచించే కదా administrative tribunal ఏర్పాటు చేసి నప్పటికి విచారణ చేసేది. ప్రభుత్వం తల్లక్రిందులు చేయాలనే అభిప్రాయం వారికి ఉండదు కదా ! Experiment గా నైనా చూస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదని మనవి చేసాను.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందుల) : Staff Councils ఉన్నాయికదా. వాటి ద్వారా ప్రభుత్వోద్యోగుల కష్టనిష్ఠురాలు తీర్చడానికి వీలుంటుంది కదా !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : చేస్తూనే ఉన్నారు Joint Staff Council ఉన్నది. District Councils ఉన్నాయి. ఇబ్బందులు అక్కడ చెప్పడం, సిఫార్సులు చేయడం, ప్రభుత్వం ఆలోచించి అంగీకరించడం, లేక reject చేయ డం జరుగుతూంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) . ఇదంతా endless గా జరు గుతుంది. కనుక అంగీకరించడం లేదు అన్నారు. ఒక ప్రొసీజర్ laydown చేయవచ్చును. ఒకసారి అప్పీలు చేసిన తరువాత మరల revive చేయడానికి అవకాశం లేదని పెట్టవచ్చును. ఒక independent body set up చేస్తే grievances redress కావడానికి, administration అపార్థాలు చేసుకో కుండా నడవడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. Endless అవుతుందనే భయం

అక్కరలేదు. You can lay down some procedure to end the endlessness దానిని పునరాలోచించడానికి పూనుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదని మనవి చేశాను. సరిగా ఆలోచించక పోతే కదా పునరాలోచించడం. అన్నీ క్షుణ్ణంగా ఆలోచించిన తరువాత నే వద్దని అనుకున్నాము

శ్రీ పి. రాజగోపాలనాయుడు : Executive ను judiciary ని separate చేసుకున్నాము. ఆ విధంగానే executive authority లో ఉన్న judicial powers ప్రమోషన్ వగైరాలలో favouritism చూపించినపుడు administrative tribunals ఉంటేనే సాధ్యం అవుతుంది. ఆ విధంగానే executive లో ఉన్న judicial powers కూడా సపరేట్ చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Statutory remedies ఉన్నాయి. గెజిటెడ్ ఆఫీసరుగా ప్రమోషన్ ఇవ్వాలంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ కన్‌సల్టేషన్ కావాలి. Superior authorities ఉంటారు, Confidenial reports ఉంటాయి. రకరకాలైనవి ఉన్నాయి. There is no need, Sir, there is full protection.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : Staff Councils ఉన్నాయి కదా అన్నారు. వాటి గురించి నిన్న వచ్చింది. నాగార్జునసాగర్ లో 700 మంది employees విషయంలో 1961 లో ఆలోచించి, 1962 లో under consideration అని 1963 లో కూడా under orders అని ఇంతవరకు తేమలలేదంటే, ఇంకా తొమ్మిది నెలలవరకు తెమల్చలేము అంటున్నారంటే ఏమి పని అక్కడ జరుగుతుందో తెలుస్తూనే ఉంది. కనీసం tribunal అయినా ఉంటే కొంత expedite చేయడానికి అవకాశం ఉంటుందేమో !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారు సంబంధం లేనిదేదో చెబుతున్నారు.

శ్రీ పి గున్నయ్య (కొత్తూరు) : మంత్రులు జిల్లాలలో పర్యటన చేసేటప్పుడు, ఆయా శాఖల ఉద్యోగులు జిల్లా కలెక్టరుతో సహా తమ కష్టనిష్ఠూరాలను మంత్రివర్యులతో చెప్పుకోడానికి పర్మిషన్ ఇస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఎప్పుడైనా సరే departmental head permission తీసుకొని చూడవచ్చు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ముఖ్యమంత్రిగారు నిష్కర్షగానే చెబుతున్నారు. మా మనస్సులోని anxiety వల్ల మరల అడుగుతున్నాను. Endless

అవుతుందని చెబుతున్నారు. Endless కాకుండా ఉండడానికే మా ప్రపోజల్. రాజ్యాంగంలో ఒక opportunity ఉంది అది Administrative Tribunal ద్వారా ఇస్తే వారి appeals endless గా ఉండవు తిరిగి ఆలోచిస్తారా అని తిరిగి అంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇది ఊరికే light hearted గా తీసుకున్న decision కాదు ఉన్నితన్ కమిటీ సిఫార్సు చేసినది దానిపై dissent వచ్చినది తరువాత consider చేశాము. సెక్రటరీలు, చీఫ్ సెక్రటరీగార్లు ఆలోచించారు. "It will not only undermine discipline" ప్రతి దానికి parallel administration run అవుతూ ఉంటుంది.

*Mr. Speaker :* Does such a thing exist anywhere in any other State in the country?

*Sri P. Rajagopala Naidu :* Even in France there are administrative tribunals.

*Mr. Speaker :* I am asking whether there are any in our country.

*Sri P. Rajagopala Naidu :* Let us initiate.

*Mr. Speaker :* Why should we start with an experiment here ?

*Sri P. Rajagopala Naidu :* It is not an experiment, Sir; it has been experimented in other countries. Why not we experiment here ?

*Sri K. Brahmananda Reddy* : I have not travelled to France.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఉన్నితన్ కమిటీకి dissent ఇచ్చారు అన్నారు. ఆ dissent ను కమిటీ రిపోర్టు submit చేసిన తరువాత ప్రభుత్వానికి ఇచ్చారు. ఉన్నితన్ కమిటీకి ఇవ్వలేదు కమిటీ రిపోర్టులో లేదు తరువాత dissent is presented to the Government. గవర్నమెంట్ సెక్రటేరియట్‌లో ఇష్టం లేనివారు చేసినట్లు కనబడుతుంది ఉన్నితన్ కమిటీ suggestions ఆలోచిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి : లేదండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : లేదంటున్నారు.

*Mr Speaker*: That is the answer.

*Sri Vavilala Gopalakrishnayya* : That cannot be the answer. There are two points ఒక కమిటుంటే ఉన్నితన్ కమిటీ రిపోర్టులో లేదంటారా ? దాని dissent గవర్నమెంటుకు సరాసరి ఇవ్వలేదు. కమిటీకే ఇచ్చినారంటారా ? లేకపోతే గవర్నమెంటు సెక్రటేరియటు దీనికి వ్యతిరేకం చేయాలని చేసినారంటారా ? రెండింటిలో ఏది లేదంటున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఉన్నితన్ కమిటీ రిపోర్టులో ఉన్నదనే కదా నేను చెప్పింది. దానిపైన dissenting note ఉందని చెప్పాను కదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Dissent Note దానికి కాదు ఇచ్చింది. న్యాయంగా dissent note ఏ కమిటీలోనైనా సరే కమిటీ ద్వారా రావాలి. గవర్నమెంటుకిచ్చారు గాని దానితో పాటు ఇవ్వలేదు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి . Dissenting Note దానిలోనే ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : లేదండి అదే నేను చెబుతున్నాను. మీరు ఎల్లుండి రికార్డు తెప్పించండి. మళ్ళా చెప్పమనండి. Whether it is sent through the Chairman of the Unnithan Committee or directly submitted to the Government. It is directly submitted to the Government by Sri I. J. Naidu.

*Sri K. Brahmananda Reddy*: I am sorry, Sir; the Administrative Reforms Committee's views and the dissenting note thereon by one of its members..

*Sri Vavilala Gopalakrishnayya*: That is true, Sir; He is giving a reference; but my point is whether the report was given along with the dissent note. It is not given. He can refer to it even to-day.

*Mr. Speaker :* Next question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, వారు విసుగుకుంటే ఎలాగండి !

*Mr. Speaker*: Not that way; anyhow the dissenting note is there, whether it was sent along with the report or later on; after all it might be an irregularity; that is all.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ point నాకు కావాలి

*Sri K. Brahmananda Reddy :* While that may be so, Sir; I am not prepared to agree. My information is: "The Administrative Reforms Committee's views and the dissenting note thereon by one of its members is extracted below..."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా "thereon" అనే మాట లోనే ఉందండి

*Mr. Speaker :* As it is, he has no clear information as to whether it was submitted along with the report or not. There it is written "along with the report".

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ మాట లేదు. Review చేసినట్లు కమిటీ రిపోర్టు along with dissent note అంటే dissent తో సహా ఆలోచించామని గాని dissent తో పంపించినట్లు ఆ మాటలో లేదు రెండూ కలిపి ఆలోచించారని ఉంది కాని ఇచ్చారని ఎక్కడా లేదు

*Mr. Speaker :* Very good; next question.

### *MICANITE FACTORY AT GUDUR*

1376—

* 1977 Q.—*Sri A. P Vajravelu Chetty ( Put by Sri P. Rajagapal Naidu )*: Will hon. the Chief Minister be pleased to state:

(a) whether a Micanite Factory at Gudur has gone out of production;

(b) if so, what are the reasons therefor; and;

(c) what steps are proposed to be taken by the Government to revive the industry there?

*Sri K. Brahmananda Reddy* · (a) Yes, Sir.

(b) The factory substained heavy loss and fell into large arrears of Income tax.

(c) The factory which was owned by a private Company went into voluntary liquidation and hence the Government could not help in the matter.

*Sri Pillalamarri Venkateswarlu :* I would like to know the capital involved. దానికి capital ఎంత? Government money shares ఏవయినా ఉన్నాయా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి · గవర్నమెంటుకి ఏమీ సంబంధం లేదు పది సంవత్సరాల క్రితం ఆ factory పెట్టినారు సరిగా నడపలేదు లండన్ నుంచి ఒకాయనను తీసుకువచ్చినారు జర్మన్ నుంచి ఒకాయనను తీసుకువచ్చినారు. చూసినారు

*THE HYDERABAD CHEMICALS AND FERTILISERS, LTD. BELLAMPALLI*

1377—

* 3520Q.—*Sri K. Rajamallu (Put by Sri Vavilala Gopalakrishnayya)*: Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that large number of fertilisers bags are sold away to the unknown persons and the cost of the same was not accounted for in Company's books of the Hyderabad Chemicals and Fertilisers, Ltd., Bellampalli ;

(b) is it also a fact that on a complaint received, an enquiry has been started by the above Company to unearth the real culprits ; and

(c) is it also a fact that an Accountant-cum-Cashier of the Hyderabad Chemical and Fertilisers, Ltd., Bellampalli had disappeared with a sum of Rs. 18,000 and uptil now his whereabouts are not known?

*Sri K. Brahmananda Reddy*: (a), (b), (c) No, Sir.

### *CHODAVARAM SUGAR FACTORY*

1378—

* 3700 Q *Sri Vavilala Gopalakrishnayya*: Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have given any loan to the Chodavaram Sugar Factory, Chodavaram, Vizag district;

(b) if so, the year-wise particulars of loans given to the said factory from its inception ;

(c) the steps taken by the Government to collect the loan amount from the said factory ; and

(d) the profit gained or loss sustained by the said factory from its inception to-date (year-wise)

*Sri K Brahmananda Reddy*: (a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise

(d) 1961–62–No profit or loss

1962–63–Loss of Rs. 6·10 lakhs,

1963–64-Loss of Rs. 6.25 lakhs.

శ్రీ తెన్నేటి విశ్వనాథం · అధ్యక్షా, లోన్సు ఇవ్వనేలేదా ? working capital కు 25 లక్షలు ఇచ్చారు Loans ఇవ్వనేలేదనేశారు (a), (b), (c) లేదనేశారు

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి అవును. ఎందువల్లనంటే స్టేట్ గవర్నమెంట్ ఏమీ ఇవ్వలేదండి. The Government invested in the shares of the society to an extent of Rs 25 lakhs, besides furnishing a guarantee-Loan from I.F.C. upto Rs 45 Lakhs వారు తీసుకుంటే దానిని గ్యారంటీ చేసాము Loans from L. I. C. Rs. 20 lakhs తీసుకుంటే గ్యారంటీ చేసాము

శ్రీ తెన్నేటి విశ్వనాథం · Working Capital కి last year 25 లక్షలు ఇవ్వలేదా ? ఈ సంవత్సరం ఇస్తున్నారు ప్రతి సంవత్సరం ఇవ్వవలసి వస్తుందికదా,

*Sri K. Brahmananda Reddy*: The State Government have also furnished guarantee in favour of the State Bank of India to enable the society to raise a loan of Rs. 25 lakhs for working capital.

శ్రీ తెన్నేటి విశ్వనాథం. సరేలెండి Loan అయితేనేం, గ్యారంటీ అయితేనేం. In effect it is the same.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) · గత సంవత్సరం నుంచి loss వస్తుందని చెప్పారు. ఎందుచేత వస్తుందో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మన క్రొత్త factories లో ఇది ఒకటి. first three years ప్రతి ఫ్యాక్టరీకి కొంచెం నష్టం వస్తుంది.

శ్రీ పి రాజగోపాలనాయుడు : గవర్నమెంటు నామినేటెడ్ బాడీస్ ఈనాడు బోర్డు ఆఫ్ డైరెక్టర్ గా ఉన్నది, నష్టం వస్తున్నది షేరు హోల్డర్సుకి దానిమీద కంట్రోల్ లేదు. అందువల్ల షేరు హోల్డర్సుకి first charge గా declare చేస్తారా ? Central Government Loan కి guarantee ఇచ్చినారు Who is to give guarantee to the share-holders ? There fore do you make the shares as first charge ?

*Sri K Brahmananda Reddy*: That question does not arise Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : మొట్టమొదటి సంవత్సరం లాభం వచ్చిన తరువాత రెండు సంవత్సరాలు నష్టం వచ్చినట్లు చదివారు అలాంటప్పుడు ప్రారంభంలో లాభం వచ్చి - క్రొత్త ఫ్యాక్టరీ అయితే ప్రారంభంలో నష్టం రావచ్చు, ప్రారంభంలో లాభం వచ్చి తరువాత నష్టం రావడానికి Board of Directors యొక్క mismanagement ఉందని రిపోర్టులు వచ్చాయా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : Mismanagement ఏమీ లేదు. 62-63 లేదని, నేను చెప్పింది 61-62 no profit, no loss అని చెప్పాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : 61-62 నుంచి deteriorate ఎందుకయినది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి 1961-62 లో అసలు productiner కి వెళ్లిందో లేదో ఎంత నష్టం వచ్చింది అనేది అనుమానంగా ఉంది 62-63 లో క్రష్ చేసిన కేనే 28,000 63-64 లో 1,16,800 క్రష్ చేసినటువంటిది 64-65

లో యిప్పటికి 69,000 అనుకోండి. కాబట్టి 61-62 లో no profit, no loss అంటే practically is has not functioned that year

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: లాభం, నష్టం రాలేదంటే work చేసిన తరువాత లాభం, నష్టం తెలుస్తుంది గాని వర్కు చేయనిదే లాభం, నష్టం విష యం ఏమి తెలుస్తుంది. అందువల్ల It must have worked for some time టన్నేజి తగ్గి ఉండవచ్చు. అసలు వర్కు చేయలేదనే అర్థం మీరు చదివిన reply లో స్ఫురించలేదు

*Sri K. Brahmananda Reddy*: Till the sugar factory went into production, the expenditure incurred by the factory is capitalised (till it actually went into regular production, Sir) and hence the factory worked at no-loss no-profit position till 1961-62.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం): అధ్యక్షా, Sugar factories కి loss రాకూడదు అన్నీ కంట్రోలే Manual labour control price, sugarcane control price, sugar selling agency control price. నష్టం ఎప్పుడు వస్తుందంటే sugar crushing, defective crushingఅయితే loss వస్తుంది. లేకపోతే loss రావడానికి ఆస్కారం లేదు దాని recovery basis ముఖ్యమంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇప్పుడు loss అంటే - recovery ఒక విష యం అనుకోండి. This is roughly about 9%. తరువాత మనం చూస్తు న్నాం. రాష్ట్రంలో ఉన్నటువంటి sugar factories లో పాతగా పెట్టినటు వంటివి profit లో పనిచేస్తున్నాయి. క్రొత్తగా పెట్టినటువంటి వాటికి initial stage లో teething troubles ఉన్నాయి. Unless they work to the full capacity and crush about 1,50,000 or 1,60,000 tons of sugarcane it would be very difficult to make profit.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: కోఆపరేటివ్ ఫ్యాక్టరీలలో ఒకటైనా లాభంగా ఉన్నాయా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: కొన్ని ఉన్నాయి. ఏటికొప్పాక ప్రాఫిట్. అనకాపల్లి ప్రాఫిట్. ఈ మధ్య స్టార్టు చేసినవి two or three years క్రిందట production లోకి వచ్చినవి. They have to stabilize themselves.

శ్రీ ఎస్ అప్పలనాయుడు (గోలుకొండ) అధ్యక్షా, ఇప్పుడు మినిస్టర్ గారు చెప్పిన ప్రకారం పాతవాటికి Profit వస్తుంది క్రొత్తవాటికి profit రాలేదు అయితే ఇప్పుడు చెరుకు మాత్రం 419 ఒక వెరైటీ, 917 ఒక వెరైటీ ఉంది. దానిలో పాత ఫ్యాక్టరీలు క్రొత్త ఫ్యాక్టరీల కంటె ఎక్కువ డబ్బు చెల్లిస్తున్నారు క్రొత్త ఫ్యాక్టరీస్ అననంగా రేటు ఇవ్వడానికి వీలు లేదని రైతులకు నిస్పృహ కలిగింది. అందువేత ఎక్కువ పండించడానికి అవకాశం చిక్కలేదు. ఇది ఒక కారణం. Administrative side కూడా చెరుకు పండిస్తే cane cutting passes ఇవ్వడంలో అవకతవకలు జరుగుతున్నాయి. అందుగురించి factory కి loss వస్తుందని ప్రభుత్వానికి తెలిసినదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : వారు చెప్పే కారణాలు వున్నవేమో నేను చెప్పలేను కాని దానివల్లనే కాదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ వి సత్యనారాయణ. అధ్యక్షా, ఇది ఒక సంవత్సరంలో లక్ష టన్నులవరకు crushing capacity, recovery 9% పైనవుందని మంత్రిగారు చెబుతున్నారు. మన రాష్ట్రంలో 9% పైన recovery వేటికి ఉన్నా. ఈ ఫ్యాక్టరీలలో లక్షల టన్నులు దాటిన తరువాత నష్టము రావడానికి వీలులేదు ఏ పరిస్థితులలో కాని పాలకొల్లులో గతములో నష్టం వచ్చింది administrative defects వల్ల ఈ సంవత్సరం అక్కడ I. A. S. officer ని వేశారు Full capacity లో run చేస్తున్నది ఈ సంవత్సరం లాభాలు రావచ్చుననే నమ్మకం వుంది వస్తుంది కూడ ఈ ఫ్యాక్టరీలకు ఏ పెట్టుబడి అయితేనేమి కొన్ని కోట్లు పెట్టుబడి పెట్టిన తరువాత administration లో defects వుండడం వల్ల crushing capacity పడిపోయి లాభాలు రావడం లేదు పాలకొల్లు అనుభవం దృష్ట్యా లాభాలు వచ్చేవరకు ప్రతి ఫ్యాక్టరీకి ఒక I.A.S. ఆఫీసర్‌ను వేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి మిగతా ఫ్యాక్టరీల గురించి worry కావలసిన పనిలేదు initial stages లో కొంత loss ఉన్నప్పటికి కాని పాలకొల్లు it is causing a lot of worry. చాల steps ప్రభుత్వం తీసుకొన్నది. నిన్నగాక మొన్న స్పెషల్ ఆఫీసర్ పోయినంత మాత్రాన ఈ 8 నెలల్లోను వచ్చింది కాదు అసలు ఫ్యాక్టరీ పెట్టినచోట sufficient acreage లేదు. That acreage also is dependant upon supply of water which was not settled. ప్రభుత్వం 5 లక్షలు loans రైతులకు ఇచ్చిన తరువాత work చేస్తున్నది కాబట్టి ఇప్పుడు బాగానే పనిచేస్తున్నది. బహుశా లాభాలు వస్తే రావచ్చు ఇక్కడ business managers గా ఉన్నవారు

డిప్యూటీ రిజిష్ట్రార్సుగా ఉంటున్నారు ఇది చాలదేమో ఒక సీనియర్ డిప్యూటీ కలెక్టరునో లేకపోతే ఏలయితే I A S officer ని వేసుకొంటే మంచిదనే భావం ప్రభుత్వానికి వుంది ఇప్పుడు ఆయునాలవలంబు, పాలకొల్లుకు వేశాము I A S officers ప్రతిచోట పోరడం కష్టం అందువేర select list లో నుంచి very senior Deputy Collector ని వేసుకొందామనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, Accounts correct గా వున్నవా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి . ఉన్నవి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం · అధ్యక్షా, కొన్ని గ్రామాలకు cane cutting permits ఇవ్వకపోవడం వల్ల నష్టం వచ్చిందా ? General elections లో వ్యతిరేకంగా ఉన్న గ్రామాలకు తప్ప మిగిలిన అన్ని గ్రామాలకు regular గా ఇస్తున్నారు అనే విషయం మంత్రిగారి దృష్టిలోకి వచ్చిందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నా దృష్టికి రాలేదు.

### *CO-OPERATIVE SUGAR FACTORY IN KURNOOL DISTRICT*

1379—

* 4124 Q.—*Sri T K. R. Sarma*: Will hon. the Chief Minister be pleased to refer to the answer given for Question No. 1074 (4747) on 10-12-1963 and state:

whether the Government have decided to establish a Co-operative Sugar Factory in Kurnool district?

*Sri K. Brahmananda Reddy*: No, Sir.

శ్రీ టి. కె. ఆర్. శర్మ. అధ్యక్షా, కర్నూలు జిల్లాలో కె.సి కెనాలులో సంవత్సరానికి 10 నెలలు నీరు ఇచ్చే పరిస్థితి ఉంది అక్కడ చెరుకు పండించడానికి అవకాశం ఉంది Co-operative basis పైన sugar factories పెట్టుకోడానికి అవకాశం కల్పించాలని అక్కడ నుంచి proposals వచ్చినవి. వాటిని ఆలోచించడానికి ప్రభుత్వానికి ఏమైనా ఆక్షేపణ ఉందా ?

*Sri K Brahmananda Reddy*: The report is that there is no sufficient area-sufficient for a sugar factory, Sir.

అప్పటికి కూడ ప్రభుత్వం [illegible] గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకోలేదు అధ్యక్షా

*Sri T. K. R. Sarma* · Sufficient area means ?...

*Mr. Speaker :* The other day about starting the sugar factory in Nandyal, the Chief Minister gave a reply It is answered twice or thrice There is no point. The Central Government has refused to give license If some people are interested, let them pursue, then the Government will certainly take up.

*Sri T. K. R Sarma :* As you know, the difficulty is unless there is some sort of market that is there for the sale. . Otherwise there is no possibility of potention, if it is taken into consideration and sugar cane and the growing capacity are taken into consideration, there is plenty of scope. If this aspect is considered by the Government, there is no difficulty in recommending the co-operative sugar factory for that purpose That is exactly the reason why I requested the Hon'ble Chief Minister to consider in this aspect.

*Mr. Speaker :* The State Government has once recommended previously. It was turned down by the Central Government. If people come forward, the State Government might consider recommending again.

*CO-OPERATIVE SUGAR FACTORIES*

1380—

* 1395 Q.—*Sarvasri P. Rajagopal Naidu, P. Narayana Reddy and K. Mara Reddy :* Will hon. the Chief Minister be pleased to state :

the profit gained or loss sustained by the Co-operative Sugar Factories in the State during 1963–64 and 1964–65 ?

*Sri K. Brahmananda Reddy* : (a) The results of the working of the Co-operative sugar factories for the year

1964–65 season will be known only after June 1965 as the Co-operative year will close on 30-6-63.

2. By the end of 1963-64 season the Etikoppaka Co operative Sugar Factory has made a net profit of Rs. 6.10 lakhs and the Anakapalli Co operative Sugar Factory net profit of Rs. 33,000/-. The other factories sustained losses as follows.

| | | *in lakhs of rupees as on 30-6-64* |
|---|---|---|
| 1. | Chodovarm Co-operative Sugar Foctory. | 12 35 |
| 2. | Palakol Co-operative Sugar Factory. | 46 04 |
| 3. | Amudalavalasa Co-operative Sugar Factory. | 9.18 |
| 4. | The Chittor Co-operative Sugar Factory | 20 96 |
| 5. | Thandava Co-operative Sugar factory, Tuni. | 0.35 or Rs. 35,000/- |

శ్రీ పి రాజగోపాల నాయుడు: అధ్యక్షా, కనీసం దీనికి ఏదయినా కొన్ని remedial measures తీసుకోవాలి apart from other things. మొలాసిస్ అమ్ముకోడానికి వీలు కల్గించడము లేదు కేంద్ర ప్రభుత్వము 70, 75 రూ॥ల వరకు వెళ్ళేది 6, 10 రూ॥లకు అమ్మేటట్లుగా కంట్రోలు పెట్టారు. Distilleries కి యిచ్చేదానికి కంట్రోలు రేట్సుకి ఎందుకు ఇవ్వాలి – ఇక్కడ ఇంత నష్టము వస్తూవుంటే ఈ విషయములో సెంట్రల్ గవర్నమెంటుకు యీ ప్రభుత్వము వారు రికమెండు చేస్తారా కంట్రోలు తీసి వేయాలని

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి: మేము కూడ అదే మనవి చేస్తున్నాము మొలాసిస్ కి వారు ఇచ్చే కంట్రాక్టు, 5, 6 రూ॥లు టన్నుకు ఇవ్వడము, రకరకాలుగా ఇది అయిపోవడం, దీని సందర్భములో రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముతో సంప్రతించినది అదేగాకుండా యీ రాష్ట్రములోనే మొలాసిస్‌ను utilise చేయడానికి ఏదైనా ఫ్యాక్టరీ పెట్టాలనే ఆలోచన వుంది ఈమధ్య కోఆపరేటివ్

షుగర్ ఫ్యాక్టరీస్ వారు వచ్చి నూ...వారు మేము సెంట్రానికి represent చేశాము, ఇంకా అది pending గా వుంది

శ్రీ డి. సీతారామయ్య: అధ్యక్షా, చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీకి 21 లక్షల వరకు నష్టము వచ్చిందని అన్నారు. మొలాసిస్‌ను తక్కువ ఖరీదుకు అమ్మడము వల్ల నష్టము వస్తున్నదా? లేక ఇతర కారణాలున్నవా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: మొలాసిస్ ఒక కారణమని చెప్పను కాని కేవలము అదే కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: అధ్యక్షా, మొలాసిస్ విషయమై తక్కువ ఖరీదు పెంచుచేద్దామని ఏదో అనుకొంటున్నారు కష్టమని అంత తక్కువగా వేసి. గవర్నమెంటు దృష్టికి ఒక విషయము తీసుకొని రావచ్చునా? ఒక టన్ను కంట్రోలు ఖరీదు 7 రూ॥లు వున్నప్పుడు కే ఒక మనిషిని ప్రత్యేకముగా పంపించి కనుక్కొన్నాము రసీదుకూడ వచ్చింది. టన్ను ఖరీదు 43 రూ॥లు వేశారు. Loading and unloading charges కలుపుకొని ఒక టన్ను ఖరీదు 43 రూ॥లు వేసి ఫ్యాక్టరీవారు పుచ్చుకొన్నారు. రసీదు ఇస్తున్నారు. వారు అనుకొన్న మొత్తరుగా రు 6/- లు లేదు ఇది వారి దృష్టికి వచ్చినదా? లేకపోతే ఆ రసీదు పంపిస్తాను.

*Sri K. Brahmananda Reddy*:— I will find out. The representation made to me then was that though it may not be strictly 5 or 6 rupees, it was taken at a very low price.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: అధ్యక్షా, ఖరీదు రు 6-12-0 అయినప్పటికి loading and unloading charges అన్నీ కలిపి 43 రూ॥ల వరకు వసూలు చేస్తున్నారు అంత దెబ్బ తినలేదని మనవి చేస్తున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: కనుక్కొంటాను.

శ్రీ పి. రాజగోపాల నాయుడు: వారు చెప్పినది ఒక్కచోటనే అధ్యక్షా. అన్నిచోట్ల కాదు కాబట్టి కంట్రోలు తీయించేదానికి ప్రయత్నము చేయాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, తాండవ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి రు 35 వేలు మాత్రమే నష్టము వచ్చింది. మిగతా ఫ్యాక్టరీలకు 46 లక్షలు, 21 లక్షలు, 12 లక్షలు, 9 లక్షలు, ఇంత విపరీతమైన నష్టము వచ్చినది ఈ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు ఇటీవలనే ప్రారంభించినవే. అందువల్ల

management లో, administration లో లోటు వుందేమో ఆలోచిస్తారా? Private sector లో చల్లపల్లిలో యీమధ్యనే start చేశారు వారికి నష్టము రావడములేదు, లాభాలతో run చేస్తున్నారు అలాంటపుడు కోఆపరేటివ్ సెక్టారులోనే ఎందుకు నష్టము రావాలి?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి లేదు చల్లపల్లి ఫ్యాక్టరీ start చేసి చాల రోజులయినది. దాని production 1962-63 లో కొంత జరిగింది 1963-64 లో కొంచెము ఎక్కువ జరిగింది

శ్రీ కె. గోవిందరావు కొత్త షుగర్ ఫ్యాక్టరీస్‌కు ఇన్‌ఎఫిషియేటివ్ డిఫకల్టీస్‌వల్ల కొంత నష్టం వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు చాలా కాలంనుండి పని చేస్తున్న అనకాపల్లిలో 33 వేల రూపాయలు నెట్ ప్రాఫిట్‌క్రింద చూపారు కాని షుగర్ సెక్టారులో 50 వేల రూపాయలు నష్టం చూపించారు చాలాకాలం నుండి లక్షా, 2, 3 లక్షలు లాభాలు వస్తున్నచోట తగ్గిపోతున్నాయంటే ఇతర కారణాలు వుంటాయేమో వాటిని గమనించి వాటిని సరైన పద్ధతిలో పెట్టే మార్గం ఆలోచిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి మొన్న ప్రశ్న వచ్చినప్పుడు మనవి చేశాను అనకాపల్లిది హైకోర్టులో రిట్‌లో వుంది అది తేలగానే సరైన స్టెప్స్ తీసుకొని, వోటర్స్ లిస్ట్ సెటిల్ చేసి ఎలక్షన్స్ పెట్టే ప్రయత్నం చేస్తాము

### *ANCILLARY INDUSTRIES AT RAMACHANDRAPURAM*

1381—

* 3078 Q — *Sri P. O. Satyanarayana Raju (Put by Sri Vavilala Gopalakrishnayya)*:— Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that Czechoslovakian experts have expressed their desire to collaborate in the ancillary industries likely to be started at Ramachandrapuram?

(b) if so, whether any industrialists in our State have come forward to establish ancillary industries; and

(c) if so, the names of industrialists who have come forward?

*[The Minister for Law and Prisons deputised the Minister for Finance and answered the questions ]*

*The Minister for Law and Prisons (Sri P. V. Narasimha Rao)*.— (a) Yes, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

*TIN MINES*

1382 –

* 4189 Q.— *Sri M Pitchaiah (Put by Sri Vavilala Gopalakrishnayya)* :— Will the hon. Minister for Finance be pleased to state :

the names of the places where Tin Mines are available in our State ?

*Sri P. V. Narasimha Rao*:— No deposit of tin minerals is known to exist in any part of the State.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: [illegible] వున్నాయా?

*Sri P. V. Narasimha Rao* :— This question pertains to deposits. టిన్ డిపాజిట్స్, మినరల్స్ ఏమైనా వున్నాయా అంటే – the Director of Geology has reported that there are no deposits.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: మన ఓల్డు ఎమ్.ఎల్.ఏస్ క్వార్టర్స్ ఎదురుగా టిన్ ప్రొడక్షన్ సెంటర్ అని వుంది. అందువల్ల అడిగాను.

*Sri P. V. Narasimha Rao* :— The raw material can always be brought from where it is available and we can have any number of industries based on that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అలా మినిస్టరుగారు సమాధానం చెబితే వచ్చే ఇబ్బంది ఇలానే వుంటుంది.

*Mr. Speaker* — That is true.

### *ANDHRA LOYALA COLLEGE, VIJAYAWADA*

1383—

* 3819 Q.— *Sri M. Lakshmana Swamy (Kankipadu)* .— Will the hon. Minister for Education be pleased to state ·

(a) whether it is a fact that the authorities of the Andhra Loyala College, Vijayawada are collecting abnormal tution fees in their colleges and are not paying U G C. scales to their staff, and

(b) if so, the reasons thereof, and the action taken by the Government in the matter ?

*Sri K. Brahmananda Reddy* :— (a) No such complaints were received against the management.

(b) Does not arise

### *EDUCATION—A CONCURRENT SUBJECT*

1384—

* 3964 Q.—*Sarvasri P. Rajagopal Naidu and P. Shyamsunder Rao* :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the State Government accepted the proposal of making Education a concurrent subject ; and

(b) if so, the reasons therefor ?

*Sri K. Brahmananda Reddy* :— (a) and (b) The matter is under examination of the Government.

*Sri P. Rajagopala Naidu*:— Which Government, Sir ?

*Sri K. Brahmananda Reddy* :— This Government. This House is aware of my views on the matter. We are not agreeable to make it a concurrent subject.

*Sri P. Rajagopala Naidu* :— Congratulations.

*Sri Vavilala Gopalakrishnayya* : I whole - heartedly support the Chief Minister's stand. I feel that they will

stand firm on this issue inspite of pressure from the Centre. వారు హైయ్యర్ ఎడ్యుకేషన్ అంటే కాలేజి ఎడ్యుకేషన్ తీసుకొంటాము. క్రింద మీరు తీసుకొంటారా లేక ఇవి ఇస్తారా అంటారు పంజాబు స్టేటులో సెకండరీ ఎడ్యుకేషన్ కూడ ఇస్తామని చెబుతున్నారు ఇటువంటి బేరాలు లేకుండా Education must be a State subject and it must continue అనేస్టాండ్ తో గట్టిగా వుంటారా, అలా వారిని కోరుతున్నాను

*Sri K. Brahmananda Reddy*:— I wish to persist Sir, with as much capacity as I am capable of.

*Sri Vavilala Gopalakrishnayya* :— Thank you.

*GOVT. HOSPITAL, CHERIAL*

1385—

* 3732 Q.— *Sarvasri M. Kamaluddin Ahmed (Charial) and G. Mallikharjuna Rao (Chillamcharla)* :— Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) is it a fact that the Government Hospital, Cherial of Jangaon Taluk, Warangal District, is running without a doctor for the last six months; if so the reasons therefor; and

(b) will the Government post a doctor, immediately ?

*The Minister for Health and Medical (Sri Y. Sivaramaprasad)* :— (a) Yes, Sir. The doctor, who was working in the hospital, was selected for M.D. (Pathology) and was relieved on 5-8-1964 to proceed on leave and to join the course.

(b) A doctor has since been posted to the Government Hospital, Cherial, by the District Medical Officer, Warangal, and he has reported for duty on 3-2-1965 Forenoon.

*Mr. Speaker* :— That is, after the question was sent.

*Sri Y. Sivaramaprasad* :— Yes, Sir.

*Mr. Speaker* :— The Doctor was posted after the question was sent.

*Sri Y. Sivaramaprasad* :— Yes, Sir. On 3-2-1964.
(Laughter)

*Mr. Speaker* :— That is, after the question was sent. That is why arrears of charges are paid only after the questions are sent and Doctors are posted only after questions are sent.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, మీరు మాకు ఒక సహాయం చేయాలి మీరు ఎలా చేస్తే ఇక్కడకు వచ్చినా రాకపోయినా పనులు జరుగుతాయి లేకపోతే జరుగవు.

*Mr. Speaker :*— That is why we have allowed the question. If this question had not been pressed the Doctor would not have been posted there

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తమరు మొన్నకూడా చెప్పారు టీచర్స్ లేనప్పుడు అడిగినప్పుడు వేస్తారు గవర్నమెంటు ఎలాగూ సహాయం చేయదు మీరే చేయాలి

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి మీరు ఎరో చేయటం లేను మీరు డిపార్టుమెంటుకు పంపుతుంటే వారే నేరుగా పంపిస్తున్నారు నేను కరీంనగర్ కు సంబంధించి రెండు ప్రశ్నలు పంపిస్తే, మీరు డిపార్టుమెంటురు పంపిస్తే డిపార్టుమెంటు వారు నాకు నేరుగా పంపారు, వారి మీదనే నా కంప్లయింటు,

మిస్టర్ స్పీకర్ . మీరు ఏవిధమైన ప్రశ్న అడిగారో నాకు తెలియలేదు. దయచేసి నాకు చెప్పండి. ఇటువంటి ప్రశ్న అయితే ఎలౌ చేస్తాను. కన్సిడర్ చేస్తాను. ఏ విధమైన ప్రశ్న అడిగారో నాకు తెలియదు.

*HOSPITAL BUILDING AT SATYAVEEDU*

1386—

* 4335 Q.— *Sri T. Balakrishnaiah (Satyaveedu)*:— Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether any estimate has been sanctioned to construct hospital building at Satyavedu in Chittoor district during the year 1964-65 ; and

(b) if so, when the construction will be started ?

*Sri Y. Sivarama Prasad*:— (a) No, Sir. Plans and estimates are awaited.

(b) After the land acquisition proceedings are completed.

శ్రీ టి. బాలకృష్ణయ్య: ఇప్పటికైనా ఎస్టిమేట్సు శీఘ్రంగా తయారు చేయించి హాస్పిటల్ కట్టించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్: లాండు ఎక్విజిషన్ పూర్తి కాగానే పని చేస్తామని చెప్పాను.

*RAJAMPETA GOVERNMENT HOSPITAL*

*1387—

* 3636 Q — *Savasri K. Mara Reddy (Rajampet) and P. Narayana Reddy (Mydukur)*:—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that a Lady Doctor's post is vacant in Rajampeta Government Hospital ; and

(b) if so, the reasons for not posting a Lady Doctor there ?

*Sri Y. Sivarama Prasad*.— (a) Yes, Sir.

(b) Due to shortage of Women Assistant Surgeons, the post was not filled However, the Woman Assistant Surgeon, Family Planning Clinic, Rajampeta is attending to the work in the Government Hospital, Rajampeta.

*Sri K Mara Reddy :* She is not able to cope up with the work in the Hospital. She is not able to cope up with the Family Planning as well as Maternity side. Will they post another Lady Doctor ?

*Sri Y. Sivarama Prasad*: As soon as a Woman Assistant Surgeon is avaialable, I am ready to post her. The only thing is due to scarcity of Women Assistant Surgeons we entrusted the duties of the Family Planning also.

శ్రీ ఎం రాంగోపాలరెడ్డి హాస్పిటల్స్‌లో డాక్టర్స్ లేరంటున్నారు. రిటైర్ అయినవారిని కొంతకాలం వేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ రిటైర్ అయినవారిని రి ఎప్పాయింట్ చేస్తున్నాము లేడీ డాక్టర్స్ దొరకటం కష్టంగా ఉంటున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం లేడీ డాక్టర్స్ స్కేర్సిటీ ఉన్నదని 2, 3 సంవత్సరాల నుండి చెబుతున్నారు, హెచ్చు మంది లేడీస్ మెడిసిన్‌కు రావడానికి స్పెషల్ ఎన్‌డ్యూస్‌మెంటు ఇవ్వకూడదా ?

శ్రీ వై. శివరామప్రసాద్ ఏది ఇవ్వాలో తెలియటం లేదు. గూరప్రాంతాలకు వేస్తే వెళ్లడానికి సందేహిస్తున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం స్పెషల్ స్కాలర్‌షిప్స్. స్పెషల్ ఎలవెన్స్ ఇస్తే, హెచ్చు ఫెసిలిటీస్ ఇస్తే ఎక్కువ మంది లేడీస్ జాయిన్ అవుతారు

శ్రీ వై శివరామప్రసాద్ ఆ ఐడియా ఇప్పుడే ఇచ్చారు కాబట్టి బుర్రలో పెట్టి ఆలోచిస్తాము

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి కొంత పర్సంటేజ్ ఇస్తున్నాము ఇందులో అదర్ సైడ్ కంప్లయింటు వుంది మెడికల్ ఎగ్జామినేషన్ పాస అయిన తరువాత పెండ్లి చేసుకొని వెళ్లిపోతున్నారు, వారికి ఎందుకు అవకాశం ఇస్తారనే పాయింటు ఆఫ్ వ్యూ కూడా ఉంది

శ్రీ పి రాజగోపాలనాయుడు . రాజంపేట హాస్పిటల్‌లో పది సంవత్సరాల నుండి ఎప్పుడైనా లేడీ డాక్టరును వేశారా ?

*Mr. Speaker :* Dearth of Lady Doctors.

*Sri P. Rajagopala Naidu* · Yes, Sir.

అన్ని హాస్పిటల్స్‌లో వున్నప్పుడు పది సంవత్సరాల నుండి అక్కడ లేడీ డాక్టర్ లేని పరిస్థితి ఏమిటండీ ?

*Mr. Speaker :* In my place Koyılakuntla there has been a Government Hospital for the last 25 years. I wrote a D. O. Letter to the Minister for Public Health and the average attendance is about 750. There is only one Doctor. He is unable to cope up with the work. For want of hands, they are not able to post. That is the reply I got. There is dearth of Lady Doctors.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అయ్యా, ముఖ్యమంత్రిగారు. వాళ్లు పెళ్ళిచేసుకొని వెళ్ళిపోతున్నారు భర్తల దగ్గరకు అని చెప్పుతున్నారు. మరి ఎక్కడికి పొమ్మంటారు వాళ్లను ?

మిస్టర్ స్పీకర్ · వాళ్లు మంచి పనే చేస్తున్నారు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి అట్లా కాదండి. ఇప్పుడు ఒక qhota ఇస్తూనే ఉన్నాము. ఒక percentage కొంతమంది complaint ఏమిటంటే మనము ఇంత ఖర్చుపెట్టి చేసిన తరువాత కొంతమంది వెళ్ళిపోతున్నారు. మరి వారికి అంత అవకాశము ఇవ్వవలెనా అనేది ఉన్నది అనుకోండి. అయితే ప్రభుత్వము attitude is certain. We want more lady doctors. We want more to the employed and more to come in.

శ్రీ వై. శివరామప్రసాద్ · వెళ్లడం అంటె, profession లో లేకుండా వెళ్లుతున్నారంటె

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇప్పుడు medical colleges లో seats provide చేయడం కూడా girls కు ఎక్కువగా provide చేసేటట్లయితే, ఈ ఇబ్బంది తీరుతుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ ఇప్పుడు కొంత percentage ఉన్నదండి. చేస్తున్నాము ఇంకా ఎక్కువ అంటె ప్రతీవాళ్ళు ఏమవుతారు ?

### *GOVT. HOSPITAL AT VIJAYAWADA*

1388—

* 3815 Q.—*Sri M. Lakshmanaswamy:* Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the construction of new Government hospital at Vijayawada has been taken up ; and

(b) if so, the stage at which is stands ?

*Sri Y. Sivarama Prasad*: (a) & (b): No Sir, Plans and estimates have been received and they are under consideration.

శ్రీ ఎం లక్ష్మణస్వామి · ఇంత ఎక్కువగా ఆలస్యం జరగడానికి కారణం ఏమిటి ? అంతేకాదు, అక్కడ బెజవాడలో ఉన్నటువంటి పాత hospital ను E S. I. Hospital గా మారుస్తారని తెలుస్తున్నది. ఇదివరకు Maternity

Hospital గా ఉంచుతారని వారు. మరి ఏదైనా అలాంటి మార్పు చేసేటప్పుడు ఆలోచనచేసి చేస్తారా ?

శ్రీ వై. శివరామప్రసాద్ : మొన్న demand అప్పుడు కూడా దీన్ని గురించి తర్జనభర్జన జరిగింది. E. S. I. వాళ్లతో negotiate చేస్తున్నాము. రెండు hospitals, General Hospital Maternity కి గాని, ఇంకో దానికి గాని ఒకచోట ఉంచేటే convenient గాని రెండుచోట్ల అయితే రెండు establishments, అక్కడ equipment, ఇక్కడ equipment వేరుగా ఉండడానికి, ఒకదానికి equipment తక్కువగా ఉంటుందని ఒకేచోటనే ఉంచాలని ఉద్దేశము.

మిస్టర్ స్పీకర్ అదేదో correspondence లో ఉన్నది, It may be decided very soon L I. C. వాళ్లకు..., That is what he said, if I remember correct.

## *REGIONAL HISTORICAL RECORDS SURVEY COMMITTEE OF ANDHRA PRADESH*

1389—

* 3361 Q.—*Sarvasri A. Sriveswara Rao and V. Satyanarayana*: Will the hon. Minister for Exeise and Prohibition be pleased to state:

(a) whether the Regional Historical Records survey Committee of Andhra Pradesh had recommended to the Government during this year, for publication of records relating to Telugu districts pertaining to the period from 1836 to 1857 which were not published so far and obtain copies of the Mackenzie Collections from the Oriental Manuscripts Library, Madras; and

(b) if so, what is the action taken by the Government to implement those recommendations?

*The Minister for Excise and Prohibition (Sri M. R. Appa Rao)*: (a) Yes, Sir. The Regional Historical Records Survery Committee of Andhra Pradesh at its second meeting held at Tirupathi on 19-9-54 had recommended

that the Government of Madras be requested to take necessary steps for the publication of records relating to the Telugu districts for the period 1836 to 1857 preserved in the H.R.O. and to acquire copies of records relating to Telugu districts in the Mackenzie Collections preserved in the oriental Manuscripts Library, Madras.

(b) The Government of Madras had been requested.

1. To get the record guides printed from 1836 to 1857 and to transfer the oriental records to this Government as they are essential for this Government.

2. To send copies of the Mackenzie Collections after printing and to give the manuscripts to this Govern ment. Their reply is awaited.

శ్రీ పంకా సత్యనారాయణ : మరి గడువు అయిపోయిన తర్వాత మద్రాసు గవర్నమెంటు వారికి మళ్ళీ reply రాకపోతే reminder వ్రాశారా ? మళ్ళీ దానికి మన ప్రభుత్వం చేసేటటువంటి ప్రయత్నం ఏమైనా చెబుతారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు : నవంబరులో వ్రాయడం జరిగింది. నేను personal గా కూడా Madras Chief Minister గారిని కలుసుకొని మాట్లాడినాను. మళ్ళీ ఒక వారము, 10 రోజుల క్రిందట ఒక reminder letter కూడా వ్రాశాను. మళ్ళీ రాకపోతే personal గా మళ్ళీ వెళ్లి మాట్లాడతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇది 18 సంవత్సరాల నుంచి జరుగుతున్నటువంటి విషయమండి. వారు అక్కడ Guides వ్రాసుకొనిన తరువాత మన records పంపించాలి. లేక వారే ఇక్కడికి వచ్చి ఎందుకు వ్రాసుకో కూడదు. ఆ విధంగా effective గా మన గవర్నమెంటుకు ఎందుకు చేయ కూడదు ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు. నేను వెళ్ళి personal గా భక్తవత్సలం గారితో మాట్లాడినాను. He is also Minister for Education. వారికి అనవసరం ఆ records. వారికేమీ పనిలేదు వాటితో. అవి ఆంధ్ర records. అందువల్ల బహుశా ఇస్తారని అనుకోంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది చాలా సంవత్సరాల నుంచి pending లో ఉన్నది. త్వరలో పరిష్కారం చేసేటట్లు చూడండి.

శ్రీ ఎం ఆర్ అప్పారావు అందుకనే నేను personal గా వెళ్ళి మాట్లాడాను మళ్ళీ కూడా వెళ్ళి మాట్లాడతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వాళ్ల point చాలా చిన్నదండి. కాకుంటే records ఏమైనా మనకు పంపించడానికి ఒప్పుకున్నారట. వాటికి guides వ్రాయడానికోసం అవి అక్కడే ఉంచుకొంటారట. నేను అనేది కావా లంటె వాళ్లనే ఇక్కడికి రమ్మనండి. వాళ్లకు కావాలంటె Guest House, hospitality కూడా ఇస్తాము ఇక్కడే వ్రాసుకొని పొమ్మనండి అంతేగాని మన records అక్కడ పెట్టుకొంటె ఎట్లా ? ఇప్పుడు దానివల్ల మనకు వచ్చేనష్టం మనవిచేస్తున్నాను. ఇప్పుడు మనవాళ్లు Gazeteers వ్రాస్తున్నారు. కాని దానికి కావలసిన material record అక్కడ ఉండిపోయింది. అందువల్ల defective గా ఈ Gazeteers రాబోతున్నాయి అందువల్ల అది ఆలోచిస్తారా ?

శ్రీ ఎం ఆర్. అప్పారావు: అదేనండి, try చేస్తాము. ఇవ్వమని అడుగుతున్నాము.

శ్రీ. సి. బాలిరెడ్డి (పులివెందుల): ఆ records ఎందుకోసం ఇన్ని రోజుల నుంచి బయటికి రాలేదు ? అవేవైనా వస్తే చెన్నపట్నం నుంచి మనకేదైనా వస్తుందనా ?

శ్రీ ఎం ఆర్. అప్పారావు: దాంట్లో ఏమి ఉంది అవి historical records అవి అక్కడ ఉన్నట్లు అందరికి తెలుసు కాని partition అప్పుడు అవి మనకు ఇవ్వలేదు. అక్కడే ఉంచారు

*BHADRACHALAM SRI RAMA TEMPLE RENOVATION COMMITTEE*

1390—

* 3984 Q.—*Sri P. Rajagopala Naidu*: Will the hon. Minister for Municipal Administration be pleased to state.

(a) whether Bhadrachalam Sri Rama Temple Renovation Committee had made any collections for the renovation of the temple;

(b) if so, the amount collected; and

(c) the amount spent so far on the renovation of the above temple?

*The Minister for Municipal Administration (Sri A. Venkataramayya)*: (a) The answer is in the affirmative.

(b) Rs. 19,44,784–62 p.

(c) Rs. 16,93,938–17 p.

(ఎ) చేశారండి.

(బి) రూ 19,44,784-62 పై.

(సి) రూ. 16,93,938-17 పై.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఈ దేవాలయం పునరుద్ధరించడానికి ఎంత డబ్బు కావలసివుంటుందని అంచనా వేశారు? ఇప్పుడు 16 లక్షలు ఖర్చు అయి పోయిందికదా. మిగతా డబ్బు ఏ విధంగా చేయబోతున్నారు?

శ్రీ ఎ. వెంకట్రామయ్య : 19 లక్షల రూపాయలు వసూలు చేసినారని చెప్పాను. 16 లక్షల రూపాయలు ఖర్చు అయింది. మిగతా 2 లక్షలు చిల్లర ఇప్పుడు ఉన్నదండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అది కాదు నేను అడిగింది. ఇప్పుడు దానిని పునరుద్ధరించడానికి ఎంత డబ్బు కాబడుతున్నదని అంచనా వేశారు? Estimate ఎంతో చెప్పితే, ఆ మిగతా డబ్బు ఎట్లా చేయబోతున్నారు అని నా ప్రశ్న.

శ్రీ ఎ. వెంకట్రామయ్య : దానికి ప్రత్యేకంగా estimate ఏమీ తయారు చేయలేదు. షుమారు elevation కు 20 లక్షల రూపాయలు అవుతుందని ఊహించినట్లుగా ఉన్నది. ప్రత్యేకించి అంచనాలు ఏమీ లేవు.

మిస్టర్ స్పీకర్ : కాని, ఇప్పటికేమో 16 లక్షలు అయిపోయింది. మరి మీరు చేసే పనికి ఇంకా ఎన్ని లక్షలు కావలసి ఉంటుందో మీకేమైనా idea ఉన్నదా?

శ్రీ ఎ. వెంకట్రామయ్య. Idea లేదండి. ఇంకా estimates తయారు చేయలేదండి.

మిస్టర్ స్పీకర్ : Approximate గా చెప్పండి. ఈ 16 లక్షలు భూమి లోకే పోయింది. మరి super structure కు షుర్కీ ఇంకా ఎన్ని లక్షలు కావలసి వస్తుందో అదేదైనా మీకు idea ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య. తెలిసినదాన్ని బట్టి, 2 లక్షల 50 వేల రూపాయలు లోగడ వసూలుచేసిన దాంట్లో ఉన్నది. మరి ఆ గర్భాలయం, ఆ మహా

మండపాలు, అక్కడ ఉండేటటువంటి కార్యక్రమాలు కావడానికి ఇంకాషుమారు 3, 4 లక్షల రూపాయలు కావలసివస్తుందని అనుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ Foundation వరకే ఇంత అయిందని మేము వినడం. I don't know, my information may be wrong.

శ్రీ తెన్నేటి విశ్వనాథం. ఈ accounts ఇదివరకు audit అయినాయా ? ప్రతి సంవత్సరం news papers లో కూడా publish చేయాలని rules లో వ్రాసినారు. అవి publish కాలేదు దాని విషయమై action తీసుకుంటున్నారా ? ఆ defenders పైన ఏమైనా responsibility fix చేయదలచుకున్నారా ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య. ఈ audit అనేది ఇదివరకు చేయించాలని చెప్పడం జరిగింది. కొన్ని సంవత్సరాలు అయిందని అంటున్నారు Audit చేయించమని orders ఇవ్వడం జరిగిందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం Government orders లో ప్రతి సంవత్సరం కూడా press లో ఈ audit accounts, report అంతా publish చేయాలని వ్రాసివున్నది కదా మరి ఆ విధంగా చేయనందుకు action ఏమైనా తీసుకొంటారా ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య Audit చేయవలసిందని instructions ఇవ్వడం జరిగింది. కాలేదు అనేటటువంటి విషయం గురించి report కూడా అడిగాము. అదంతా వచ్చిన తరువాత పరిశీలించడం జరుగుతుంది

శ్రీ పి రాజగోపాలనాయుడు : దేవాలయాన్ని పునరుద్ధరించడానికి కావలసిన మిగతా డబ్బును ఎవరు భరిస్తారండి ? గవర్నమెంటు భరిస్తుందా లేక దాన్ని collect చేస్తున్నారా ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య అది ఇతరుల దగ్గరనుంచి ధర్మాలు వసూలు చేయడం కూడా జరుగుతుంది మరి ఇప్పుడు వచ్చినటువంటి committee ప్రభుత్వము కూడా కొంత అప్పు ఇవ్వవలెనని వారు చెప్పడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. ఇప్పుడు గర్భాలయం నిర్మాణం చేస్తున్నారు. దానికి అయిదు లక్షల రూపాయలు కావలసివస్తే 2 లక్షలు ఉంది అని అన్నారు. అంటే చివరకు గోపురము కట్టే time లో వదలిపెట్టేసి మళ్ళీ దానిని ఎండకు, వానకు వదలిపెట్టడం అనేది జరగకుండా అది పూర్తిచేసేవరకు ప్రభుత్వం ఏదైనా బాధ్యత వహిస్తుందా లేకపోతే మధ్యలో ఏదైనా కమిటీవేస్తుందా.

ఇప్పటికి ఒక కమిటీ అప్పుడు వెళ్ళిపోయింది. కనుక దేవాలయం సగం కట్టేసి గోడలతో వదలిపెట్టకుండా, ప్రభుత్వం గోపురం పూర్తి అయ్యేవరకు, చివరి దాకా పని జరిగేటట్లు ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య : తప్పకుండా ఇప్పుడు ఉన్న కమిటీవారు పూర్తిగా అన్ని విధాలా అలంకారాలతో కట్టేటటువంటి అంతా చూస్తారని, అంతా పూర్తిగా తయారవుతుందని ఆశిస్తున్నాను.

*RENOVATION WORK OF BHADRACHALAM TEMPLE*

1391—

* 4265 Q.—*Sarvasri P. Rajagopal Naidu, P. Shyamasunder Rao (Achanta) and M. Pitchaiah*: Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Renovation Committee of Bhadrachalam temple is functioning now ;

(b) if not, the agency which is taking up this renovation work ;

(c) The Progress of renovation work made so far ;

(d) whether the Government are aware of the fact that a Satyagraha Committee has been formed and it has resorted to Satyagraha from 1-12-1964 for achieving their demands regarding the renovation programme of Sri Rama Temple at Bhadrachalam ;

(e) the demands of the said organisation ; and

(f) the action taken by the Government ?

*Sri A. Venkataramayya*: (a) The answer is in the affirmative.

(b) This clause does not arise.

(c) Regarding Garbhalayam no programs has been made sizes the date of its demolition. The following since works have been completed.

(1) Formation of Road from Sivalayam to T. T. Devasthanam choultry.

(2) Chandramouli Sadanam.

(3) Construction of a culvert on Ghat Road.

(4) Improvements and additions to Janakamma choultry.

(5) Kalyanamandapam (Minor things to be done).

(6) T. T. Devasthanam choultry temple choultry etc.

(d) The answer is in the affirmative.

(e) The demand was to arrest delay in the reconstruction of the temple.

(f) A fresh renovation committee was constituted on 27-1-1965 with instructions to take up the renovation work immediately. The Committee has started functioning.

(ఎ) పని చేస్తున్నది.

(బి) ఇది ఉత్పన్నం కాదు.

(సి) గర్భాలయం పడగొట్టినప్పటి నుంచి దాని పని ఏమీ జరగలేదు. ఈ క్రింద నిర్మాణాలు మాత్రం పూర్తి అయినాయి

1. శివాలయం నుండి తిరుపతి - తిరుమలై దేవస్థానం సత్రందాకా రోడ్డు నిర్మాణం.

2. చంద్రమౌళి సదనము

3. ఘాటు రోడ్డుమీద culvert నిర్మాణము

4. జానకమ్మ సత్రానికి చేర్పులు, అభివృద్ధి పనులు.

5. కళ్యాణ మండపం చిన్న చిన్న పనులు మిగిలి ఉన్నాయి.

6 తిరుపతి - తిరుమల దేవస్థానం సత్రం మొదలైనవి.

(డి) తెలుసునండి.

(ఇ) దేవాలయం పునర్నిర్మాణం ఆలస్యం జరగకుండా చేయాలనేదే సత్యాగ్రహ సంఘంవారి కోరిక.

(ఎఫ్) కొత్త పునరుద్ధరణ సంఘం 27-1-65 తేదీన ఏర్పాటు అయింది. పని వెంటనే ప్రారంభించవలసిందని సంఘాన్ని ఆదేశించడం జరిగింది. ఆ సంఘం పని చేయడం ప్రారంభించింది.

### *OLD AGE PENSION SCHEME*

1392—

* 275 (4112) Q.—*Sarvasri J. T. Fernandez, P. Subbaiah, P. Rajagopala Naidu, M. Ramagopal Reddy, D. Seetharamaiah, A. P. Varjavelu Chetty, M. Pitchaiah and K. Rajamallu*: Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Old Age Pension Scheme is still in operation ;

(b) what is the allotment made for the last three years and this year for this purpose ;

(c) whether the aid is given in monthly payments or in a lumpsum ;

(d) the total number of people that have been given Old Age Pensions in the State since the inception of the Scheme ; and

(e) if an applicant whose name is not included in the National Register of an area, his case is debarred from consideration for pension ; or is verification from other sources acceptable ?

*The Minister for Social Welfare (Smt. T. N. Sadalakshmi)*: (a) Yes, Sir.

(b) The allotments made for the last three years and the current year are as follows :

| | |
|---|---|
| 1961–62 | Rs. 1.75 lakhs |
| 1962–63 | Rs. 1.75 lakhs |
| 1963–64 | Rs. 3.25 lakhs |
| 1964–65 | Rs. 25 lakhs. |

(c) The aid is given in monthly payments.

(d) 4525 upto the end of November, 1964.

(e) A person whose name is not included in the National Register of Citizens for the relevent areas, is not debarred from consideration for the grant of an Old Age Pension, but his case will be considered, after verification of his age from other sources.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఈ ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ బ్లాక్సు ద్వారా కాకుండ ప్రభుత్వం తన అధికారుల ద్వారా ఇచ్చే ప్రయత్నం చేస్తుందా ?

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి : బి డి ఓస్‌కు ఇచ్చాము

శ్రీ పి. రాజగోపాలనాయుడు . అది స్టాండింగ్ కమిటీ రికమెండేషన్స్ ద్వారా జరుగుతుందికదా ? అక్కడ పొలిటికల్ ఫాక్షన్స్ అవీ ఉంటాయి కనుక ఇబ్బందిగా ఉన్నది ఆ సంబంధం లేకుండ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇప్పిస్తారా ?

శ్రీమతి టి యస్. సదాలక్ష్మి : బి.డి.ఓస్ ద్వారా జరగాలని ఆర్డర్సు పాస్ చేశాము.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : దానిని గురించి ఇక్కడ శాసనసభలో ప్రశ్నలు రావడం, సకాలంలో అందడంలేదని చెప్పడం జరిగింది. అందువల్ల ఇదివరకు రెండు లక్షలు, మూడు లక్షలు ఉన్నప్పటికీ గత సంవత్సరం 25లక్షలు కేటాయించుకోనడం జరిగింది నేను కలెక్టర్సుకు స్పెషల్ డి ఓస్ వ్రాశాను చీఫ్ సెక్రటరీ గారు కూడ వ్రాశారు ఇది విస్తృతం చేయవలసి యున్నదని, మందకొడిగా జరుగుతోంది, శ్రద్ధవహించి చేయవలెనని, 25 లక్షలకు దాటినప్పటికీ ఇంకా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం, ముఖ్యంగా రూలులో ఏదైనా సవరించవలసియుంటే దానిని రిలాక్సు చేయడానికి కలెక్టరుకు స్పెషల్ పర్మిషన్ ఇవ్వడం జరిగింది అప్పటికీ జరగడం లేదన్నప్పుడు ఇది బ్లాక్ లెవెల్‌లో కూడ బి.డి ఓస్‌కు అధికారం ఇస్తే బాగుంటుందని అంతవరకు డి-సెంట్రలైజ్ చేసి వారికి కూడ ఇవ్వడం జరిగింది.

*Sri Ramachandrarao Deshpande:* In view of the fact that the sanctions in the Standing Committees are subject to all types of political pressures, will it not be better to

assign the authority to the Tahsildar who is free from any political pressure?

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి: బి.డి.ఓస్‌కు ఇస్తే బాగా పని జరుగుతుందని ఇచ్చారు.

శ్రీ పి. శ్యామసుందరరావు: వారి వయస్సు నిర్ధారణ కానప్పుడు ఓటర్స్ లిస్టు చూడమంటున్నాను. దానిలో పొరపాట్లు 60, 65, 35 సంవత్సరాలని కూడ పడవచ్చును డాక్టర్ సర్టిఫికేటు కావాలని చెబుతున్నారు. అదికావాలంటే డాక్టర్సు డబ్బు అడుగుతున్నారు. అందుచేత వయస్సు నిర్ధారణ కావలసినవారి పేర్లుగల లిస్టును బి.డి.ఓ. గాని, తహశీల్దారు గాని డాక్టర్సుకు పంపించి వయస్సు నిర్ధారణ చేయించేట్లుగా ఏర్పాటు చేయుటకు ఆలోచిస్తారా?

శ్రీమతి టి యన్ సదాలక్ష్మి: డాక్టర్సు సర్టిఫికేటు కొరకు డబ్బు వ్యయం చేస్తున్నారనేది ఇంతవరకు ప్రభుత్వ దృష్టికి రాలేదు.

శ్రీ సి హెచ్. హనుమయ్య: సమితిలో బి డి ఓస్‌కు ఆ అధికారం ఇచ్చినట్లు పట్టణాలలో మునిసిపల్ కమిషనర్సుకు ఇచ్చేందుకు వీలుంటుందా?

శ్రీమతి టి యన్ సదాలక్ష్మి: పట్టణాలలో ట్లాను డెవలప్‌మెంటు ఆఫీసర్స్‌కు ఇవ్వడం లేదు. కలెక్టర్స్‌కు ఇస్తున్నారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి: ఓటర్సు లిస్టులో తప్పనిసరిగా పేరు నమోదయి ఉండాలని రూల్సులో ఉన్నది. ఓటర్సు లిస్టులో కొందరిపేర్లు లేని ఘటనలు కూడ ఉన్నవి. అటువంటప్పుడు ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు కలెక్టరుకు అధికారం ఇచ్చి సవరింపజేస్తారా?

*Mr. Speaker :* May I ask the Government to consider the certificate given by the M. L. As. with regard to old age pensions?

*Sri K. Brahmananda Reddy :* We can certainly expect them to be fair.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ఓటర్సు లిస్టులో పేరు ఉండాలంటారెందుకు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. సాధారణంగా ఓటర్సు లిస్టు గైడుగా ఉంటుంది. ఆ లిస్టులో లేకపోయినా అప్లికేషన్ పెట్టుకొనుటకు డిబార్ కారు. అందువల్ల రూల్సులో ఇబ్బంది యుండి ప్రూఫ్ దొరకలేదు. ఏదైనా దొరకలేదు అనుకుంటే కలెక్టరు విచారించి చేసేందుకు ఆయనకు ఫుల్ పవర్ ఉన్నది.

*Mr. Speaker :* In a number of other cases, the M.L.As. are giving their certificates and they are accepted. Even in the application form it is stated that M.L.As. also are permitted to give a certificate. Even in the case of old age pensions, if a M.L.A. certifies then the B. D. O. can consider.

*Sri K. Brahmananda Reddy :* The M. L. A. is not debarred from recommending but it does not follow that the recommendation has got to be accepted. He recommends. The responsibility will be on the B. D. O.

శ్రీ పి. రాజగోపాలనాయుడు . వయస్సు విషయమై సర్టిఫై చేయడానికి శాసనసభ్యులకు అథారిటీ ఇస్తారా అడిగిన దానికి సమాధానం....

*M. Speaker :* They can go on issuing certificates. Even there they are not very definite. It is always 2 years this side or that side.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్ని పార్టీలలోను డాక్టర్లు శాసనసభ్యులైన వారున్నారు వారు పనికివస్తారా ? (నవ్వు)

*Sri K. Brahmananda Reddy :* Any doctor is competent to give.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇప్పుడున్న రూల్సులో ప్రైవేటు డాక్టర్సు ఏజ్ సర్టిఫికేటు ఇచ్చే పద్ధతిలేదు ఆ రకంగా రూల్సు అమెండ్ చేస్తారా ? ఇప్పుడున్నదానిలో గవర్నమెంటు డాక్టర్సు ఇవ్వాలని ఉన్నది. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు చెబుతున్నట్లు- any doctor can give అంటే ఆ ప్రకారంగా న్యాయం జరగడానికి డబ్బులు పెట్టుకోకుండా దొరకడానికి అవకాశంఉంటుంది. అది ఆలోచిస్తారా ?

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి : హెల్తు సెంటరులో ఉండే డాక్టర్సు సర్టిఫికేట్సు ఇవ్వాల్సి వుంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు . నా ప్రశ్నకు తిన్నగా సమాధానం చెబితే సరిపోతుంది—అంగీకరిస్తాము లేక అంగీకరించము అని స్పష్టంగా చెప్పండి. ముఖ్యమంత్రిగారు చెబుతూ ప్రైవేటు ప్రాక్టీషనర్స్ ఇవ్వవచ్చునని చెప్పారు. దానిని రూల్సులో ఇన్‌కార్పొరేటు చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి: ప్రైవేటు డాక్టర్సు ఇవ్వవచ్చును, ఎవరైనా ఇవ్వవచ్చును. కాని పాయింటు ఏమంటే—కన్సిడర్ చేసేవారు బి. డి ఓ. గాని డిప్యూటీ కలెక్టరు గాని, అది గవర్నమెంటు డాక్టరు నుంచి వస్తే అథారిటేటివ్‌గా ట్రీటు చేస్తారు. ప్రైవేటు డాక్టరు నుంచి వస్తే రికమండేటరీగా ట్రీటు చేస్తారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి). దీనిలో ఒక ప్రాక్టికల్ ప్రాబ్లెమ్ ఉన్నది.గవర్నమెంటు డాక్టర్సు అయితే ఫీజు లేకుండాఇవ్వడానికి ఏమైనా ఆర్డర్స్ ఇస్యూ చేస్తారా ? అప్పుడు వారు రు. 15 లు తీసుకొని ఇస్తున్నారు. (2)గ్రామాలలో ఉండేవారిని ఐడెంటిఫై చేసేందుకు గ్రామాల నుంచి ఎవరైనా రావలెనంటే ఇబ్బందిగా ఉంటుంది. శాసనసభ్యులు-కలెక్టరు సర్టిఫికేటు ఇస్తున్నారు. ఇన్‌కమ్ సర్టిఫికేటు ఇస్తున్నారు. ఇంకా ట్రూ కాపీస్ ఎటెస్ట్ చేస్తున్నారు. అటువంటప్పుడు ఈ సర్టిఫికేట్స్ కూడా ఇవ్వవచ్చుననేది ఆలోచిస్తారా ? (3) ఈ పెన్షన్ను ఇచ్చే సందర్భంలో కలెక్టర్సు రూల్సు రిలేక్స్ చేయవచ్చునని ఆర్డరు ఉన్నది. ఎంతమంది కలెక్టర్సు రూల్సు రిలేక్స్ చేసి దీనిని ఎక్స్‌పిడైట్ చేయుటలో సహకరించారో తెలుపుతారా ?

శ్రీమతి టి యన్. సదాలక్ష్మి : ఆ విధంగా చేయకుండా ఉన్నవి ప్రభుత్వ దృష్టికి తెస్తే కారణం చెప్పగలుగుతాము. సర్టిఫికేట్సు ఇచ్చే విషయంలో డాక్టర్సు 15 రూపాయలు తీసుకొని ఇవ్వడం ఈ ఓల్డ్ ఏజ్ పెన్షన్ను సందర్భంలో లేనట్టు నాకు బాగా తెలుసు.

*Mr. Speaker:* According to rules, they are entitled to that fee.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి . లేదు.

*Sri P. Ramachandra Reddy:* The Minister does not know, they are entitled to the fee.

*Mr. Speaker:* I do not know whether it is 15 or 5 but they are entitled to take something.

శ్రీ యమ్. రాంగోపాల్ రెడ్డి : ఇప్పుడు కమ్యూనిస్టు సభ్యులు చాల మంచి సూచన చేశారు బి.డి ఓ. వద్దకు అప్లికేషన్స్ రాగానే ఒక లిస్టు చేసి డాక్టరు వద్దకు పంపించి సర్టిఫికేట్సు తెప్పించుకుంటే బాగుంటుంది. ఆ పద్ధతి ఆలోచిస్తారా ?

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి : వారు మొదట సర్టిఫికేట్సు తెచ్చుకొని బి.డి.ఓ కు అప్లయి చేసుకుంటారు.

*Mr. Speaker :* Better allow 2 or 3 minutes and allow members to put questions as they please. It is impossible I have to call one after another.

శ్రీ వి. రామారావు (చేవెళ్ళ) సమితి లెవెల్ లో ఈ పని బి డి ఓ కు వప్పజెప్పారు. జంట నగరములలో కలెక్టరుకు వప్పజెప్పానున్నారు అయితే జంట నగరాలలో గత సంవత్సరం ఎన్ని అప్లికేషన్సు వచ్చినవి ? నేను కూడ 400 అప్లికేషన్స్ సబ్‌మిట్ చేయడమైనది కాని ఆ ఆఫీసులో వారికి తగినంత సిబ్బంది లేదని చెబుతున్నారు తహసీల్దార్ల వద్ద ఒకరిద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్సు ఉంటారు. కొన్ని వేల దరఖాస్తులు సకాలములో తనిఖీ చేయుట కష్టము. కాబట్టి దీనికి సెపరేట్‌గా సిబ్బందిని పెట్టి ఈ పని పూర్తి చేయగలరా అని అడుగుతున్నాను

శ్రీమతి టి. యన్ సదాలక్ష్మి . జంట నగరాల నుంచి ప్రత్యేకంగా ప్రశ్న పంపిస్తే సమాచారము తెప్పించి చెబుతాము ఇక దీనిని ఎక్స్‌పిడైట్ చేయడానికి ఇదివరకే చక్కటి ఆర్డర్సు ఇచ్చారు ఎక్స్‌పిడైట్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను

శ్రీ జి గంగారెడ్డి (ముధోల్) అధ్యక్షా, ఓటర్స్ లిస్టులో పేరుతో బాటు వయస్సు కూడ ఉంటుంది. మళ్ళీ డాక్టర్ సర్టిఫికేట్ ఎందుకు ? సర్టిఫికేట్ అవసరం లేదుకదా ?

శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి ఓటర్సు లిస్టులో సరైన వయస్సు ఉంటే డాక్టర్ సర్టిఫికేట్ అవసరం లేదు

శ్రీ వెంకటరెడ్డి : అసలు ముందుగా సర్టిఫికేటు దాఖలు చేసుకోకుండానే బి.డి ఓ లకు అర్జీలు వస్తాయి. బి డి ఓ లకు అర్జీలు వచ్చిన తర్వాతనే ఆ లిస్టు డాక్టరుకు పంపించడం జరుగుతుంది డాక్టరు 15 రూపాయలు తీసుకొంటున్నారని అంటున్నారు. ఎక్కడో దుర్మార్గులైన డాక్టర్సు తప్పితే, సాధారణంగా డాక్టర్సు 15 రూపాయలు తీసుకోకుండానే సర్టిఫికేటు ఇస్యూ చేస్తున్నారు. అయితే అది ఆ డాక్టరుయొక్క మంచితనం బట్టి ఉంటుంది. కొన్నిచోట్ల హెల్త్ సెంటర్సు డాక్టర్స్ ఆయా గ్రామాలకు పోయి వారికి సర్టిఫికేటు ఇవ్వటానికి శ్రద్ధ తీసుకొంటున్నారు. అట్లా కాకుండా గవర్నమెంటు ప్రత్యేకంగా అన్ని హెల్తు సెంటర్సు, డాక్టర్సుకు బి డి.ఓ. గారు ఇచ్చేటట్లుగా చూస్తారా ? అప్లికెంట్సు వచ్చి డాక్టరును మీటు కాకుండా డాక్టరే గ్రామాలకు పోయి వారిని పరిశీలించి సర్టిఫికేట్ ఇవ్వడానికి ఆరర్ ఇప్పిస్తారా ?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి . ఆ విషయం ఆలోచిస్తాము.

శ్రీ పి రాజగోపాలనాయుడు నేషనల్ రిజిష్టర్ అన్నారు అది ఎక్కడ ఉన్నది ? అసలు అది ఏమిటి ? అది ఎవరికి అర్థం కావటం లేదు

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి అది ఓటర్సు లిస్టు

శ్రీ తెన్నేటి విశ్వనాథం నేషనల్ రిజిష్టర్ ఓటర్సు లిస్టు కాదు. ఈ ఓల్డేజ్ ప్రపోజల్స్ స్కీము లేని రోజుల్లో ఈ డాక్టర్సు రెమ్యూనరేషన్స్ విషయమై రూల్సు ఏర్పాటుచేసి ఉన్నవి అసలే ఏమీ లేనటువంటివారు అప్లికేషన్ పెట్టుకొంటున్నారు కాబట్టి ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కీముకు మాత్రం వారు ఫీజు డిమాండ్ చేయకూడదు అని ఆ రూల్సు ఏమైనా మారుస్తారా ?

శ్రీమతి టి. యస్ సదాలక్ష్మి నేను ఇదివరకు మనవిచేశాను. ఓటర్సు లిస్టు ఇదివరకు లేనప్పుడు ఓల్డేజ్ పెన్షన్ వేసినపుడు – ఆర్డర్సు ఇస్యూ చేయని వారిపేర్ల కొరకు కలెక్టర్‌కు పవర్సు ఇచ్చినాము అది వారు చూసుకొని దానిని రిలాక్స్ చేసి, చేస్తారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు అధ్యక్షా, దీనిపై అరగంట చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి దీనిలో అరగంట చర్చ ఏమీ అవసరం లేదండి. ఇప్పుడు వెంకటరెడ్డిగారు ఒక సూచన చేశారు విశ్వనాథంగారు కూడ అదే పద్ధతి సూచించారు అది ఆలోచిస్తామని మంత్రిగారు చెప్పారు. ప్రయిమరీ హెల్త్ సెంటర్సు డాక్టర్లు గ్రామాలకు పోయినపుడు ఇటువంటి అప్లికెంట్స్ ఉంటే; వారే తనిఖీ చేసి సర్టిఫికేట్ ఇచ్చేటటువంటి పద్ధతి ఆలోచిస్తామని చెప్పినారు. అందులో ఒకటి మనం అర్థం చేసుకోవాలి This is not an act of patronage. ఇది రిజర్వింగ్ ఓల్డేజ్ ఉన్నవారికి ఇవ్వాలి తప్ప, ఇది ఏదో పేట్రనేజ్ కాదు.

*Mr. Speaker :* I don't think they are satisfied even after the hon. Chief Minister has given a reply.

శ్రీ టి. కె ఆర్ శర్మ : చీఫ్ మినిష్టర్‌గారు గ్రామాలకు పి. హెచ్. సి. డాక్టర్లు పోతారు అని అన్నారు గ్రామాలకు పి. హెచ్. సి. డాక్టర్లు పోరు. ఆ డాక్టరు ఆ ప్రయిమరీ హెల్తు సెంటర్ – ఆ కేంద్రంలో ఉంటాడు దరఖాస్తు దారులకు సర్టిఫికేట్ కావాలంటే వారు అక్కడకు రావాలి. వారు డాక్టరు దగ్గరకు వచ్చి సర్టిఫికేట్ తీసుకుపోవలసిన అవసరం ఏర్పడుతున్నది. 60 ఏండ్లకు మనం ఎక్‌స్టెండ్ చేశాము. కాని 65 ఏండ్లకే ఇస్తున్నారు. 60 ఏండ్ల వరకు

ఎక్స్టెండ్ చేయటం లేదు. అటువంటి విషయం తమ దృష్టికి వస్తే తక్షణమే చర్యలు ఎందుకు తీసుకోవటం లేదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి మొట్టమొదట ఒరిజినల్ స్కీము ఫార్ములేట్ చేసినపుడు 70 అని పెట్టాము. తరువాత మన గౌరవ సభ్యులు అనేక సూచనలు చేసినమీదట, దానిని 65 కు రెడ్యూస్ చేశాము Originally it was 70 years. It is 60 years in the case of handicapped

శ్రీ ఎం. లక్ష్మణస్వామి బడ్జెట్ స్పీచ్‌లో 60 పైన అని ఉన్నది అందు వల్ల ఎక్స్టెండ్ చేశారేమోనని అనుమానం వచ్చింది. బి డి ఓస్‌ను మీరు ఎంక్వయిరీ చేయమని చెప్పటంలో తప్పేమీ లేదు స్టాండింగ్ కమిటీ 5 కు ఇప్పుడది పెడుతున్నారు అందువల్ల కొంచెం పాలిటిక్స్ వస్తున్నవి ఆ అవకాశం లేకుండా బి.డి.ఓ. ఎంక్వయిరీతోనే దానిని పూర్తిచేయమని కోరుతున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇందులో పాలిటిక్స్ రావలసిన అవసరం లేదండి దీనికి పాలిటిక్స్‌తో సంబంధం లేదు ఏ పార్టీవారైనా సరే Provided the man is deserving, he is entitled to get. He - has to get it. There is no question of politics Here, we are not limiting the amount also. మేము 25 లక్షల రూపాయలు ఇందుకు ప్రత్యేకంగా ఉంచి, యీ 25 లక్షలే కాదు. ఇంకా అదనంగా కావాలంటే డబ్బు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము డిజర్వింగ్ పీపుల్ అందరికి తప్పక దొరకవలెనని - మేము స్పెషల్ ఇంటరెస్టు తీసుకొని నేను డి.ఓస్ వ్రాశాను చీఫ్ సెక్రటరీచేత కలెక్టర్సుకు డి ఓస్ వ్రాయించినాము ఇది ఎక్కువ జరగడం లేదంటే ఇది బి డి ఓ.లకు కూడా ఇవ్వడం జరిగింది So that they will be in touch with the people in rural areas. There is no question of politics or political pressure. But, all deserving people, irrespective of caste, creed, community, sex, etc. if they are deserving, will get it.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి) ఈ వృద్ధులు దరఖాస్తులు పెట్టుకొంటే, ఆ దరఖాస్తుదారుని పేరు ఓటర్సు లిస్టులో తప్పకుండా ఉండాలని ఉన్నది. దాని ఫలితంగా బి డి.ఓ లు ఆ దరఖాస్తులు అక్కడనే అట్టిపెడుతున్నారు కనీసం ఆ గ్రామ పంచాయతీ కమిటీ సర్పంచ్ ఆ వృద్ధులు - ఇతడు ఆ గ్రామ వాసి అని - రికమండ్ చేస్తే, దానిని దృష్టిలో ఉంచుకొని బి డి ఓ లంగీకరించే విధంగా మార్పు చేస్తారా?

శ్రీమతి టి. యన్ సదాలక్ష్మి అది ఆలోచిస్తాము

శ్రీ వంకా సత్యనారాయణ : అసలు ఇక్కడ ఉన్న సమస్య ఏజ్ సమస్య. అది ఓటర్సు లిస్టులోను ఉండటం లేదు. బర్త్ రిజిష్టరులోనూ ఉండటం లేదు. కనుక ఏజ్ సమస్య సాల్వ్ అయితే, మిగతావన్నీ కొంచెం కుడి ఎడమలుగా సాల్వ్ అవుతాయి కొంతమంది డాక్టర్సు ఫీజు పుచ్చుకొంటున్నారు. కొంత మంది పుచ్చుకోవటం లేదు పుచ్చుకోవటానికి వారికి రైట్ ఉంది కాని టైమ్ వత్తిడివల్ల తోసేస్తున్నారు ఏజ్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేస్తే సమస్యలు సాల్వ్ అవుతాయి కాబట్టి, సైంటిఫిక్‌గా ఇవ్వాలంటున్నారు కాబట్టి, ప్రయివేట్ డాక్టర్సు ఎం.బి బి ఎస్ డాక్టర్సుచేత సర్టిఫికేట్ తీసుకువస్తే సరిపోతుందని రూల్సు అమెండ్ చేస్తే ఇక ఈ ప్రశ్న అసెంబ్లీలో రావడానికి అవకాశం లేకుండా పోతుంది. కొంతవరకు ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అందుకు ప్రయత్నం చేస్తారా ?

శ్రీమతి టి యస్ సదాలక్ష్మి : అది కూడ ఆలోచిస్తాను

శ్రీ కె రామచంద్రారెడ్డి (రామన్నపేట): ఓటర్సులిస్టులో వయస్సు వేసివుంటే, డాక్టరు సర్టిఫికేట్ అవసరం లేదని సెలవిచ్చారు కాని రూల్సులో ఓటర్సులిస్టులో వయస్సు ఉన్నప్పటికీ, డాక్టరు సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని ఉన్నది మంత్రి గారు సెలవిచ్చినట్లు, ఓటర్సు లిస్టులో వయస్సు వేసివుంటే, డాక్టరు సర్టిఫికేట్ అవసరం లేదని క్రిందకు ఆర్డర్సు పంపిస్తారా ? (జవాబు లేదు.)

శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ): అధ్యక్షా, ఈ ఓటర్సు లిస్టు అని ఏమీ లేకుండా, ఆ గ్రామ సర్పంచ్ - అతడు ఆ గ్రామస్థుడని సర్టిఫై చేస్తే, ఆ అప్లికేషన్ హెల్త్ సెంటరు డాక్టరు దగ్గరకు తీసుకుపోతే, ఆయన ఏజ్ సర్టిఫికేట్ ఇస్తే, అటువంటివారికి శాంక్షన్ చేస్తే, ఇవన్నీ పరిష్కారం అయ్యేదానికి అవకాశాలు ఉన్నవి,

శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి : ఇదివరకు స్టాండింగ్ కమిటీలకు అంటేనే పొలిటిక్స్ వస్తున్నాయన్నారు ఇప్పుడు సర్పంచ్‌కు ఇస్తే, పరిస్థితి మరీ అధ్వాన్నమవుతుందని ఇతర మెంబర్సు అనగలరు. ఏమైనా ఈ సర్టిఫికేట్ విషయం ఆలోచిస్తామని ఇదివరకే మనవిచేశాను దానిని క్షుణ్ణంగా ఆలోచించి పరిశీలన చేస్తాము

### *DEVELOPMENT WORKS FOR HARIJANS IN PAYAKARAOPET*

1393—

* 428 Q.—*Sri G. Suryanarayana (Put by Sri K. Govinda Rao):* Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) the amount of expenditure incurred from the Social Welfare Department or the Development Blocks or the Zilla Parishad towards the development works for Harijans in Payakaraopet in Nakkapalli Block, Visakhapatnam District during 1961-62 and 1962-63 respectively; and

(b) the nature of works done together with the names of villages?

*Smt. T. N. Sadalakshmi:* (a) & (b) A statement is plased on the Table of the House.

### *STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE*

Statement showing the nature of work done and the amount of expenditure incurred from the Social Welfare grants and other grants for Harijans in Payakaraopet Block, Visakhapatnam District during 1961-62 and 1962-63

| Sl. No. | Nature of the Developmental work | Name of the village | Expenditure incurred during | |
|---|---|---|---|---|
| | | | 1961-62 | 1962-63 |
| 1 | 2 | 3 | 4 | 5 |
| | *1961-62* | | | |
| | *HEALTH AND SANITATION* | | | |
| 1. | Construction of platfarm to the Harijan well in Edatam. | Edatam | 83.00 | — |

| | | | |
|---|---|---|---|
| 2. Construction of lartine at Pentakota for Harijans. | Pentakota | 833.00 | 96.00 |
| 3. Construction of platform to the well in Jagannadhapuram for Harijans. | Jagannadhapuram | 95.00 | 92.00 |
| 4. Construction of drinking water well at Kumarapuram for Harijans | Kumarapuram | 50.00 | 520.00 |
| *COMMUNICATIONS* | | | |
| 5. Laying quarry rubbish to village roads in Pedaramabhadrapuram. | Pedaramabhadrapuram | 78 00 | 266.00 |
| *SOCIAL EDUCATION* | | | |
| 6. Construction of chaputra in Sreeramapuram village for Harijans. | Sreeramapuram | 311.00 | 35.00 |
| *GENERAL FUNDS* | | | |
| 7. Repairs to the Thatched shed of Payakaraopet Ele. School at Harijan Colony. | Payakaraopet | 277.00 | — |
| *SOCIAL WELFARE* | | | |
| 8. Construction of a community Hall at Papakaraopet in Harijan Colony. | Payakaraopet | 110.00, | 1,308.00 |
| *1962-63* | | | |
| *C. D. HEALTH AND SANITATION* | | | |
| 1. Construction of well platforms at Kandipudi. | Kandipudi | — | 380.00 |
| 2. Construction of drain near park in Payakaraopet. | Payakaraopet | — | 493.00 |

| | | | |
|---|---|---|---|
| *ROADS IN VILLAGE PLANS* | | | |
| 3. Farming an earthen road from Gopalapatnam to Gunupudi. | Gunupudi | — | 1,181.00 |
| 4. Repairs to Culvert at Gunupudi. | Gunupudi | — | 732.00 |
| *L. D. WORKS* | | | |
| 5. Construction of drinking water well at Kothuru, H/o Sreeramapuram. | Kothuru H/o Sreeramapuram | — | 1,903.00 |

*BANJARA (LAMBADY) COLONY IN THE SUBURBS OF CHILKURU VILLAGE*

1394—

* 3157 Q.—*Sri Uppala Malsoor (Put by Sri S. Vemayya)*: Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) whether a Banjara (Lambady) colony called Jamikinagar has been constructed in the suburbs of Chilkuru village, Huzurnagar taluk.

(b) whether any compensation has been paid to the ryots from whom the land was acquired; and

(c) if not, the reasons therefor?

*Smt. T. N. Sadalakshmi*: (a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Does not arise.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re.— Boat accident in Tungabhadra.*

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా; 5 వ తారీఖున దురదృష్టమైన సంఘటన జరిగింది. పడవ సుంకేసులదగ్గర వెడుతుంటే మునిగిపోయింది. అందులో 40 మంది పాసింజర్స్ ఉన్నారు ఇప్పటికి 14 శవాలు మాత్రమే కనపడ్డాయి దానికి ఎందువల్ల తగిన ఏర్పాట్లు లేవు ? ఇదివరకు భద్రాచలం యాక్సిడెంటు, కృష్ణమీద యాక్సిడెంటు జరిగినపుడు అనేకమైన ప్రికాషన్స్ తీసుకోమని గవర్నమెంటు సర్క్యులర్స్ ఇచ్చింది. కలెక్టర్స్‌గాని, డి.ఎస్.పి.లు గాని ఎవరూ ఆ సర్క్యులర్స్‌ను ఏమాత్రం పాటించలేదు అందువల్ల రోజుకు 40 మంది ఒకసారి చనిపోవడం. ఇంతేకాదు తమరుకూడ పేపర్లో చూస్తున్నారు. మన రాష్ట్రంలోనే అనేకమైనవి యిట్లాంటి accidents జరుగుతున్నాయి దీనికి యేమి enquiry చేశారు ఇట్లాంటివి జరగకుండా ముందు ఏమి చేయడానికి ఏమి ప్రయత్నించారు చనిపోయినవారికి compensation ఏమైన ఇచ్చారా? అన్నింటికన్న ముఖ్యంగా ఇకముందు ఇట్లా జరగకుండా ఉండే ప్రయత్నం చూడాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను

*(Mr. Deputy Speaker in the Chair.)*

శ్రీ ఎ సర్వేశ్వరరావు అధ్యక్షా, ఈ విషయంలో ఒక ప్రధానమైన point ఉన్నది ఆ boat unauthorised గా నడుపుతున్నారని P.W.D. శాఖకు సంబంధించిన లస్కరే నడుపుతున్నారని, దానివల్లనే ఈప్రమాదంకూడ యేర్పడిందని తెలుస్తున్నది కనుక మంత్రిగారు చెప్పేదానిలో - లస్కర్ యెంత కాలంనుంచి నడుపుతున్నాడు, అది unauthorised ఎట్లా అయింది, department వారు ఇంతవరకు ఏమి చేస్తున్నారు అనే విషయంకూడ తప్పకుండా clarify చేయాలని ఆ ఒక్క point నేను దానిలో raise చేస్తున్నాను.

శ్రీ డి సీతారామయ్య (మదనపల్లి)· దాదాపు 40 మంది, అంతకన్న ఎక్కువగానే ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఇంతమంది ఒక చిన్న boat లో యెక్కడానికి ఎట్లా అవకాశం కల్పించబడింది, దానిపైన పోలీసు విగా ఏమైన పెట్టారా ? పోలీసు తనిఖీ ఏమైనా ఉన్నదా ? ఇకమీదటనైనా పోలీసు తనిఖీ పెట్టి, పెద్ద నదులలో పోయేటప్పుడు యీ పడవలలో యెక్కువమందిని కూర్చోనీయకుండా ఒక capacity limit చేసి ఆ విధంగా చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ : Boat accident జరగడంలో - అసలు ఆ boat నడిపేవాడు నేను నడపను అని చెప్పాడు చెప్పిన తరువాత దౌర్జన్యంగా జబర్దస్తీగా వొక లస్కర్ లెస్సగా త్రాగినటువంటివాడు, ఆ త్రాగినటువంటి వాడే కాకుండా అక్కడ ఉన్న త్రాగినవాళ్ళను, మిగతావాళ్లను జబర్దస్తీగా కొంతమందిని తీసుకొని అక్కడ ఉండేటటువంటి boat వాడిని ప్రక్కకు తరిమి దానిలోపల అందరు యెక్కి పోయినారు దానిలో చాలమంది ఆ జాతరునుంచి తిరిగి వచ్చేటటువంటి, అంతా త్రాగిఉన్నటువంటివాళ్ళు ఉన్నారు పైగా యీ లస్కర్ చాల దౌర్జన్యంగా ప్రవర్తించి అక్కడనుండి ఆ boat వాడిని తరిమివేసి ఆ పడవను చాల దీనితో నడిపినట్లు నాకు తెలిసినటువంటి వివరాలు. ఆ విషయంలో ఆ లస్కర్ ఏమి చేశాడు, ఆ లస్కర్, అక్కడ సుంకేసుల రేవు దగ్గర ఉండేటటువంటివాడు, ఆ canal కు సంబంధించినవాడిమీద తీసుకున్నటువంటి చర్య ఏమి ? పైగా ఆ boat లో యిప్పటికి 40 మందికి పైగా ఉన్నారని అన్నారు. అందులో దాదాపు 30 మందివరకు చనిపోయినట్లు వార్త ఉన్నది 14 శవాలు మాత్రం recover చేయబడినట్లు మనం పత్రికలలో చూశాము. మిగతావారంతా ప్రక్క గ్రామాలలో ఉండేటటువంటివారే. వాళ్లందరి వివరాలు సేకరించి వాళ్లకు కావలసిన పరిహారం యిస్తారని, యీ విషయంలో తప్పు చేసినవారిమీద తక్షణం తీవ్రమైన చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఇంకా Collector's report రాలేదు. ఆర్ డి.ఓ గారు accident జరిగినచోటకు పోయి enquiry చేసిన తరువాత ఆ full report రాలేదు. నాకు పోలీసు దగ్గరనుంచి వచ్చిన information ను బట్టి మనవి చేస్తున్నాను శివరాత్రి festival అనేది, ఆదిబప్ప జాతర అనేది 4 వ తారీఖునుంచి 8 వ తారీఖువరకు రాజోలి village లో - మహబూబ్‌నగర్ జిల్లా, తుంగభద్రకు అవతల ఒడ్డున ఉన్నది - జరుగుతోంది అని సుంకేసుల, ఇంక కొన్ని గ్రామాలు కర్నూలు జిల్లాలలో ఉన్నటువంటివారు otherside కు వెళ్ళి ఆ festival కు attend అవుతారు. 5-3-65 వ తారీఖున ఆ ప్రాంతంనుంచి రాజోలి side నుండి 48 మంది యీ ప్రాంతానికి రావడానికి bank దగ్గర wait చేస్తున్నారని తెలుగు బడేసాహెబ్ అనేవాడు country boat లో సుంకేసుల side నుంచి వచ్చినాడని ఆ passengers దిగిన తరువాత రాజోలి side న wait చేస్తున్నటువంటివాళ్లు ఆ boat లోకి ఎక్కారు. బడేసాహెబ్ అనే ఆయన నేను boat ను నడపను, overload అయింది అని చెపితే ఏమి చేసినారంటే -

అక్కడ wait చేస్తున్నటువంటి 48 మందిలో male members దిగి పిల్లలను, ఆడవాళ్లను తీసుకువెళ్లమని చెప్పినారు. బడేసాహెబ్ నరేనని boat ను చిన్నపిల్లలతో, ఆడవాళ్లతో move చేసినాడు కొంచెం దూరం పోగానే male members 15 మందికూడ boat లో ఎక్కినారు రాజోలి దగ్గరనుంచి 50 అడుగులు వచ్చినదో లేదో capsize అయింది పడవ మునిగిపోయింది at about 7-30 p m. కాబట్టి overloading main cause. 48 మందిలో 27 మంది బైటికి వచ్చేశారు Twenty seven persons came out of the water. 21 మంది missing ఈ 48 passengers లో సుంకేశుల, కొంతలపాడు, కొత్తకోట villages కు కర్నూలు side ఉన్న గ్రామాలకు చెందినటువంటివారు. 21 missing ఏడుగురు ఆడవాళ్లు, నలుగురు మగవారు, యిద్దరు చిన్నపిల్లలు, boys 8, girls 4 ఈ 21 లో 14 persons comprising of four women, 3 men, one boy and six girls were recovered on the 6th and 7th March. కర్నూలు జిల్లావారికి ఏమి information లేదు మహబూబ్‌నగర్ జిల్లా కాబట్టి ఈ festival విషయము గాని, బందోబస్తు సంగతి సందర్భం యిక్కడవారికి ఏమీ సంబంధంలేదు. The festival is not covered by any bandobust scheme కాబట్టి కర్నూలు జిల్లావారికి ఎవరికీకూడ బందోబస్తు arrangements తో సంబంధంలేదు. రాజోలి festival కూడ పెద్ద important festival కాదు సాధారణంగా అక్కడికి post చేసేటటువంటివారు ఒక SubInspector, 8 Constables ఆ జాతరదగ్గర post చేస్తూ ఉంటారు One Constable was on duty at Rajoli ferry. A boat which plying from Sunkesila side was not licenced also ఇప్పుడు సర్వేశ్వరరావుగారు చెప్పినారు. సుంకేసుల దగ్గర నుంచి తీసుకువెళ్ళేటటువంటిది- It is an unauthorised one. It also seems to be true that this boat is called AGRIGELU was operated on by Telugu Bade Saheb, gardner, I.B., P.W.D., and 2 other lascars, P.W.D. all working under the Junior Engineer, Sunkesila and Telugu Ganganna, of Sunkesila village. ఇది నాదగ్గర ఉన్న information. Information అందగానే medical officers వాళ్లు పోయినారు. ఈ suffer అయినవారికి first aid వగైరా చేసినారు Capsized boat ను వెదకడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా fuller report రాలేదు. The Collector was

asked to make on the spot enquiry and the Collector has not submitted his full report. If there is any information over and above what I have given to the House, I will inform the House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. 5 వ తారీఖు accident జరిగితే యివ్వాళ 19 వ తారీఖు, Collector యింతవరకు report పంపించకపోవ డానికి కలెక్టరు ఆ జిల్లాలో లేడా? అంతకుముందు యిచ్చిన instructions ప్రకారం Constable అక్కడ ఉన్నారు అని చెపుతున్నారు ఆతను దానిని ఆపడానికి ప్రయత్నించలేదా? Government యిచ్చిన notification ప్రకారం ఆ సంబంధమైనటువంటి వాటికి officers ను ఏర్పాటు చేయలేదా? ఎందువల్ల జరిగింది? Violation of the Government rules అని ఉన్నది గవర్నమెంటుకు కూడ తెలుసు గవర్నమెంటు ఆర్డరు యిచ్చినది ఇట్లాంటి దేవాలయాల సందర్భాలు ఉన్నట్లయితే అటువంటిచోటికి పోలీసులను పంపించాలని దానికి తగినటువంటి pre-cautions, నదులు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ Discussion పెట్టవలెనా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య· Discussion ఏమీలేదు మేము అప్పుడప్పుడు ప్రశ్నలు అడుగుతున్నాము. జవాబు చెపుతారు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ప్రశ్నకు ఉత్తరము ఉండదు, discussion కూడ ఉండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రశ్నకు ఉత్తరం ఉండకపోతే ఎలా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ . ముందు మాట్లాడినప్పుడే యింక కొంచెం సమయం తీసుకుంటే బాగుండేది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య . వారు ఏమి చెపుతారో తెలియకుండా మమ్మల్ని చెప్పమంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కానివ్వండి.

*Mr. Deputy Speaker :* — Everybody would desire it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Naturally. లేకపోతే మేము ఎందుకు ఉన్నాము యిక్కడ?

*Sri K. Brahmananda Reddy* :— He has almost finished it. You may kindly bear with him for a minute.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. గవర్నమెంటు జి ఒ. ప్రకారం దేవాలయ ఉత్సవాలు ఉన్నట్లయితే పోలీసును ఏర్పాటు చేయమన్నారు. ఇక్కడ పోలీసు వెళ్లలేదు అని చెప్పుతున్నారు. పోలీసు వెళ్లితే నదులు దాటేటట్లయితే అక్కడ కావలసిన ఏర్పాట్లు, మొట్టమొగట అక్కడ precaution యిచ్చి, ఏ పడవలు పోకుండా ఉండే ఏర్పాటు చేయాలని G. O. లో ఉన్నది. ఎందువల్ల అది అమలు జరపలేదు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరుగాని, కర్నూలు జిల్లా కలెక్టరుగాని 14 రోజులు కావస్తున్నా యింతవరకు ఎందువల్ల report వ్రాయలేదు. ప్రభుత్వం యీ విషయంలో ఎందువల్ల అశ్రద్ధ వహించింది? దీనికి కావలసిన కమిటీని వేసుకోవడంగాని, లేక క్రొత్త విషయం ఏదైనా ఆలోచిస్తారా? చాల serious issue గా అవుపడుతున్నది. దానికి ప్రభుత్వం ఏమి చెపుతుందని అడుగుతున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: మనుషులు చచ్చిపోయారు కాబట్టి ఆ సందర్భంలో సీరియస్‌నెస్ వుంది. కాని మీరు చెప్పే సీరియస్‌నెస్ ఏమీలేదు. ఏమైనప్పటికి, నేను మనవి జేస్తున్నానుగదా Full report రానివ్వండి. ఆ తర్వాత ఏమైనా తగు చర్యలు తీసుకోవలసి వుంటే తీసుకుందాము. Let the whole report come and if any further information which I should give to the House is available in the Collector's report I will inform the House.

## re:Delay in Introducing the Agricultural Produces and Livestock Marketing Bill.

శ్రీ జి రామస్వామిరెడ్డి (పెద్దకూరపాడు) అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన బిల్లు లక్షలాది రైతాంగానికి సంబంధించిన వ్యవహారం యిది 1959 వ సంవత్సరంనుండీ వున్న ఆలోచన యిది ఆంధ్రప్రదేశ్‌లో అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ అండ్ లైవ్ స్టాక్ శాసనం తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తూ, రెవెన్యూమంత్రి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన ఒక సెలెక్టు కమిటీని వేయడం, అది తెలంగాణాలో వున్న మార్కెట్ యార్డ్సు, అక్కడవున్న పరిస్థితులను పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్టు చేయాలనే ఉద్దేశంతో చాలావరకు పర్యటన చేశారు తెలంగాణా మార్కెట్స్ కమిటీ ఆక్టులోని మంచి అవకాశాలను ఆంధ్ర రైతాంగానికికూడా కలుగ జేయవలయునని, ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల సమన్వయపు శాసనాన్ని తీసుకురావలయుననీ ప్రభుత్వంయొక్క సంకల్పం 1960-61 లో కూడా సెలెక్టు కమిటీ పర్యటన జరపడం యీలోపల అప్పుడు వున్న శాసనసభ కాలవ్యవధి అయిపోవడం, తద్వారా ఫైనల్ రిపోర్టు వారు సమర్పించలేకపోవడం జరిగింది అది జరిగికూడా దాదాపుగా ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది ఇంత ప్రధానమైన బిల్లు విషయంలో మనం అశ్రద్ధ చేస్తే రైతాంగానికి అపారమైన నష్టం జరుగుతుంది ప్రభుత్వం దీనిపై తక్షణ చర్య తీసుకోనవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

వ్యవసాయశాఖామాత్యులు (శ్రీ ఎ. బలరామిరెడ్డి) అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రామస్వామిరెడ్డిగారు చెప్పినట్లుగా యిది చాలా ముఖ్యమైన బిల్లు. 61 వ సంవత్సరంలో దీనిని శాసనసభ ముందు ప్రవేశపెట్టడం, ఆ తర్వాత, ఒక జాయింటు సెలెక్టు కమిటీకి దీనిని రిఫర్ చేయడం జరిగింది కాని, జనరల్ ఎలక్షన్సు సందర్భంగా అప్పుడు వున్న అసెంబ్లీ రద్దు కావడంవల్ల యీ బిల్లును చట్టంగా రూపొందించడానికి వీలు లేకపోయినది. తిరిగి 62 లో పునః పరిశీలించి, సెలెక్టు కమిటీ ముందుకువచ్చిన రిప్రజెంటేషన్స్ అన్నింటిని దృష్టిలో వుంచుకుని, దీనిని ఒక మంచి చట్టంగా ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలకు వర్తింపజేయాలనే ప్రయత్నం జరిగింది. అప్పుడు వచ్చిన suggessions అన్నీ తిరిగి పరిశీలించి లా కమిషన్‌వారి ఎగ్జామినేషన్‌కొరకు పంపడం జరిగింది వారు చాలాకాలం తీసుకున్నారు. వారివద్దనుండి తిరిగి '63 వ సంవత్సరంలో రావడం, ఆ తర్వాత-పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు వీటి హక్కులకు యిది భంగకరంగా

తయారవగూడదని—ఇంటిగ్రేటెడ్ మార్కెట్సు ఏర్పడినప్పుడు వాటివల్ల పంచాయితీలు, సమితులకు కలిగే నష్టానికి కొంత పరిహారం యివ్వడానికి కూడా యీ చట్టంలో కొన్ని క్లాజులను రూపొందించవలసిన అవసరం ఏర్పడింది. అందుకని లా డిపార్టుమెంటువారిని తిరిగి పరిశీలించి, ఆ విధంగా రూపొందించమని కోరడం జరిగింది. వారు redraft చేసిన తరువాత జనవరి మాసంలో కేంద్ర ప్రభుత్వంవద్దకు వారి అనుమతి నిమిత్తం పంపించాము. వారు కొన్ని sugges-sions ఇచ్చి 9-3-65 న మన రాష్ట్రానికి పంపుతూ వారు ఇచ్చిన suggestions కూడా ఇందులో పొందుపరచమని కోరడంవల్ల, ఆ విధంగా తిరిగి పరిశీలన చేస్తున్నాం. దీనిని శీఘ్రంగా పూర్తిచేసి తిరిగి ఢిల్లీకి పంపిస్తాము. వారి అనుమతి పొంది పై సెషన్‌లో తప్పకుండా ప్రవేశ పెట్టడానికి ప్రయత్నిస్తామని మనవి జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామస్వామిరెడ్డి: అధ్యక్షా, నిన్న మీరు రూలింగ్ ఇస్తామని అధ్యక్షులు చెప్పారు. దయచేసి యివ్వవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: వారిని కనుక్కుంటాను.

## PAPER LAID ON THE TABLE

*REPORT OF THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION (From 1-4-62 — 31-3-63)*

*Sri P. V. Narasimha Rao :—* Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April, 1962 to 31st March, 1963 and also a copy of the Memorandum explaining the reasons for deviation from the Commission's advice in respect of the one case.

*Mr. Deputy Speaker :—* Paper laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, యీ రిపోర్టు యిప్పుడు Table పై పెట్టడం 'అలంకార విద్యార్థిగా' వుండడానికేనా అని అడుగుతున్నాను. ఇది 62-63 రిపోర్టు 15-7-63 నాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ గవర్నమెంటుకు పంపించింది, దీనిపై గవర్నమెంటు comment ఏమీ లేదు రికార్డు చేయడంకంటే యింకేమీ comment లేదు. దీనిని యింత ఆలస్యంగా ఎందుకు Table పై పెడుతున్నారు? దీనివలన శాసనంకు విలువేమైనా వుంటుందా, శాసనసభకు వున్న అధికారాన్ని ఉపయోగించుకుని దీనిని చర్చించడానికి ఎప్పుడు అవకాశం వుంటుంది? ఇందులో 3 points ఉన్నాయి ఒకటి శాసనసభకు సంబంధించినది, రెండు గవర్నమెంటుకు సంబంధించినవి, వీటికి జవాబు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను Delay ఎందుకు అయింది అనేది మొట్టమొదటి question. రెండవది మనం చర్చ చేయాలి. ఎప్పుడు చర్చ చేయాలి?

శ్రీ పి. వి. నరసింహారావు. వారి రిపోర్టు రావడానికి కొంత టైము పడుతుందిగదా. ఇది 1962-63 రిపోర్టు పబ్లిక్ సర్వీసు కమిషన్ రిపోర్టు, రావడానికి కొంత టైము పడుతుంది-64 కు వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య 17-3-63 న ఆ రిపోర్టు గవర్నమెంటుకు వచ్చింది.

*Sri P. V. Narasimha Rao :—* I am not aware.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: పోర్టుఫోలియోకు సంబంధం లేని మంత్రులు papers place చేసినా, సమాధానాలు చెప్పినా అసమగ్రంగా

వుంటుంది. సందర్భశుద్ధిగా వుండాలంటే ఆ శాఖ మంత్రిగారు వుండాలి. దీనివల్ల సందర్భశుద్ధి వుంటుంది. శ్రైముకూడా సేవ చేసినవారు అవుతారని నా మనవి

*Sri P. V. Narasimha Rao* :— He is otherwise busy and that is why I was just asked to place this on the Table of the House. He is still present in the precincts of the House—

*Mr. Deputy* Speaker :— Probably he was not aware that Mr Gopalakrishnayya would raise this point.

*Sri P. V. Narasimha Rao* :— That could be anticipated from Mr. Gopalakrishnayya at any time. It is just an accident that he is not present at this moment, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మంత్రిగారు ఎప్పుడూ busy గానే వుంటారు, అసెంబ్లీ పని తప్ప. అసెంబ్లీ కూడా వారి పనిలో ఒక భాగంగా గమనించాలి.

*Sri P. V. Narasimha Rao* :— He is within the precincts of the House. He is just called away for a few minutes, that is all.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. వారు దానిని యింకా లాగకుండా వుంటేనే మంచిది. అసెంబ్లీ బిల్డింగులో వుంటే ప్రయోజనం లేదు. House లో వుండాలి, మంత్రిగారు తమకు తెలియదన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు. నేనావిధంగా అనలేదు.

*Mr. Deputy* Speaker :— Regarding discussion we will decide and tell you.

Sri *Vavilala Gopalakrishnayya* :— Exactly.

Sri *P. V. Narasimha Rao* :— About the discussion, it is for the Chair to decide.

*Mr. Deputy* Speaker :— About the discussion, we will have to decide and tell him the date.

*Sri P. V. Narasimha Rao* :— When the question of diseussion is decided, all these things can come up in the discussion.

*Sri Vavilala Gopalakrishnayya* —These are preliminaries. According to law first preliminaries have to be decided, then *prima facie* has to be decided, then the fact has to be decided.

*Mr. Deputy Speaker* — He said that the delay was due to—

*Sri Vavilala Gopalakrishnayya* :— He does not know. How could you say anything on behalf of him Sir. He says he does not know anything. He does not know the facts. He accepted it. Is it not ?

*Sri P. V. Narasimha Rao* :— The best way would be to decide regarding the point about discussion. During the discussion, all these things can be discussed.

*Mr. Deputy Speaker* :— In the month of July, I may tell it was decided that all such reports would be discussed for two days or so

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. ఇది బ్లాంకెట్ రిజల్యూషనా ? ఇది యాంటిసిపేట్ చేయలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇదికూడ ఇన్‌క్లూడ్ అవుతుంది

*Sri Vavilala Gopalakrishnayya* --How can it be ? It was not anticipated.

*Mr. Deputy Speaker* :— Why not ? Now, it will be allotted to that.

*Sri Vavilala Gopalakrishnayya* :— Hypothetical things cannot be considered, Sir. It is a hypothetical thing. How could they take cognisance of it ten days before this ?

*Mr. Deputy Speaker* : – Till the month of July, all the reports that are placed on the Table could be discussed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. అవన్నీ పాతవి. దీని సంగతి చెబితే ఇక్కడనుంచి ఫ్రెష్‌గా బయలుదేరతాము. మీరు ఆలోచించుకొని చెబితే సంతోషం. లేకపోతే యథాప్రకారమే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ డిలే ఎందుకు అయ్యిందో చెప్పుకుంటున్నారు కదా, డిస్కషన్ జులై నెలలో పెడతామని చెబుతున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: నాకు, రెండూ కావాలి. బిజినెస్ కమిటీకి రిక్వెస్ట్ చేస్తున్నాను

*Mr. Deputy Speaker*:— All right. This also will be included in that There is no harm in it.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి. పబ్లిక్ సర్వీసు కమిషను రిపోర్టు 62-63 స సంవత్సరానిది 65 లో ప్రవేశపెట్టుకున్నారు మొన్న ఆర్.టి.సి. సంబంధించిన రిపోర్టు సమర్పించినప్పుడు స్పీకరుగారు డిలే ఎందుకు జరిగిందో ఎక్స్ప్లనేషను తీసుకోవలసిందని, ఇది పిల్లకాయల చేష్టలుగా వుందని హెచ్చరించినప్పుడు మీరు కూడ హవుస్‌లో కూర్చున్నారు. మీరు పదేపదే మంత్రిగారిని అడగక్కరలేకుండా ఇకముందైనా ఇట్లా జరగకూడదని, ఇది తప్పు అని రూలింగు ఇవ్వండి. మీరు యిప్పుడు రూలింగు యివ్వకపోతే స్పీకరుగారి దృష్టికి అయినా తేవాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ రూలింగు అవసరం లేదు డిస్కషను వస్తే ఇందులో డిలే ఎందుకు అయినదో సమర్థన చేస్తారు. అప్పటికీ సమాధానం రాకపోతే ఆలోచించవచ్చు

శ్రీ పి వి నరసింహారావు: ఆఫ్ హాండ్‌గా ఎందుకు డిలే అయిందంటే ఇక్కడ వివరాలు లేవు. వివరాలు కావాలంటే ఎప్పుడైనా తెప్పించవచ్చు. తమరు డిస్కషను అలా చేస్తే అందులో వస్తాయి. పేరే, ముఖ్యమంత్రిగారిని చెప్పమంటే చెబుతారు. అభ్యంతరం లేదు.

# ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1965-66

## Voting of Demands for Grants

## Demand No. XXVII – Other Miscellaneous Social and Developmental Organisations - Rs 55,31,900

## Demand No. XXVIII – Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes - Rs. 4,39,39,100

శ్రీ ఎస్. వేమయ్య అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దుమీద యీనాడు చర్చ జరుగుతోంది సాంఘిక సంక్షేమంఅనే పేరుతో సాంఘికంగావున్న అసమానతలను తొలగించడంలోగాని, బోర్డింగ్ గ్రాంట్సు యిచ్చి, విద్యావసతి పర్పాటు చేయడంలోగాని, స్కాలర్ షిప్స్ యివ్వడంలోగాని, ఇండ్లస్థలాలు మంజూరు చేయడంలోగాని, త్రాగడానికి నీరు, నీటిబావి దగ్గరకు వెళ్ళడానికి దారి, ఉద్యోగం విషయంలో భద్రత, బంజరుభూములు పేదలకు యిచ్చే విషయం, కనీస వేతనాలు నిర్ణయించి, భృతికి సరిపోయే విధానం అవలంబించడం, అంటరానితనం పూర్తిగా నశింపచేయడంగాని ఏవిధంగా ఇతర దోపిడీ వర్గాలు దోచుకుంటూ వుంటే సాంఘికంగా అట్టడుగున వున్నవారి పరిస్థితి బాగుచేయడంలో ప్రభుత్వం ఏవిధంగా విఫలం అవుతున్నదో కొన్నిమాత్రం యీ స్వల్ప వ్యవధిలో వారి దృష్టికి తెస్తాను వారు అవి రెక్టిఫై చేసుకోడానికి ప్రయత్నం చేయడమే కాకుండా సరైన విధానాలను అమలు చేయడానికి కూడ కృషి చేయాలని కోరుతున్నాను ఇప్పుడు నేను యీ బడ్జటు అంకెలలోకి పోవడంకంటె ముందు హరిజనులు సేవ చేసేవారందరిని అభినందించవలసి యున్నది గొప్ప గొప్ప నాయకులు చాలమంది హరిజన సేవాసంఘం, క్రైస్తవ మిషినరీస్, ధర్మసమాజం, ఆర్యసమాజం - వీరంతా హరిజనసేవ చేశారు గాంధమహాత్ముడు ఏవిధంగా ఉపవాసదీక్షబూని - 1932 లో పూనా పాక్టు ఎట్లా వచ్చిందో మనకు తెలుసు మహాత్మాగాంధి చేసిన త్యాగం గాని, అంబేడ్కర్ చేసిన కృషిగాని, పొట్టి శ్రీరాములుగారి త్యాగం గాని - ఇవన్నీ వున్నాయి ఎం ఎల్ ఏ లు, ఎం పి లు, మంత్రులు - అంతాకూడ హరిజనసేవ చేస్తున్నారు అందరూకూడ హరిజనుల పేరుతో సేవ చేస్తున్నారు ఆ హరిజనసేవ పేరుతోనే దోపిడీకూడ చేస్తున్నారు. దానిని అరికట్టడానికి ప్రధానమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను రాజకీయ పార్టీలన్నీ హరిజన సేవ చేస్తున్నాయి. ఇతరులు చేస్తున్నారు. కీర్తిశేషులైన నెహ్రూగారు చనిపోక ముందు, హరిజనుల గురించి ముఖ్యమంత్రులకు ఒక లేఖ వ్రాశారు అందులో

హరిజనుల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని. వారు సాంఘికంగా అట్టడుగున వుండడమేగాక, ఉద్యోగ భద్రతలలో కలగవలసిన న్యాయం కలగడం లేదని, అభివృద్ధి బొత్తిగా జరగలేదని కచ్చితంగా వ్రాశారు. వారు వ్రాసిన ఉత్తరాలు ఏమైనాయో బయటకుతీసి అసలు ఏయుద్యోగానికి ప్రభుత్వం ఏం చేసిందో ముఖ్యంగా, ముఖ్యమంత్రులుగా వుండేవారే యీ శాఖను నిర్వహిస్తూ వున్నారని వారు తెలియజేశారు హరిజనులకు సహాయం చేసేవారేగాని అభినందిస్తున్నాను. అట్లాగే దోపిడీ చేసేవారిని - హరిజన సేవతో - దూషించవలసిన అగత్యమున్నది. ఈ డిపార్టుమెంటు చరిత్ర తీసుకుంటే - మద్రాసు స్టేటులో - మొట్టమొదట ప్రారంభించారు. మొదట్లో లేబర్ డిపార్టుమెంటులో హరిజన సెక్షను వుండేది. ఆ తరువాత, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుగా పరిణమించి జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల క్రిందకు దిగిపోయి యిప్పుడు యీ స్థితి వచ్చింది. జిల్లా పరిషత్తులు, సమితులు చేస్తున్న పని హరిజన సభ్యులకు తృప్తికరంగా వుండదని, వాటినుంచి దీనిని విత్ డ్రా చేయాలని హరిజన శాసన సభ్యులు అటువైపునుంచి ఇటువైపునుంచి కూడ చెబుతున్నారు. సాంఘిక కార్యకర్తలు కూడ పదేపదే చెబుతున్నారు దానికి ప్రభుత్వం కించిత్తుకూడ చలించలేదని ఆరోపిస్తున్నారు అంటున్నారు. క్రిందటిసారి యీ పోర్టుఫోలియో వున్న మంత్రిగారు విత్ డ్రా చేయాలా లేదా అనేది చాలమంది చెప్పారు. దీనిని గురించి ఆలోచిస్తామని చెప్పారు. వారు ఆ హామీ మీద ఏమి నిర్ణయం తీసుకున్నారో యీ మంత్రిగారి నుంచి జవాబు రావలసియున్నది. హరిజన సభ్యులందరికీ కాబినెట్ లో స్థానం కావాలని అటునుంచి, ఇటునుంచి హరిజనులు అడుగుతున్నారు. దానికోసం ఉవ్విళ్ళూరేవారుకూడ లేకపోలేదు. కాని దానినట్లా నానబెట్టుతూనే వున్నారు. సంజీవరెడ్డిగారున్నప్పుడు ఒక హరిజనుని సర్వీస్ కమిషను మెంబరుగా తప్పకుండా వేస్తున్నాము, దానివల్ల లాభం వుంటుందని, అంతవరకు మనిషి దొరకకపోయి నందువల్ల వేయలేదని అన్నారు ఆ విధానం ఎందువల్ల విరమించుకున్నారో, కావలసిన మనిషి దొరకకపోయినందువల్లనో లేకపోతే వారికి కావలసిన మనుషులకు యిచ్చుకొని వీరికి చక్కబెట్టటానికి వీలు లేకపోయినందువల్లనో - ఎందుకు విరమించుకున్నారో నాకు అర్థం కావడం లేదు. సోషల్ వెల్ఫేరు జిల్లా పరిషత్తులకు యిస్తే వారికున్న సంబంధాలవల్ల త్వరితంగా డీసెంట్రలైజేషనులో వస్తుందని ఆశిస్తే ఆ ఆశ నిరాశ అవుతోంది. సోషలిస్టు తరహా సమాజం రామరాజ్యం, పంచాయతీ రాజ్యం - ఏ రాజ్యం అయినా ఇది పక్షపాతరాజ్యం, పార్టీరాజ్యంగా కనుపిస్తోంది కాని అంతకంటే ఏమీ లేదు. నేనేకాదు, అటువైపునుంచి చెప్పిన

మిత్రులుకూడ కులతత్వం, కుటిలనీతి, రాజకీయ ప్రయోజనాలు, ముఠాప్రయోజనాలకోసం జిల్లా పరిషత్తులు, సమితులు, స్టాండింగ్ కమిటీలు పని చేస్తున్నాయని అనడం బాగా స్పష్టంగా కనుపిస్తోంది దీనిని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? తీసుకోవడంలేదు తీసుకోదు కూడ ఎందుకంటే దాని తత్వం, స్వభావం అంతేనని నేను గట్టిగా చెప్పవలసి వుంది ఈ మధ్యన పంచాయతీలకు సంబంధించి ఒక ప్రశ్నకు జవాబుచెబుతూ హరిజన సర్పంచ్ రాష్ట్రంలో వున్నాడన్నారు. పోలీసు శాఖ పక్షపాతంలో భూస్వాములకు అండగా పనిచేస్తోంది. హరిజనుల విషయంలో అక్రమాలు చేస్తోందని తెలియచేస్తున్నాను. పంచాయతీ రాజ్యం అంటూ - ఒక హరిజనుడు సర్పంచ్‌గా ఎన్నిక అయితే వారిని నానా హింసలూ పెట్టి, హరిజనుడికి సర్పంచ్ కావాలా, రాజీనామా చేస్తావా లేదా అని వారిమీద తప్పుడు కేసులు పెట్టుతున్నారు. ఎక్కడ యిట్లా చేస్తున్నారు అంటే చెప్పడానికి చాలా వున్నాయి నెల్లూరు జిల్లాలో కొత్తపాలెం గ్రామంలో హరిజనులు పంచాయతి ప్రశిడెంటు అయిన కారణంగా వారిమీద తప్పుడు కేసులు విపరీతంగా వచ్చాయి. దానినిగురించి అసెంబ్లీలో ప్రశ్న వేస్తే, ఒక్కముక్క చెబితే మేము జవాబు యిస్తాముకదా యని మంత్రివర్యులు అంటారు. కాని, వారు చెప్పేమాటలకు కార్యానికి ఎంతో తేడా వుంటుంది. నేను వ్రాశాను. ఏ మంత్రి దగ్గరనుంచికూడ ఏలాంటి రక్షణ రాలేదు, జవాబు రాలేదు, కాగితాలు ఏమవుతున్నాయో కనబడడంలేదు. హరిజనుల గురించి పదేపదే సూచనలు చేస్తున్నాము పునశ్చరణ చేయడంకూడ జరుగుతోంది వారు యీ చెవితో విని ఆ చెవితో వదలడమే జరుగుతోంది. హరిజనుల గురించి అనేక నివేదికలు, మంచి గ్రంథాలు వేదాల మాదిరిగా తయారుచేసారు ఎంతో డబ్బు ఖర్చుచేసి 1947 వ సంవత్సరంలో మద్రాసులో ఒక కమిటీ వేసారు వారు ఒక రిపోర్టు ఇచ్చారు. 1958 లో ఆర్. ఎస్. మలయప్పన్ అని షెడ్యూల్డు కాస్టులు, ట్రైబ్సు గురించి ఒక నివేదిక ఇచ్చారు Scheduled Tribes Commission అని ధేబరు కమిషన్ రిపోర్టు ఉన్నది. కలేల్కార్ రిపోర్టు అని ఒకటి తయారు చేస్తున్నారు రాఘవయ్యే రిపోర్టు, మల్కానీ రిపోర్టు అని ఉన్నాయి. అయితే ఈ వేదాలన్నీ అటకలమీద వడి చెదలు తినిపోతున్నాయి వాటిని దించి అందులోని విషయాలను అమలుచేస్తే మేము పదేపదే పునశ్చరణ చేయవలసిన అవసరంలేదు. అవన్నీ చెదలుపట్టి పోతున్నాయి ఆ రిపోర్టులలోని అంశాలను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించేస్తే కొంతవరకు అట్టడుగున పడిఉన్న సాంఘికంగా వెనుకబడిన వర్గాలయిన హరిజనులకు, హరిజనేతరులకు, వెనుకబడిన కులాలకు సహాయం

కలగడానికి అవకాశాలున్నాయి వాటిని మరల పరిశీలించి అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను అనేకచోట్ల హరిజనుల విషయంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి పోలీసు డిపార్టుమెంటు కాని సురే డిపార్టుమెంటు తీసుకున్నప్పటికి అట్లాగే ఇండ్ల స్థలాలు ప్రధానమైనవి హరిజనుల విషయంలో కాని, scavengers విషయంలో కాని ఇండ్ల విషయం చాలా మర్భరంగా ఉంది. వారికి ఇండ్లు చూపించకపోగా మునిసిపాలిటీలలో ప్రతిచోట వారి ఇండ్లు పడగొట్టారని, తగలబెట్టారని, వారికి రక్షణలేదని చాలా గోల జరుగుతోంది. శాసనసభలో ఒక కాగితంకూడా పెట్టాను నల్గొండ జిల్లాలో పేడేపల్లిలో జరిగిన ఘటన గురించి చెప్పాను చిత్తూరు జిల్లా కార్వేటినగర్ లో కూడా తగలబెట్టారు. వారికి alternate sites చూపించకుండా పీకించే విధానం సరియైన విధానమా? సాంఘిక సంక్షేమ ప్రభుత్వం అవలంబించవలసిన చర్య అవుతుందా అని మనవి చేస్తున్నాను వారికి alternate sites చూపించి, తరువాత నే వారిని eviction చేయడానికి House sites విషయంలో ఆలస్యం, జాప్యం జరుగుతున్నట్లు పదే పదే శాసనసభలో వస్తోంది దానిని మూడు విధాలుగా తీసుకోవచ్చు. స్థలాలు acquire చేయాలంటే ఏండ్లు పూండ్లు పడుతున్నది. అందువల్ల యాక్టును amend చేయాలని అంటున్నాము. ఎన్ని సంవత్సరాలో దొర్లిపోతున్నాయి. అవార్డు పాస్ చేసిన తరువాతకూడా రివెన్యూ డిపార్టుమెంటు తీరని జాప్యం చేస్తోంది. దీనిని check up చేయడానికి ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోవడంలేదు. పోరంబోకులలో ఆక్షేపణలు లేని స్థలాల్లో ఇండ్లు కట్టుకొని అనేక సంవత్సరాలు కాపురాలు చేస్తుంటే ఇండ్లస్థలాలు మార్పించి పట్టాలు ఇవ్వడంలో యెలాంటి జాప్యం చేయవలసిన అవసరంలేదు. ప్రభుత్వానికి డబ్బు ఖర్చుఅయ్యే విషయం కాదు అందులోకూడా జాప్యం చేస్తోంది అంటే ఈ ప్రభుత్వాన్ని యేమనాలో అర్థం కావడంలేదు. మునిసిపల్ ఏరియాలలో slum clearance క్రింద యిచ్చే డబ్బు తీసుకొని scavengers కు మురికికాలువల గట్లమీద రోడ్లప్రక్క ఉండే వారికి site చూపించి అటుతరువాతనే eviction తీసుకోడానికి ప్రయత్నం చేయాలి అంతేకాని మూకఉమ్మడిగా గుడిసెలను తీసివేసే పద్ధతి మంచిదికాదని మనవిచేస్తున్నాను. ప్రధానమైన విద్య విషయంలో కొంత సహాయపడ్డప్పటికి చేయవలసింది చేయలేదని చెప్పాలి. విద్యావిషయంలో వారికి ఇచ్చేడబ్బు క్రమంగా చేరేటటువంటి విధానంలోని లోపాలనుమాత్రమే సరిదిద్దుకోవాలి. డబ్బు ఎవరికి వినియోగించాలని అనుకొంటున్నామో వారికి క్రమంగా అందుతున్నదా, లేదా అనే ప్రశ్న మనముందు ఉంది, అది జరగడంలేదు. హాస్టల్సు విషయంలోను,

boarding grants ఇచ్చే విషయంలోను చాలా అవకతవకలు జరుగుతున్నాయి ప్రధానంగా అన్ని హాస్టల్సుకు కావలసిన బోర్డింగ్ గ్రాంట్సు తప్పకుండా ఇవ్వాలి. క్రొత్త హాస్టల్సుకు రికగ్నిషన్ తప్పకుండా ఇవ్వాలి. బాలికల హాస్టల్సు encourage చేయాలి. బాలికలుకూడా బాలురతో సమానంగా జనాభా ఉన్నారు కాబట్టి క్రొత్తవి రికగ్నైజ్ చేయాలి అన్నీ cover చేయాలంటే బోర్డింగ్ గ్రాంటులక్రింద 20 లక్షలు అందితేకాని సరియైన న్యాయం ప్రభుత్వం చేయలేదు తప్పకుండా ముఖ్యమంత్రిగారితోను, ఆర్థిక మంత్రిగారితోను చర్చించి 20 లక్షలు విడుదల చేసుకుంటేనే కాని బోర్డింగ్ గ్రాంట్సువల్ల కొంతవరకైనా సహాయం చేయడానికి వీలుపడదు. హాస్టల్సు నడిపే విధానంలో పదేపదే హాస్టల్సు ప్రభుత్వం తీసుకోవాలని అంటున్నారు. ప్రభుత్వం ఒకసారి తీసుకోడానికి ముందంజ వేసినది. మరల ఏ రాజకీయ కారణాలవల్లనో వెనుకంజవేసి ప్రైవేటు వారికి ఇచ్చారు. ఇది ఒక వ్యాపార సంస్థగా పోతున్నది డబ్బు సంపాదించ డానికి వస్తున్నారే కాని హరిజనసేవ ఇందులో ఏమిలేదని కొంతమంది అంటు న్నారు. అన్నీ యీ విధంగా ఉన్నాయని చెప్పను. కొన్ని బాగానే జరుగు తున్నాయి కొన్ని అధ్వాన్నంగా ఉంటూ దోపిడీ జరుగుతున్నది. హరిజనుడు హాస్టల్ పెడితే వ్యాపారం చేస్తున్నాడంటారు. హరిజనేతరుడు పెడితే హరిజనసేవ అంటారు. ఈరకమైన విమర్శకూడా ఉంటున్నది. రెండు వైపులా చెప్పవచ్చును. కొన్ని మంచిగా జరుగుతున్నాయి. కొన్ని చెడ్డగా జరుగుతున్నాయి. అక్కడ చాలావరకు quantity యే కాని quality రావడం లేదు. ప్రభుత్వం చాలా జాగ్రత్త తీసుకోవాలి. quality లేకపోతే ఎంత quantity వచ్చినా ప్రయోజ నం లేదు. ఇంతమంది విద్యార్థులని అంకెలు చెప్పినందు వల్ల డబ్బు తగలవేయ డమే తప్ప మంచి విద్యార్థులు అభివృద్ధి కావడానికి వచ్చే ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. స్కాలర్‌షిప్పులు మార్చి ఆఖరువరకు ఇప్పటికి మంజూరు కాకుండా నిలబడి ఉన్నాయి Deserving వారికి ఇవ్వాలంటే మరొక 50 లక్షలు మార్చి లోపల ఇస్తే తప్ప న్యాయం చేయలేరు. స్కాలర్‌షిప్పుల విష యంలో 50 లక్షలు వెంటనే మంజూరుచేసి న్యాయం కలిగించడానికి ప్రయత్నం చేయాలని చెబుతున్నాను. ఒక income limit పెట్టారు. కులం కాదు. income ప్రధానమని నిర్ణయం తీసుకున్నారు. ఈ income certificates తీసుకోవడంలో ఎంత కుంభకోణం జరుగుతున్నది పరిశీలించాలి. ఉద్యోగులయితే వారి జీతాలు దాచిపెట్టడానికి వీలుపడదు. వారిబిడ్డలకు స్కాలర్‌షిప్పులు రావు. భూస్వామి కాని, వ్యాపారస్థుడు కాని అయినట్లయితే ఎన్ని సర్టిఫికేట్లు అయినా

సంపాదించుకుంటాడు. అతని బిడ్డలకు స్కాలర్ షిప్పులు తీసుకోడానికి అవకాశం ఉన్నది. ఈ సర్టిఫికేట్ల పేరుతో జరిగే దోపిడీ హరిజన పద్దు క్రింద హరిజనేతరులు ఏ విధంగా దోపిడీ చేస్తున్నారో అనేక రూపాలలో, అనేక సందర్భాలలో స్పష్టం కావాలంటే ఇది ఒకటి అని మనవిచేస్తున్నాను. దీనిని rectify చేసుకునే ప్రయత్నం చేయాలి. హరిజనుల పేరుతో హరిజనేతరులు హరిజనులము అని అనేక సందర్భాలలో దీనిని స్వీకరిస్తున్నారు దీనిని అరికట్టడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను మంచినీటి బావులకై social welfare క్రింద ఇచ్చే గ్రాంటులు ఎక్కువగా రావాలి జిల్లా పరిషత్తుల క్రింద, సమితుల క్రింద కాకుండా ఎక్కువ భాగాన్ని సోషల్ వెల్ఫేర్ క్రిందనే మంజూరుచేస్తే బాగుంటుంది. Sanitary amenities కు - పాయఖానాలు మొదలైనవాటికి - కొంత ఇచ్చారు కాని ఇంకా అదనంగా తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. స్కీముల విషయమై ఒక పెద్ద పుస్తకమే ఇచ్చారు. పోయినసారి చెప్పాము ఇప్పుడు చెబుతున్నాను. ప్లానింగులో అట్టడుగున weake sections కు సరిగా అందడంలేదు. ఇచ్చిన అలాట్‌మెంట్ ఖర్చు కావడంలేదని పదే పదే చెప్పడం జరిగింది. పోయినసారి అప్పారావుగారు జవాబు చెబుతూ ఖర్చుపెట్టే దానిలో 25% కూడా వారికి ముట్టడం లేదని ఒప్పుకున్నారు. దర్యాప్తు చేస్తాము అన్నారు. మినిష్టర్‌గారికి చెబుతాము అన్నారు. కాని ఇంతవరకు ఏ చర్య తీసుకోవడం జరగలేదు. Handlooms క్రింద రిబేటు ఇచ్చే విషయంలో ఒక ప్రబుద్ధుడైన ఉద్యోగస్థుడు వ్రాసాడు. Handlooms క్రింద హరిజనులు లేనేలేరు. ఉన్నా negligible అన్నాడు. ఇది సోషల్ వెల్ఫేర్ కమిటీలోనే చర్చకు వచ్చింది ఒక దఫా లేదు అన్నారు. రెండవ దఫా ఉందన్నారు. ఈ రకంగా తప్పుడు నివేదికలను, రిపోర్టులను ఇస్తున్నప్పుడు తుణ్ణంగా చూడకుండా పోవడం ఆశ్చర్యకరంగా ఉన్నది. ఈ పుస్తకం చూసినట్లయితే ఈ స్కీములక్రింద మూడవ ప్లాన్‌లో 25 లక్షలుంటే 19 71 లక్షలు transfer అయిపోయిందన్నారు. అది ఏ old age pensions కు వెళ్ళిందో 1 311 పేజీలో 19.7 లక్షలు transfer అయినట్లు చెబుతోంది. ఇది ఎందువల్ల transfer చేయవలసివచ్చిందో మంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను. 292 పేజీలో plan detailed schemes తీసుకుంటే scheduled castes, scheduled tribes క్రింద బడ్జెటు ఎస్టిమేటు రు. 1,49,93,000 లు ఉన్నది. Revised estimate లో రు.1 10,60,000 వచ్చింది. రు. 39,33,000 లు వరకు మిగిలిపోయింది. 293 పేజీలో చూస్తే 81 లక్షల వరకు shartfall కనబడుతోంది. 307 పేజీలో చూసినట్లయితే 12 లక్షల

వరకు మిగిలిపోయినట్లు కనబడుతుంది Statistical Abstract లో తీసుకుంటే మూడవ ప్లానులో May, 1964 సంవత్సరం వరకు ఖర్చుపెట్టిన తీరు చూస్తే చాలా తక్కువగా ఖర్చుపెట్టినట్లుగా కనిపిస్తోంది Scheduled castes కీ, Backward classes కి 205 కోట్లవరకు అక్కడ allotment అయివుంది ఆఖరుకి మూడు సంవత్సరాలకు కలిపి 35 కోట్లు మాత్రమే ఖర్చయినది. Scheduled tribes కి 234 కోట్లు provisional allotment అయివుంటే 61-62 వరకు ఆఖరుకి May, 1964 వరకు 21 కోట్ల రూపాయల వరకు ఖర్చయినది. ఈ స్కీమ్సు అన్నికూడా చాలా సక్రమంగా తయారుచేయడం లేదు ఎంతో డబ్బు Appropriation Accounts తీసుకుంటే స్కీమ్సులో ఇచ్చిన allotment అంతా ఖర్చు కావడంలేదని స్పష్టంగా కనిపిస్తున్నది అట్లానే tribes గురించి రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ కి 1½ లక్షలు వరకే మంజూరు అయినది. కాని అది ఖర్చు కాకుండా నిలబడి ఉంది. As against 2 15 లక్షలు ఒక లక్ష రూపాయల వరకు మాత్రమే ఖర్చయినది ఇవన్నికూడా ఏమి తెలియజేస్తున్నాయి అంటే ఇచ్చిన allotment సక్రమంగా ఆ స్కీమ్సుకి ఉపయోగపడడం లేదని స్పష్టంగా కనిపిస్తోంది ఎన్నో లక్షలు ప్లాను క్రింద దుబారాగా నిలబడి పోతున్నాయి ఇంకోచోటికి divert కావడం కూడా స్పష్టంగా చూస్తున్నాం. Housing క్రింద చూస్తే welfare of tribes కి 3.66 లక్షలు ⅓ భాగం ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే చాల regligible percentage housing క్రింద ఇచ్చారని page 274 appropriation accounts క్రింద కనిపిస్తున్నది. ఇవన్నీ సరిదిద్దడానికి ప్రయత్నం చేయాలి. Land colonization society పరిస్థితి గురించి Evaluation Committee రిపోర్టు వచ్చింది. మంత్రిగారు చూసే ఉంటారనుకుంటాను కట్టిన ఇళ్ళు ఏ విధముగా పడిపోతున్నాయో, పడిపోవడానికి కారణాలు స్పష్టంగా చెప్పారు అది చాల దుబారా జరిగి కట్టిన ఇళ్ళు నిలవకుండా పోవడం చాల అక్రమంగా కనిపిస్తున్నది Enquiry చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఇండ్ల నిర్మాణం గురించి నెల్లూరు జిల్లాలో Evaluation Committee Report ఇచ్చారు కట్టిన ఇళ్లు ఏ విధముగా ఉన్నాయో. పశువులను సప్లయి చేశారు ఎద్దుల్ని, దున్నల్ని. అవి ఏ విధముగా ఉన్నాయంటే too young అయినా too old అయినా ఉన్నాయి. Too young అంటే పనిచేయవు. Too old అంటే తొందరగా చచ్చిపోతాయి. Colonies కి ఇచ్చిన పశువులు ఈ విధముగా ఉన్నాయని Evaluation Committee Report లోనే ఈ విధముగా రిపోర్టు చేశారు. దాని గురించి

మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారో లేక తీసుకున్నారో చూడవలసి ఉన్నది. అనకాపల్లిలో మూడు ఇంజన్లు ఇచ్చి వంద ఎకరాలు సాగు చేసుకోమన్నారు. మూడు ఇంజన్లు మూలపడ్డాయి. వంద ఎకరాలు సాగుకు రాలేదు. ఏ విధముగా wastage అయినదో తెలియజేయడానికి ఇది తెలియజేస్తున్నాను. House sites విషయంలో కొంతమంది హరిజనులకు సహాయం చేస్తామని దానిమీద ఎంతో దోపిడీ చేస్తూ చేసేవి ఉన్నాయి కరీంనగర్ జిల్లాలో ఉప్పల్ అనే గ్రామంలో ఏ విధముగా పది సంవత్సరాలుగా అక్రమం జరిగినది హరిజనులకు స్థలాలు యిస్తామనే పేరుతో 30 వేలు వసూలు చేసుకుని హరిజన నాయకులు, అధికారులు స్థలాలు ఇస్తామని ఈ విధముగా జరిగిన అక్రమం గురించి మంత్రిగారికి వ్రాశాను. దాని గురించి ఏమి న్యాయం జరిగిందో సంజాయిషీ రాలేదు. దాని గురించి చర్య తీసుకోవాలని హరిజన నాయకులు, హరిజనేతరులు దోపిడీ చేసిన 30 వేల రూపాయలు కరీంనగర్‌లో ఏమయినదో తెలియజేయాలని కోరుతున్నాను. బంజరు భూముల సమస్య ప్రధానమైనది. హరిజనులకు సంబంధించిన సమస్య. పట్టాలు ఇవ్వాలని చెబుతున్నాము ఇస్తామని చెబుతున్నారు. ఈ కార్యక్రమం సాగాలంటే ప్రత్యేకమైన సిబ్బంది వేసి పరిష్కరించాలి. 419 జి ఓ క్రింద విపరీతమైన పెనాల్టీ విధించే విధానం ప్రభుత్వం చేపట్టింది. ఒకవైపు అధికోత్పత్తి సాగించాలని చెబుతున్నారు అధికంగా పండించాలంటే పెనాల్టీలు విధించే పద్ధతి మానుకోవాలని కోరుతున్నాను 419 జి.ఓ. ప్రకారం చెరువు కట్లు అడవులు గాని అనేకమైన సాగుకు లాయకీ అయిన భూమి ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికి పంచడానికి ప్రయత్నం చేయలేదు చెరువులో తట్టు భూములకు చెరువును abandon చేసి ఇచ్చేదానికి ప్రయత్నం చేయవచ్చు. నెల్లూరు జిల్లాలో 15 వేల ఎకరాల వరకు ఉంది గోదావరి, కృష్ణా జిల్లాలలో ఉన్నాయి గోదావరి జిల్లాలో చేటపర్రు దగ్గర 4-5 చెరువులు చూస్తే అవన్నీ సాగుకు ఇవ్వవచ్చు ప్రభుత్వం ఎందు చేతనో అడ్డుపడ్డారు కాగితంమీద చెరువు ఉంది. భూమిమీద చెరువు లేకపోవచ్చు, కుంట లేకపోవచ్చు, కాగితంమీద చెరువు ఉంది కాబట్టి పెనాల్టీ ఎకరానికి 400 తగిలించమన్నారు. ఈ విధానం అవలంబించే ప్రభుత్వాన్ని గుడ్డి ప్రభుత్వమని చెప్పవలసివస్తుంది. దానిని సరిదిద్దుకోవాలి. పెనాల్టీ వేసే విధానంలో మార్పు రావాలి చుట్టుప్రక్కల పట్టా భూములకు పర్మిషను ఇచ్చి మధ్య అనాధీనం గాని, పోరంబోకు గాని ఏ ఆక్షేపణ లేకపోయినా సాగుచేస్తే పర్మిషను లేకుండా చేశావు కాబట్టి పెనాల్టీ విధిస్తున్నాం అనే విధానం ప్రభుత్వం చేపట్టడం న్యాయం కాదు. చెరువుతట్టు భూములకు చాల విపరీతముగా పెనాల్టీలు వేశారు.

ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు అక్కడికి వెళ్లి చూశారు. వారికి కాంగ్రెసు పక్షం నుంచి, కమ్యూనిస్టు పక్షం నుంచి రిప్రజెంటు చేశారు వారు చెప్పిన రిప్రజెంటేషన్ విని చెరువుకు పై భాగం ఇస్తాం, పెనాల్టీస్ తో సేస్తాం అన్నారు ముఖ్యమంత్రిగారు రెండింతలు కట్టి మిగతాది తోసేశామని చెప్పారు అక్కడవారు చాల సంతోషించారు కాని నెల్లూరు నుంచి హైద్రాబాద్‌కు రాగానే అవి తాత్కాలికంగా ఇచ్చిన ఉత్తర్వులనీ, మళ్ళీ ప్రజలు అపరాధాలు చెల్లించుకోనాలని ఉత్తర్వులు జారీచేశారు ఇది చాలా దారుణం దేశానికి, రాష్ట్రానికి ఆహారాభివృద్ధికి చాలా కంటకం కలిగించే విధానం వెంటనే విరమించుకోవాలి ఇవన్నీ తప్పకుండా ఈ భూములను పట్టాలకు ఇవ్వడానికి ఆక్షేపణ లేని భూములను ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. Scheduled tribes విషయంలో అనేక విధాలుగా దోపిడీ జరుగుతున్నది దానిని అరికట్టడానికి Finance Corporation కొంతవరకు ఉపయోగపడుతుందని చెప్పారు. కాని అది ఏ మాత్రం ఉపయోగపడలేదు Finance Corporation చేసేటటువంటిది బయటదానికంటె వీరు చాలా cheap గా తీసుకుంటున్నారు. బయటే మెరుగుగా ఉందని బాధపడుతున్నారు దీనిని సరిదిద్దాలని కోరుతున్నాను. After-care Homes ఉన్నాయి. ఇందులో ఒక సమస్య ఉంది. అక్కడక్కడ కొన్ని ఉన్నాయి. అవన్ని చాలవరకు close చేయాలని రాజమండ్రి గాని, ఖమ్మం గాని, అనంతపూర్ గాని ఇవన్నీ close చేయాలని Evaluation Committee రిపోర్టు ఇచ్చింది అది దుబారా జరిగిందా జరగడం లేదా అని వారినే ప్రశ్నిస్తున్నాను. గుంటూరులో After care Home చూశాను బాగా ఉందని తప్పకుండా చెప్పాలి. ఉన్నంతవరకు బాగానే ఉంది కాని ఉండవలసిన స్థితిలో మాత్రం లేదు. దానికి ఒక ముఖ్యమైన విషయం గుర్తులో పెట్టుకోవాలి. గుంటూరులో After care Home 1947 లో start అయితే work ఎప్పుడు మొదలుపెట్టింది 1948 సంవత్సరం డిసెంబర్‌లో the first boy was admitted. దానికి strength 60-10 వరకు పెట్టుకోవచ్చు కాని strength తీసుకుంటే 63-64 లో 8 మంది ఉన్నారని నివేదిక తెలియజేస్తున్నది 8 మందిని పెట్టుకొని home నడిపితే 60-100 మంది accommidation కలిగిన సెంటరును ఈ విధముగా చేయడం సరిగా లేదు. గుంటూరులో develop చేశారు. మిగతావి sectify చేయాలని మనవిచేస్తున్నాను. బంజరుభూముల విషయంలో ప్రత్యేకమైన D. C. land, C. T. land, Depressed castes కి land reserve చేసినవి criminal tribes కి రిజర్వు చేసిన lands tribal welfire

వారు రిజర్వుచేసిన భూములు ఉన్నాయి. కాని అవన్నీ tribal welfare కు హరిజనులకు ఇచ్చిన భూములు alienate అవుతున్నాయి. sale అవుతున్నాయి. Caste Hindus పెద్ద పెద్ద భూస్వాముల చేతిలోకి పోతున్నాయి ప్రభుత్వం ఏ చర్యా తీసుకోకుండా అట్లా చూసి ఊరుకుంటున్నది చాలా అక్రమం చేస్తున్నది. భూస్వాములకు అండగా ఉండడం తప్ప మరొకటి కాదని చెప్పగలచాను. అనేక చోట్ల ప్రభుత్వ భూములున్నాయి. వారి చేతిలో లేకుండా దాటిపోతున్నాయి దానికోసం ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. హరిజన వెల్ఫేరులో జాప్యం గురించి అనేకమైన instances ఉన్నాయి 1948 సంవత్సరంలోనే రికార్డుచేస్తే 15-16 సంవత్సరాల వరకు తెగని సమస్యలు అనేకం ఉన్నాయి ఉద్యోగాల విషయంలో హరిజనులను తీసుకోకుండా చాలా అక్రమాలు జరుగుతున్నాయి ఉద్యోగాల గురించి వారికి రావలసిన representation సరిగా ఇవ్వడం లేదని తప్పకుండా చెప్పవలసి ఉన్నది. ఇంతకుముందు 559 జి ఓ. 1961 లో జారీచేశారు దానిని implement చేయడానికి lip sympathy చూపించారు. హరిజనులకు సేవ అని చెబుతున్నారు. తప్పకుండా హరిజనులకు అక్రమం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు రూల్సు amend కాలేదని చెప్పారు. రూల్సు amend అయినచోట దానిని implement చేయడానికి ప్రయత్నం చేయాలి Assistant Secretaries, Deputy Secretaries ప్రమోషన్ ఇవ్వడానికి ఆటంకం ఉందని చెప్పినప్పుడు ఏ మాత్రం రూల్సు amend చేసినచోట కూడా implement చేయకుండా ఆ విధంగా జాప్యం చేస్తున్నది ఉద్యోగాల నియామకంలో, ప్రమోషన్స్‌లో ఈ రెండింటిలో అవలంబించాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం నుంచి ఎందుకు వెనుకకు పోవలసివచ్చినదో నాకర్థం కాదు. ఇప్పుడున్న ఉద్యోగస్థులజాబితాలో 4-1-65 రోజునహరిజనుల పొజిషను ఏ విధంగా ఉన్నది నేను సేకరించిన దానినుంచి కొన్ని వివరాలు చెబుతాను. గెజిటెడ్ ఆఫీసర్స్ పెద్యూలు కాస్టువారు ఏ విధంగా ఉన్నారనేది చదువుతాను. డిప్యూటీ కలెక్టర్సు 189 వుంటే హరిజనులు 8 మంది ఉన్నారు. పోలీసు డిపార్టుమెంటులో 228 ఉంటే ముగ్గురు ఉన్నారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో 303 ఉంటే ముగ్గురు ఉన్నారు. Animal husbandry లో 101 ఉంటే హరిజనులు జీరో ఫిషరీస్ డిపార్టుమెంటులో 22 మంది ఉంటే అక్కడ జీరో. ఫారెస్టు డిపార్టుమెంటులో 70 మంది ఉంటే హరిజనులు జీరో. లేబరు డిపార్టుమెంటులో 24 ఉంటే హరిజనులు ఒక్కరు కన్పిస్తున్నారు. Commercial tax department లో 54 ఉంటే నలుగురు ఉన్నారు. Social welfare లో 20 ఉంటే

అక్కడ జీరో సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు దీనికి జవాబు చెప్పాలి హిందూ రెలిజియస్ అండ్ ఎండోమెంట్స్ డిపార్టుమెంటులో 14 మంది ఉంటె అక్కడ జీరో. Treasury and Accounts department లో 36 మంది ఉంటె ఒకరు కన్పిస్తున్నారు Local administration లో 84 ఉంటే ఒకరు కన్పిస్తున్నారు. Excise లో 31 ఉంటే ఒకరు. fire services లో 12 ఉంటేఅక్కడ జీరో రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో 17 ఉంటే ఇద్దరు కన్పిస్తున్నారు అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో 175 ఉంటే అక్కడ జీరో కన్పిస్తున్నారు కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్‌లో 114 ఉంటే అక్కడ జీరో. సెక్రటేరియట్ డిపార్టుమెంట్స్‌లో అసిస్టెంట్ డిప్యూటీ సెక్రటరీస్ కేడర్‌లో 96 ఉంటే అక్కడ ఒకరు కన్పిస్తున్నారు ఇవి ఎందుకు తెలియజేస్తున్నాను అంటే ఏ విధముగా రిప్రజెంటేషన్ ఉంది. దీనిని ఎట్లా భర్తీచేయాలనేది ఆలోచించాలి అని. Translation department లో 24 ఉంటే ఒకరు. National employment services లో 35 ఉంటే నలుగురు కన్పిస్తున్నారు లైబ్రరీలో ఒక పెద్ద గ్రంథం ఉంది అది మంత్రులందరికి వచ్చివుండి ఉంటుంది. 'ఇండియా' అని పబ్లికేషన్ డివిజన్ వారు ప్రకటించారు. Pious schemes on paper కన్పిస్తున్నవి పేజీలు 114, 115, 116 లలో చక్కగా వ్రాసి ఉంది ఏ విధముగా హరిజనులకు న్యాయం కలగాలి అనే విషయంలో అనేక సమస్యలు ఉన్నవి. అంటరానితనం విషయంలో వ్రాశారు. ఇంక సర్వీసెస్ గురించి వ్రాశారు. సర్వీసెస్ విషయంలో స్పష్టంగా వ్రాశారు. వారికి తప్పకుండా promotions విషయంలో age relaxation కావాలంటే చేయాలి. వారికి standard, suitability వగైరా త్రోసిపుచ్చకూడదు. అది కూడ ఇవ్వాలి. సెలక్టు చేసేటప్పుడు అవలంబించాలని వ్రాశారు Suitable candidates కనుక లేకపోతే తరువాత 2 సంవత్సరాల వరకు carry out చేయాలని ఈ పుస్తకంలో ఈ విధంగా చేస్తున్నాము చేయాలని గవర్నమెంటు చెప్పుకొన్నది. అసలులో ఏ విధంగా విఫలమైనది ఈ సందర్భంలో తెలియజేస్తాను. ప్రభుత్వం ఈ విషయంలో ఎంతో అశ్రద్ధ, అక్రమం, అన్యాయం చేసినది అని పదే పదే చెప్పవలసి ఉంది. పోయినసారి ఈ పోర్టుపోలియో మంత్రిగారు జవాబు చెబుతూ "మేము ఈ జీ. ఓ. ముట్టకోలేదు. దానిని implement చేస్తున్నాము. కొన్నిచోట్ల ప్రతిబంధకాలు రావచ్చు" అని ఈ విధంగా సంజాయిషీ చెప్పారు. ఎవరైనా అసిస్టెంటు సెక్రటరీస్‌కి పనికివచ్చే సెక్షన్ ఆఫీసర్స్ ఉన్నారా అంటే ఎవరూ లేరు దీనిని implement చేయడం లేదు ఆ జీ.ఓ.ను drop చేశాము అని చెప్పడం జరిగింది. కొన్ని రోజుల తరువాత మొదట

ఇచ్చిన information సరిగా లేదు. సెక్షన్ ఆఫీసర్స్ ripe అయినవారున్నారని మరల ఇంకొకటి వచ్చింది. ఒక తప్పు Information ని పొరపాటుగా అందించడం పొరపాటు చేశామని తెలియజేసుకొనడం ఇది ఎందువల్ల జరుగుతోందో ముఖ్యమంత్రిగారు, దీనికి సంబంధించిన మంత్రిగారు కాని సర్వీసెస్ విషయంలో తప్పకుండా చర్య తీసుకోవాలి. డిప్యూటీ కలెక్టర్సుగా 10 సంవత్సరాల సర్వీసు ఉన్నవారికి promotions రాకుండా అట్లాగే ఉండిపోయిన విషయంలో I A.S. రాదగి, అలా act చేయడానికి సిద్ధంగా ఉన్నవారి విషయంలో ప్రభుత్వం ఏ చర్య తీసుకోలేదు. వారిని అలాగే ఉంచి ఏదో సాకు చెబుతున్నారు. వారి promotion కు చర్య తీసుకోకుండా చాలా అక్రమం చేస్తున్నది.

Legal aid సంగతి పదేపదే వస్తూవుంటుంది. మార్చి పూర్తికావస్తున్నది. Legal aid ఎవరికి యిచ్చారు, ఎంతమందికి యిచ్చారు, ఏ జిల్లాకు ఎంత ఖర్చు అయినది ఈపాటికి వారిదగ్గర information వుంటే చెప్పవలసి వుంటుంది. Legal aid నామమాత్రముగా కన్పిస్తున్నది. కాని ఇచ్చిన మొత్తము తక్కువ. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకొన్నట్లుగా కన్పించడములేదు ఏ చర్య జరగడంలేదని చెప్పవలసి వుంది.

Women Welfare కి సంబంధించి చెప్పవలసి వుంది. అక్కడ కొన్ని homes వున్నట్లుగా కన్పిస్తోంది. Evaluation Committee రిపోర్టులో క్షుణ్ణముగా పరిశీలన చేశారు. దానిని ఎంతవరకు ప్రభుత్వము ఎంతవరకు గమనించినదో, చర్య తీసుకొన్నదో అర్థము కావడములేదు. దానిలో admissions సరిగా జరగడములేదని ఒక పాయింటు చెప్పారు. Women Welfare and State aftercare homes for Women అన్నారు. దానిలో ఒక sentence వ్రాశారు అది చెబితే దానిలో వున్న విషయమంతా బాగా తెలిసిపోతుంది.

"The first finding of the study therefore is that whatever useful service is rendered in these homes, it is certainly not after-care service and, therefore, it is a misnomer to call these homes State after-care homes."

Evaluation కమిటీ యిచ్చిన రిపోర్టులోని ఒక వాక్యాన్ని తీసుకొన్నాను. ఇటువంటి విమర్శను దిద్దుకోడానికి ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొన్నది అని అడుగుతున్నాను సరిగా చేయడానికి ప్రయత్నము చేయాలి. Admisssions సరిగా జరిగేదానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. సుమిత్రాదేవి

గారు పోయినసారి చెప్పారు. Beggar homes దండుగ అని చెప్పారు ప్రతి మునిసిపాలిటీ ఒక beggar home ని స్థాపించేదానికి ప్రయత్నము చేయాలి. దానికి రాష్ట్రప్రభుత్వము సహాయము చేయడానికి ముందుకు రావాలి అప్పుడు కొంతవరకు సహాయము చేయడానికి వీలు అవుతుంది. కొంతమంది beggars కయినా అవకాశము కలుగుతుంది. కాబట్టి beggar homes అభివృద్ధి చేయడానికి కృషి చేయాలి ప్రతి మునిసిపాలిటీ maintain చేయడానికి కృషి చేయాలని మనవి చేస్తున్నాను

కాలాభావంవల్ల నేను అనుకొన్న విషయాలు చెప్పడానికి general గా చెబితే అది ఏమీ చేయడానికి వీలుపడదు స్పష్టముగా చెబితే individual case అంటారు. ఇది పద్ధతికాదని పదేపదే మనవి చేస్తున్నాను

బడ్జెటు సమావేశము చాల ప్రధానమైనది ఈ సందర్భములో రెవెన్యూ డిపార్టుమెంటును మెచ్చుకోక తప్పదు. మిగతా డిపార్టుమెంట్సు అన్నీ చాల అధ్వాన్నముగాను, చెత్తాచెదారముగాను, శుద్ధ పొరపాటుగాను, చెప్పిన మాటలకు సంబంధము లేకుండా ప్రయత్నము చేస్తున్నవి. Cut motions ఇస్తాము. Cut motions కి జవాబు చెప్పే విధానము ప్రతి డిపార్టుమెంటు అవలంబించడములేదు. అది అవలంబించాలని కోరుతున్నాను. రెవెన్యూ డిపార్టుమెంటు సమాధానాలు చెబుతున్నారు. అందుకని వారిని ఈ సందర్భములో అభినందించక తప్పదు కొంతవరకు. మిగతా డిపార్టుమెంట్సు ఎందుకు చేయడంలేదని అడుగుతున్నాను. ముఖ్యముగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు యిచ్చిన Cut motions ను బుట్టదాఖలు చేయడానికా వ్రాసిన వ్రాతలు, కాగితాలు కాని అవన్నీ పటిలో తగలవేయడానికే తప్ప ఎందుకు మేము ఇక్కడ చెప్పవలసిన అవసరము వచ్చినదో నా కర్థముకావడములేదు కాబట్టి ప్రతిదానికి జవాబు సేకరించాలి. ఈ జవాబు రెవెన్యూ డిపార్టుమెంటు పంపించినరీతిగా యీ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు తప్పకుండా పంపించాలి. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు చెత్తాచెదారము డిపార్టుమెంటుక్రింద తీసివేయడము జరుగుతోంది. ఇది చాల పవరుఫుల్ డిపార్టుమెంటు. అన్ని డిపార్టుమెంట్సుకు దీనితో సంబంధము వుండాలి. పోలీసుశాఖ గాని, ఫిషరీస్ గాని, Animal Husbandry గాని, agriculture గాని ప్రతి డిపార్టుమెంటులో దీనికి hand వుండాలి. ఇది పవరుఫుల్ డిపార్టుమెంటుగా వుండాలి. ఇది జరిగే సమయములో ప్రతి డిపార్టుమెంటుకు సంబంధము వుంది. ప్రతి డిపార్టుమెంటులో దీని స్కీమ్సు వున్నవి. ఇవి

అమలు జరపడానికి అధికారాలు ఎక్కువగా వుండాలి. ఈ డిపార్టుమెంటు చాల exclusive గా, చాల independent గా అన్ని డిపార్టుమెంట్సునుంచి జవాబు తెప్పించుకొనే రీతిగా ఈ డిపార్టుమెంటు పని చేస్తేనే తప్ప ఇప్పుడున్న రీతిగా ఈ డిపార్టుమెంటు పని చేసినట్లయితే దీనివల్ల ఏ సంక్షేమము జరగదు. అనుకొన్న సంక్షేమము కాదుకదా ఇది అంతా సంక్షోభములో పడిపోతామని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి గున్నయ్య: అధ్యక్షా, సాంఘిక సంక్షేమ డిమాండును బల పరుస్తూ కొన్ని విషయాలను మనవి చేయదలచాను. మాకు అందచేసినది 16 పేజీల గ్రంథం వుంది. అది ఆకాశమార్గానికి ఎగిరే స్పుట్నిక్ మాదిరిగా వుంది. దీనిలో వున్నవన్నీ అమలు జరిగితే చాలా సంతోషిస్తాను. ఈ బడ్జెటులో చూపిన డబ్బును జాప్యం లేకుండా, సకాలంలో ఖర్చు పెట్టటానికిగాను ఈ శాఖకు సంబంధించిన ఉన్నతోద్యోగులు ప్రతి జిల్లాలో పర్యటించి ఖర్చుపెట్టాలని నా ప్రార్థన. మన దేశం ప్రజాస్వామిక దేశం. పూజ్యులైన మహాత్మా గాంధీ, కీర్తిశేషులైన జవహర్ లాల్ నెహ్రూ మొదలైన పెద్దలు ఒక constitution తయారు చేశారు. ఇండియా రాజ్యాంగంలో 46 వ సూత్రం ప్రకారం హరిజనులు, గిరిజనులు అట్టడుగున వున్నారు కాబట్టి వారి సంక్షేమంకొరకు వారు బాగుపడేవరకు ప్రతి స్టేటు గవర్నమెంటుకూడా తగిన ఆర్థిక స్థోమత కలుగచేయాలని వుంది. అది రానురాను ఎలుకతోక మాదిరి తయారవుతున్నది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి నేను శాసనసభ్యుడిగా ప్రజలయొక్క దయవల్ల, తమ దయవల్ల ఎన్నికయి వుంటున్నాను. అయినా ఈ సంవత్సరంలో బ్రహ్మానందరెడ్డిగారు మాయొక్క కష్టాలను తొలగించటానికి - ఆ యుగంలో గజేంద్రుడు ఆదివిష్ణువును ప్రార్థన చేసుకొంటే ఆ గజేంద్రుని రక్షించటానికి లక్ష్మీదేవితో చెప్పకుండా వచ్చినట్లుగా ఆ మహానుభావులు 13 వ తేదీ ఒక సమావేశం జరిపారు. ఆ సమావేశానికి హరిజన, గిరిజన సభ్యులందరము వెళ్ళాము. మా కష్టాలన్ని చెప్పుకొన్నాము. మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో సోషల్ వెల్ ఫేర్ లో కాక హరిజన వెల్ ఫేర్ చూడటానికి ప్రత్యేకంగా డిపార్టుమెంట్సు వున్నాయి. దానితోపాటు గ్రామాలలోకూడా వారి సంక్షేమం చూడటం జరుగుతున్నది. కాబట్టి ఇక్కడ కూడా ఆ విధంగా చేయాలని 7 వ తేదీ మహానాయకుల నందరితో కలసి వొక తీర్మానంచేసి పంపాము ఈ 15 సంవత్సరాల కాలంలో ఒక్కనాడూ కూడా ప్రధాన కార్యదర్శితో సమావేశం కాలేదు. ప్రధాన కార్యదర్శి అనంతరామన్ గారు, దేశానికి తల్లిగా వున్న రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి, ప్లానింగ్

కార్యదర్శి వీరంతా మా కష్టాలు విన్నారు. గజేంద్రుని రక్షించినట్లుగా వీరంతా మా కష్టాలన్నీ విపులంగా విన్నారు రిజర్వేషన్ వున్నంతవరకు హరిజన, గిరిజన సంక్షేమాన్ని చూడాలని ప్రార్థిస్తున్నాను. సదాలక్ష్మిగారు మా కులంలో పుట్టి 60, 70 లక్షల జనాభాకు వారు నాయకత్వం వహించాలి రాష్ట్ర మంత్రి వర్గంలో వారు వున్నారు మా కోర్కెను ఆ మహాతల్లి నెరవేరుస్తారని వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను బ్రహ్మానందరెడ్డిగారు నూతనమైన చైతన్యాన్ని హరిజన, గిరిజనులలో కలుగచేసేట్లుగా వీరి నాయకత్వం ఈ రాష్ట్రంలో కల కాలం వుంటుంది. సదాలక్ష్మిగారు హరిజనవాడలు చూసి మా కష్టాలన్నీ తొల గించటానికి గట్టి ప్రయత్నం చేయాలని ప్రార్థిస్తున్నాను. మాకు ఇచ్చిన 16 పేజీల గ్రంథంలో ఒకచోట స్కాలర్ షిప్స్‌కు 60 లక్షలు అని వుంది. ఇంతవరకు జిల్లాల లోని పిల్లలకు అందలేదు 2 మార్కులలో పోతే ఒక డాక్టరుగారు నా ఇంటిలో తిండి లేకుండా వున్నారు. నా వంట్లో బాగాలేకపోవటంవల్ల నా మిత్రుడు బాల కృష్ణను పంపాను. డైరెక్టరుగారు చూస్తామని అన్నారు హరిజనులు, గిరిజనులు ఎందుకు చదువు లేకుండా పోతున్నారంటె పరీక్ష టైంలో కాఫీకి డబ్బులు లేక, పరచుకోటానికి గుడ్డ లేక, పుస్తకాలు లేక, చదువుకోటానికి లైట్లు లేక, ఆర్థి కంగా ఇబ్బంది వుండటంవల్ల పరీక్షలు పోతున్నాయి. కాగితాలమీద 70 లక్షలు కన్పిస్తోంది కాని 11 జిల్లాలకు అందలేదని వింటున్నాము. ఉన్నతోద్యోగులు ఎందుకు శ్రద్ధ వహించరు? వారి క్షేమం ఎందుకు చూడరు?- కాబట్టి స్కాలర్ షిప్స్ జనవరి నెలలోనే వారికి అందేట్లుగా సదాలక్ష్మిగారు చర్యలు తీసికోవాలని ప్రార్థిస్తున్నాను. నివేశన స్థలాల విషయంలో మా పాలిట బ్రహ్మరాక్షసి పట్టు కొన్నది. ఎక్కడకు పోయినా ఇండ్లు ఇవ్వలేదని అంటున్నారు బ్రహ్మానందరెడ్డి గారు ఇక్కడ లేరు. ఇవాళ ఎసంబ్లీ చాలా డల్‌గా వుంది. పేదవారి డిమాండ్ అనేమో. మన దేశంలో చదువు రానివారికికూడా మహాత్మా గాంధి, నెహ్రూ గారు ఓటు ఇచ్చారు. 300 మంది శాసన సభ్యులు హరిజన, గిరిజన votes తీసి కొని వచ్చారు. విష్ణుమూర్తి వేలుకు వుండు అయినట్లు కొంతమంది ప్రాంతీయ భావ, ప్రాంతీయ కుల సంఘాలు పెడతారు. అది పొరబాటు. గ్రామాలలో, పంచాయితీలలో తగువులు, దెబ్బలాటలు పార్టీ తరఫున ఓటు ఇచ్చేసరికి వస్తు న్నాయి. వారికి తోడు పోలీసు వుంది. I.G.P. గారు మహనీయులు. రిక్షావారు కయ్యానికి వస్తారు. నిలబెట్టి డబ్బు గుంజటానికి ప్రయత్నిస్తారు. దేశంలో రక్షణ లేకుండా వుంది. నేను అడుగుతున్నాను, ఈ నాలుగు సంవత్సరాలలో ప్రొహి బిషన్ ఎంతవరకు జయప్రదం అయింది? జూదం, లాడ్జింగ్‌లు ఏవిధంగా అభివృద్ధి

అవుతున్నాయి? వాటికి ఆదాయం కలుగచేస్తున్నారు కాని ఎక్కడయినా మర్డర్ జరిగితే Case book చేయటానికి ఏర్పాట్లు లేవు. దేశంలో పేదలకు రక్షణ లేదు ఇలాంటి సమయంలో సదాలక్ష్మిగారు, I.G.P. గారు, గవర్నమెంటు, సెక్రటరీలు పేదజనానికి తగిన రక్షణలు ఇవ్వాలి. నివేశన స్థలాలకు ప్రత్యేకంగా కోటి రూపాయలు కేటాయించి హరిజన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఇది నేరుగా ఇక్కడ ఉండేటటువంటి ఉన్నత అధికారి, డైరక్టరును, సక్రటరీనో దానికి సెక్రటరీగా ఉంచి ఈ కోటి రూపాయలతో జిల్లాకు ఒక 100 ఇళ్లు చొప్పున లో ఇన్‌కం కింద 1000, 1500 ఖర్చుపెట్టి ఇళ్లు కట్టించే ఏర్పాటు చేయాలి.

చర్మకార బోర్డు అని, ఇంకేదో బోర్డు అని, ఇంకేదో స్కీము అనకుండా - అసలు మాది ఏక కులం అధ్యక్షా; - ఎవరో మాలాంటివాళ్లు ఏదో కులతత్వంతో మాట్లాడినా - మా సదాలక్ష్మిఅమ్మగారు మా తరఫున నాయకత్వం వహించినది కాబట్టి ఆంధ్ర లేదు, తెలంగాణా లేదు, అందరు ఒకటే అనేటటువంటి భావంతో అన్ని జిల్లాలు వారు టూర్ చేసి గవర్నమెంటుకు రిపోర్టు చేయాలని ప్రార్థిస్తున్నాను. ఇప్పుడు హరిజన, గిరిజన మెంబర్లు 45 మంది ఉన్నాము. నేను 15 ఏండ్ల నుండి ఉన్నాను. కొంచెం నిరుత్సాహం అవుతున్నది అధ్యక్షా; మద్రాసులో కొద్ది మంది ఎనమండుగురు ఎమ్. ఎల్. ఏ. లుంటె 2 మంత్రిపదవులు వచ్చాయి. చెన్నయ్యగారిద్వారా విన్నాను, బెంగళూరులో 3 మంత్రి పదవులు వచ్చాయి. మళ్లీ సదాలక్ష్మిగారిని స్టేటు మంత్రిగా వేశారు. ఈ హౌస్‌లో చెప్పవలసివచ్చినది ఏమిటంటె మరి నాకు పెట్టినటువంటి బాధ ఇంతా అంతా కాదు అధ్యక్షా. రైలులో ఎక్కినా, ఎక్కడ ఎక్కినా ఏది అడగరు అంటున్నారు. అందుచేత పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారు మా సదాలక్ష్మిఅమ్మగారికి ప్రమోషన్‌గా కాబినెట్ హోదా ఇచ్చి, మరి ఏదైనా ఉంటే శ్రీకాకుళం జిల్లాకో, లేక కడప జిల్లాలోనో, ఏదో రాయలసీమలో ఏదైనా ఒక స్టేటు మంత్రిని ఏర్పాటు చేయాలి. ఇది అయినప్పుడే హరిజనులకు తప్పకుండా తగినటువంటి న్యాయం జరుగుతుంది.

ఉద్యోగాల విషయంలో అపోజిషన్ లీడర్‌గారు చెప్పారు మా అందరి తరఫున. అసలు లీడరు లేరండి, హరిజన లీడర్ అన్నారు ఇప్పుడు. హరిజన డిమాండు వచ్చింది కాబట్టి అపోజిషన్ లీడర్లు ఎవరు మాట్లాడరు. ఎందుకంటే ఓట్లు కావాలన్నప్పుడు మీకు తోడలు కడతాము, మిద్దెలు కడతాము అంటారు. ఇప్పుడేమో హరిజన లీడర్ మాట్లాడారు అధ్యక్షా. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. రేపు ఎలక్షన్ వస్తున్నది. వారు చెబుతారు మేము మీగురించి మాట్లాడామని, ఈ ఉద్యోగాల విషయంలో కొంచెం జాప్యం అన్యాయము జరుగుతున్నదని

వింటున్నాము కాబట్టి సెక్రటేరియట్‌లోని సూపరింటెండ్లనుంచి ఏదో జాయింటు సెక్రటరీ సెలెక్షన్‌లో వస్తే, మరి ఇద్దరో ముగ్గురో హరిజనులున్నారు వాళ్ళకు ఈయలేదు. మరిచిపోయారో ఏమిటో జ్ఞాపకం చేస్తున్నాను అదేవిధంగా రవాణా కార్మికశాఖ మంత్రిగారితో మనవి చేస్తున్నాను 6 కమిషనర్ పోష్టులు సృష్టించారు అధ్యక్షా. అర్హత కలిగిన హరిజనులున్నా ఒక కమిషనర్ పోష్టు ఇవ్వలేదు. అలాగే ఒక హరిజన సబ్‌కలెక్టరు లేడు. ఇదవరకు ఎప్పుడో సంజీవరెడ్డిగారు, ప్రకాశంగారి కాలంలో ఉండేవారు. ఈ దఫా హరిజన సబ్‌కలెక్టరు ఊసే లేదు. జెల్ — చిన్న మనవి అధ్యక్షా, వాళ్ళకు వెళ్ళిపోతుంది ఈ క్రెడిట్ అంతా అధ్యక్షా, కొంచెం మన పార్టీకికూడా తమరు అవకాశం ఇప్పించాలి. ఇంతమంది సబ్‌కలెక్టర్లున్నారు. ఐదుగురికో, ఆరుగురికో ఇవ్వకూడదా అలాగే మరి - పోలీసు డిపార్టుమెంటులో దొరుకుతున్నాయిలెండి ఎందుకంటే పోలీసు డిపార్టుమెంటులో ఉండేటటువంటి సబ్ ఇన్‌స్పెక్టర్స్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్స్ హరిజనులైనా ఒకవేళ హరిజనులంటె తప్పనిచెప్పేసి వాళ్లు ఎక్కడో పెద్ద ఆకాశంనుంచి దిగివచ్చినట్లు కమ్మవారనో, బ్రాహ్మలనో చెప్పుకుంటున్నారు అధ్యక్షా ఆ సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇప్పుడు హరిజనులను చంపుతున్నారు అధ్యక్షా. హరిజనుల పేరుతో వచ్చి వూ పేరుతో ఉద్యోగాలు సంపాదించుకొని మళ్ళీ హరిజన, గిరిజనులను లారీఛార్జి చేస్తున్నారు అధ్యక్షా. అలాంటప్పుడు మరి అందులో మట్టుకు దొరుకుతున్నాయి. జిల్లా లెవెల్‌లో జిల్లా పరిషత్తులలో హరిజనులకు అన్యాయం జరుగుతున్నది. చాల ఘోరంగా ఉంది సెలెక్షన్ కమిటీలో ఒక హరిజనుని వేసి హరిజనులకు న్యాయం జరిగేటట్లు చేయాలి హరిజనుని కాకపోతే గిరిజనునైనా వేయండి. పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారు వారి టైమ్‌లో ఈ కొత్త విధానాన్ని సృష్టించాలని ప్రార్థిస్తున్నాను ఈ సోషల్ వెల్‌ఫేర్‌ను బాగుచేస్తారనీ నిరంతరం 45 ఎమ్.ఎల్.ఏ.లను, ఆంధ్రదేశంలో ఉన్న హరిజన స్త్రీలు, పడుచువాళ్లు యావన్మందికూడా వారి నాయకత్వం కలకాలం ఉండాలని ప్రార్థిస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు తమకు నా హృదయపూర్వక వందనాలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామారావు: అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తూ హరిజనుల సాధక బాధకాలను గురించి కొద్దిగా నివేదిస్తాను. ఈ బడ్జెటు కొత్తదికాదు. ప్రతి సంవత్సరం యిలాగునే ఉంటున్నది. అందులో ప్రతి సంవత్సరం కూడాను కొన్ని లక్షల రూపాయలు

ఈ ప్రకారంగా ఎక్కువ కేటాయించడం జరుగుతుంది. హరిజనులు దేశంలోని అన్ని జాతులకన్న వెనుకబడ్డ జాతి అని, అధమాధమ స్థితిలో ఉన్నారని అందరకు బాగా తెలిసినటువంటి విషయం. ఈ జాతి బాగుపడినప్పుడే దేశం బాగు పడుతుందని దేశంలో ఉన్న గొప్ప వాళ్లయొక్క అభిప్రాయం. అది మన కందరకు తెలిసినటువంటి విషయమే. అయినా ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం ఈ హరిజనులకు కేటాయించిన మొత్తం, హరిజన, గిరిజన, వెనుకబడ్డ జన, విముక్తజనులకు కేటాయించినది దాదాపు రు. 4,38,39,000 ల చిల్లర. ఇందులో హరిజనులకు రు. 270 లక్షల చిల్లర. అయితే నిజంగా ఈ రు. 270 లక్షల చిల్లర హరిజన జాతికి ఏ యే పద్దులకు ఖర్చు అవుతున్నది అంటె ఎక్కువ ఎడ్యుకేషన్‌కు ఖర్చు అవుతున్నది. రు. 270 లక్షలలో దాదాపు రెండు కోట్లు ఎడ్యుకేషన్‌మీద ఖర్చు అవుతున్నది తరువాత పబ్లిక్ హెల్తుకు రు. 57 లక్షలు. ఇండస్ట్రీస్‌కు రు 4 లక్షలు చిల్లర, ఈ ప్రకారంగా ఖర్చు అవుతున్నది. హరిజన జాతి అంటరాని జాతి. ఈ ఎడ్యుకేషన్‌లో ఉన్న పద్దులు ఏవంటె, సబ్సిడైజ్డ్ హాస్టల్సు, గవర్నమెంటు హాస్టల్సు, సోషల్ వెల్‌ఫేర్ ఇన్‌స్టిట్యూట్సు, స్టేటు స్కాలర్‌షిప్‌లు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కాలర్‌షిప్‌లు, అని ఈ ప్రకారంగా ఖర్చు అవుతున్నది. అయితే సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు హరిజన ఉద్ధరణంకొరకు ప్రభుత్వం కేటాయించిన ఈ డబ్బువల్ల ఆంధ్రదేశంలో ఉన్న హరిజనులయొక్క సోషల్ ఎకనమిక్ కండిషన్ ఇప్పటివరకు ఏమైనా మెరుగు పడిందా అని ఆలోచించినదా ? సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటులో అటువంటి ఆలోచన ఇంకా రాలేదని అనుకుంటున్నాను. 1, 2, 3 పంచవర్ష ప్రణాళికల విషయంలో ప్రభుత్వంనుంచి ఈ పద్దులకొరకు కొంత డబ్బు ఈ ప్రకారంగా అనుకొన్నప్పటికిని ఈ జాతులయొక్క సోషల్, ఎకనామిక్ కండిషన్‌లో డెవలప్‌మెంటు రాలేదని మనకు తేటగా, తెల్లంగా తెలుస్తున్నది. ఎడ్యుకేషన్‌కు ఏ కొద్దో గొప్పో ఇచ్చినటువంటి డబ్బుకూడా – ప్రభుత్వంయొక్క రిసోర్సెస్‌ను బట్టి ఇచ్చింది అనుకుందాము – అది నిజంగా సరిగా ఖర్చు అయినదా అని మనం జడ్జి చేయవలసి ఉంది. ఇప్పుడు ఎడ్యుకేషన్‌కు ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నారు. అయితే ప్రతి సంవత్సరం యెంతమంది హరిజన బాలబాలికలు మెట్రిక్యులేట్లయి బయటికి వచ్చినారనే రిపోర్టు మన యెదుట లేదు. కొంతమంది వచ్చినారనుకుందాము వచ్చినప్పటికి వాళ్లకు సర్వీస్‌లో వాళ్లయొక్క రిజర్వేషన్‌ను బట్టి, వాళ్ళయొక్క పెర్‌సెంటేజస్‌ను బట్టి యింతమంది యీ ప్రకారంగా క్లెరికల్ జాబ్సులోకి రాగలిగారు, కమిషన్డ్ ఆఫీసర్సుగా రాగలిగారు,

డాక్టర్సుగా రాగలిగారు, లాయర్సుగా రాగలిగారు, యింజనీర్సుగా రాగలిగారు, ఐ. ఎ. యస్ ఆఫీసర్సుగా రాగలిగారు, ఐ. సి. యస్ ఆఫీసర్సుగా రాగలిగారు అనే రిపోర్టు ప్రభుత్వందగ్గర ఉన్నట్లుగా నాకు అనిపించదు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు హరిజనోద్ధరణకు ఉన్నదంటే హరిజనులకు సంబంధించిన సాధకబాధకాలకు సంబంధించిన రిపోర్టు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో ఉండవలసి ఉంటుంది అన్ని జాతులతో సమాన స్థాయిక ఈ జాతిని తీసుకొని రావాలని మన కానిస్టిట్యూషన్లో చట్ట ప్రకారంగా ఉంది ఈవిధంగా డబ్బు కేటాయిస్తే ఒక నూరు సంవత్సరాలైనప్పటికిని హరిజన జాతి ఇతర జాతులతో సమాన స్థాయికి వస్తుందని ఎక్కడా కనబడడం లేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఈ మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో ఈ జాతుల కొరకు రు. 223,32,00,000 లు ఖర్చుపెట్టినారు మొత్తం దేశంపైన. ఇందులో మన ఆంధ్రకు దాదాపు రు. 40 కోట్లు ఖర్చుపెట్టినారు ఇది అంతా మంచిగా యుటిలైజేషన్ అవుతుందా అనేది చూడాలి. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువాళ్లు హౌసింగ్ స్కీము తీసుకున్నారు ఆ స్కీము ఫెయిల్ అయినదని ఇంతకుపూర్వం మన ముఖ్యమంత్రిగారు ఒకప్పుడు సోషల్ వెల్ఫేర్ బడ్జెట్మీద మాట్లాడుతూ ప్రకటించారు. ఆ హౌసింగ్ స్కీము ఫెయిల్ అయినదా లేకుంటే మనం ఫెయిల్ అయినామా అనేది ఆలోచించాలి. Because we have not implemented the scheme in a proper place. అదే ప్రకారంగా ఎడ్యుకేషన్కు ఎంతో డబ్బు ఖర్చుపెడుతున్నాము. అందులో ఎంత డబ్బు వేస్టు అవుతున్నదో కనపడడం లేదు. ఇది అంతా సరిగా చూడవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ప్లాన్ బడ్జెట్ నుంచి 15% హరిజనులకు, 8% గిరిజనులకు ఖర్చుపెట్టాలని 1960లో ఒక జి.ఓ. వెళ్లింది. ఈ జి ఓ. 1960 మన ప్రభుత్వంలో ఉన్న హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ అంతా కూర్చొని ఈ తీర్పుకు వచ్చినారు. ఈనాడు అదే హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ ఇంకొక తీర్పుకు ఏమి వస్తున్నారంటే ఈ డబ్బు ఖర్చుపెట్టే మార్గం లేదు, విధి లేదు. ఎందుకనగా ఒక పెద్ద హాస్పిటల్ పెట్టాలంటే దానిలో పెర్సెంటేజి ఎట్లా తీయాలి, ఒక పెద్ద రోడ్ వేయాలంటె దానిలో పెర్సెంటేజి ఎట్లా తీయాలి, నాగార్జునసాగర్ లాంటి పెద్ద ప్రాజెక్టు కడుతున్నారంటె దానిలో పెర్సెంటేజి ఎట్లా తీయాలి అంటున్నారు. వారికి ఈ ఆలోచన ఆనాడు లేకపోయింది ఈనాడు ఆ ఆలోచన వచ్చింది. నా అభిప్రాయం ఏమిటంటె ఇంత పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడితే అందులో పెర్సెంటేజ్ అడగడం లేదు. ఎక్కడెక్కడ పెర్సెంటేజ్. రాగలుగుతుందో అందులో ఈ ప్రకారంగా ఇచ్చేటందుకు మార్గం

ఉంది కాబట్టి ఇవ్వాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఇప్పుడు ఎడ్యుకేషన్‌కు ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నాము అందులో పెర్సెంటేజ్‌కి ఇంత, ఇండస్ట్రీస్‌లో ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నాము, అందులో పెర్సెంటేజ్‌కి ఇంత, అగ్రికల్చర్‌కు ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నాము, అందులో పెర్సెంటేజ్ వస్తుంది. హౌసింగుకు డబ్బు ఖర్చుపెడుతున్నాము, అందులో పెర్సెంటేజ్ వస్తుంది. ఈ ప్రకారంగా పెర్సెంటేజస్ చేసినప్పుడు ప్లాన్‌నుండి సంవత్సరానికి కొన్ని కోట్ల రూపాయలు ఈ ప్రకారంగా అవుతుంది ఇప్పుడు కేవలం ఎడ్యుకేషన్ మీదనే వాళ్లయొక్క ఆర్థిక పరిస్థితి బాగుపడాలంటె కష్టం మేము ప్రభుత్వాన్ని ఏదో అన్యాయంగా డబ్బు అడగడంలేదు. దేశానికి ఖర్చుపెడుతున్నటువంటి డబ్బునుంచి, ఆ డబ్బులో మేముకూడా భాగస్వాములం కాబట్టి ఆ భాగం మాకు యీ ప్రకారంగా ఇవ్వ మని కోరుతున్నాము. కాబట్టి యీ అగ్రికల్చర్‌కు, ఇండస్ట్రీస్‌కు, హౌసింగుకు మొత్తంపైన కొన్ని కోట్ల రూపాయలు సంవత్సరానికి ప్లాన్ నుండి కేటాయించ డానికి మార్గం ఉంది దానిపైన కమిషనర్ ఫర్ షెడ్యూల్డు కాస్టుస అండ్ షెడ్యూల్డు ట్రైబ్స్ వారు యీ పెర్సెంటేజస్‌పైన ఇలా చెప్పారు: Tenth report of the Commissioner for Scheduled Castes and Scheduled tribes.

*The Andhra Government:* The department should see that as far as possible about 15% of the total outlay of their plan is set apart for the benefit of scheduled castes and 3% for the benefit of scheduled tribes and prepare special schemes falling under Schedule II.

The Madhya Pradesh Government also contemplate setting up of two committees one at Secretariat level under the chairmanship of Chief secretary with the Secretary Planning and Development, Secretary Tribal Welfare, Secretary Development department concerned, Director of Tribal Welfare and heads of departments concerned as members; and the other committee at Cabinet level will be under the Chairmanship of the Chief Minister with RevenueMinister, Forest Minister, Finance Minister and Tribal Welfare Minister as Members. The functions of this committee mainly will be to secure for backward classes grants out of the funds allotted for gene-

ral development schemes. కాబట్టి అదే విధంగా ఇక్కడ కూడా యీ కమిటీ వేసి యీ ప్లాన్ నుండి హరిజనుల యొక్క జనరల్ స్కీమ్సు కొరకు డబ్బు కేటాయించవలసి ఉంది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కూడా యీ రిపోర్టు యీ ప్రకారంగా ప్రకటించినారు యీ యొక్క 10వ రిపోర్టులో కూడా అదే ప్రకారంగా దీనికి అంతా ఒక సెపరేట్ బోర్డు వేసి మనం కేటాయించిన డబ్బు ఇచ్చి - ఇప్పుడు హౌసింగు బోర్డు ఉన్న ప్రకారంగా సోషల్ వెల్ఫేర్ క్రింద యీ జాతుల కొరకు, వారి హౌసింగ్ కొరకు, వారి అగ్రికల్చర్ కొరకు, ఇండస్ట్రీస్ కొరకు ఒక సెపరేట్ బోర్డు ఏర్పాటుచేసి - యీ కోట్ల రూపాయలు యీ జాతుల అభివృద్ధికొరకు ఖర్చుపెట్టినట్లయితే యీ జాతులు ఆర్థికంగా బాగు పడేదానికి ఉపయోగిస్తుంది. కీర్తిశేషులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు చనిపోక పూర్వం హరిజనోద్ధరణ గురించి దేశంలో ఉన్న ముఖ్యమంత్రుల కంద రకు ఒక ప్రత్యేకమైన లేఖ వ్రాశారు హరిజనులను ప్రత్యేకంగా చూడాలని ఒక సర్క్యులర్ పంపారు ఆ సర్క్యులర్ ప్రకారంగా నిజానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు హరిజన, గిరిజన ఎమ్.ఎల్ ఎ.లను ఆహ్వానించి ప్రత్యేకమైనటువంటి మీటింగ్ పోయినవారంలో పెట్టి ఎమ్.ఎల్.ఎ. లు, డిపార్టుమెంటల్ హెడ్స్, తన మంత్రివర్గాన్ని కూడా పిలిచి యీ యొక్క జాతులు బాగుపడడానికి ఆ ప్రకారంగా ఆలోచన చేయాలని చెప్పినారు. ఆ విధంగా చేసినందుకు నేను వారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞత చెబుతున్నాను. కాబట్టి అది అంతవరకే ఆగక ఆ యొక్క స్కీములు ఎంతవరకైతే ఇంప్లిమెంట్ అవుతవో ఆలోచించి వాటిపైన ప్రత్యేకమైన ఆలోచన, దృష్టి భావము పెట్టి యీ జాతుల ఉద్ధరణకు కృషి చేస్తారని, జవహర్‌లాల్ నెహ్రూగారు పంపించినటువంటి సందేశం ఎప్పుడూ కూడా తమ హృదయంలో పెట్టుకొని,యీ జాతులను తన దృష్టిలో పెటుకొని యీ జాతులవారిని ఇతర జాతుల లెవెల్‌కు తీసుకొని రావాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి శ్యామసుందరరావు : అధ్యక్షా, యీ హరిజన, గిరిజన తదితర వెనుకబడ్డ తరగతులవారి సమస్య చాల తీవ్రమైనది. యీ సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఇది పరిష్కరిస్తుందనేటటువంటి ఆశకూడా లేదు. ఆచరణలో పరిష్కరించలేదు కూడాను ఎందుచేతనంటె ఇప్పుడుదేశంలోఆర్థికంగాఏర్పడినటువంటి ఈ పరిస్థితులు అన్ని చూచినప్పుడు అసలు వెనుకబడి ఉన్నటువంటి వారు మరిన్ని కష్టాలకుగురై, కరువు కాటకాలకు లోనై బాధపడుతున్నారు.రాయలసీమ,తెలంగాణాలలో ఉన్నటువంటి వారు మరింత వెనుకబడి ఉండవచ్చు. కాని అభివృద్ధి

అయినదని చెప్పుకుంటున్నటువంటి డెల్టా ప్రాంతాలలో కూడా యీవాళ కరువు వాత పడుతున్నటువంటి ప్రజలున్నారు వారు అక్కడ పండిస్తున్నారు. కాని తమకు తినడానికి తిండిలేని పరిస్థితిలో ఉన్నారు. యీ సమస్య పరిష్కారం కావడానికి సోషలిజం గురించి ఎక్కువ కబుర్లు చెబితే లాభంలేదు ఆచరణలో అది అమలుజరిగిననాడే సోషలిజం అమలుజరిగిన చోట ఎలాగైతే ఆ దేశాలలో ఉన్నటువంటి ప్రజానీకం యొక్క సమస్యలు పరిష్కరింపబడినవో అలా ఇక్కడా పరిష్కరింపబడుతవి తప్ప అది అమలుజరగకుండా ప్రస్తుత విధానం కొనసాగినంత కాలం యీ సోషల్ వెల్ ఫేర్ డిపారుమెంటు చేస్తున్నటువంటి కార్యక్రమం ఏదో కొంత ఉపశమనం కోసం చేసే కార్యక్రమం తప్ప ఆచరణలో వారియొక్క పరిస్థితి ఏమీ బాగుచేయజాలమని మనం ముఖ్యంగా గమనించాలి అది గమనించిన నాడు మనం తీవ్రమైన మార్పులు తీసుకొని రావడానికి ప్రయత్నం చేయాలి దీనిలో భూసంస్కరణలు, అదే విధంగా సామాన్య ప్రజలు తమ శక్తిని బట్టి ఉత్పత్తి చేసి ఆ ఉత్పత్తిలో భాగం పంచుకొనేటటువంటి పరిస్థితి ఏర్పడిననాడు వాళ్ల శ్రమ శక్తికి తగినటువంటి విలువ వాళ్లకు లభ్యమయేటట్లు చేసిననాడు. అటువంటి మార్పులు చేసిననాడు అది జరుగుతుంది తప్ప లేకపోతే సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా జరిగేది మాత్రం ఏమీ ఉండదు. ఎవరో కొద్దిమందికి మనం స్కాలర్ షిప్పులు ఇవ్వడం వల్ల కొంత ఉపశమనం జరిగితే జరగవచ్చునని నా అభిప్రాయం.

తరువాత ఈ ఇస్తున్నటువంటి scholarships విషయంలో, చదువుకొన్నటువంటి విద్యార్థులు ఈ క్రింది తరగతులవారు సాధారణంగా high school చదువుకూడా పూర్తిచేయలేకపోతున్నారు. కారణం, అక్కడ వారికి ఉన్నటువంటి ఆర్థిక ఇబ్బందులు ఆ ఇబ్బందుల వల్ల కొంతమేరకే అంటె II form III form లేక IV form వరకు వెళ్లడం, అక్కడ నుంచి విరమించడం జరుగుతుంది ఈ చదువు విరమించుకొన్నటువంటి వారికి ఉద్యోగ వసతి ఎక్కడాలేదు. ఉదాహరణకు Industrial Schoolsలో గాని, Technical Educationలో గాని, III Form చదువుకొన్నవాళ్ళకు seat ఇవ్వవచ్చునని మామూలు Rules లో ఉన్నప్పటికీ, అ వచ్చే applications అంతా కూడా college చదువు అంతకంటె పైన ఉన్నవాళ్లనుంచి రావడం వల్ల ఈ తక్కువ చదువు చదివి ఆర్థిక స్తోమత లేకుండా విరమించుకొన్నటువంటివారికి అందులో seat దొరికే అవకాశం కూడా లేదు అందుచేతను, వాళ్లకు గాను ఖర్చుపెట్టేటటువంటి సొమ్ము, వారి విద్యకోసం గాని, వారికి hostel వసతికి గాని ఖర్చుపెట్టె

టటువంటిది అంతా దుర్వినియోగం అవుతుందని చెప్పవలసి యుంటుంది వారు lower forms వరకే చదువుకొని విరమించుకొంటున్నారు కాబట్టి వారికి విద్యకొరకు, భోజన వసతికొరకు పెట్టేటటువంటి ఖర్చు వృధా అవుతున్నట్లు ఉన్నది. అందుచేత ఇటువంటి వారికి ఉద్యోగ వసతి చూపించడానికి ప్రత్యేకంగా ఆలోచించవలసి యున్నది అటువంటివారు గ్రామీణ ప్రాంతములో నిరుద్యోగముగా ఉండి చాలా బాధపడుతున్నారు ఈ విధంగా తక్కువ చదువుకొని విరమించుకొన్నవాళ్లు సాధారణంగా హరిజనులు, వెనుకబడిన తరగతుల వారు ఉంటారు. అందుచేత వీళ్ళ విషయం ప్రత్యేకంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. తరువాత ఈ scholorships ఇస్తున్నటువంటివాటిని గురించి మీకు ఒక table ఇచ్చారు దీంట్లో మంజూరైన దరఖాస్తుల సంఖ్య, అందుకు ఖర్చు అని ఇక్కడ వ్రాయబడినది. మంజూరైన దరఖాస్తులు కాదు, అసలు వచ్చినటువంటి దరఖాస్తుల సంగతి ఏమిటి, ఎన్ని దరఖాస్తులు వచ్చినాయి, అందులో ఎన్ని మంజూరు అయినాయి అనే లెక్క కావాలి. వచ్చిన దరఖాస్తుల సంఖ్య చెప్పడానికి department గాని, ప్రభుత్వం గాని అసలు ఎందుకు భయపడుతున్నదో అర్థం కావడం లేదు. అలాగుననే, 60-61, 61-62, 62-63 లో మంజూరు అయిన దరఖాస్తుల సంఖ్య, మంజూరు అయిన మొత్తము ఇచ్చారు. అసలు వచ్చిన దరఖాస్తుల సంఖ్య ఎందుకు చెప్పరు ? అంటే మీరు చెప్పేటటువంటి అభివృద్ధి, మంజూరైన దరఖాస్తులు మొత్తం చెప్పుతూ, ఆ విధంగా అది 2 వేలు, 4 వేలు హెచ్చు పెరిగినట్లుగా కనపడుతుందన్నమాట ఈ విధంగా అభివృద్ధి ఉన్నదని చెప్పడానికి ఇది చెప్పుతున్నారు కాని, వచ్చినటువంటి దరఖాస్తుల సంఖ్య చెప్పినట్లయితే, అప్పుడు అభివృద్ధి ఏ శాతములో ఉన్నదో మనము అర్థం చేసుకొనేదానికి వీలుంటుంది. ఇందులో కూడా Scheduled కులాలు, Scheduled తెగలు ఇతర వెనుకబడిన తరతులు ఉన్నారు. Scheduled కులాలకు, తెగలకు సంవత్సరం సంవత్సరం పెరుగుతున్నటువంటి మాట వాస్తవమే గాని లెక్కల ప్రకారంగా, వెనుకబడిన దరఖాస్తులకు 1959-60 లో 1900 చిల్లర ఇస్తే, 60-61 లో 1700 చిల్లర ఉన్నది. దీన్నిబట్టి ఈ వెనుకబడిన తరగతులవారికి అభివృద్ధి అనేది ఇంచుమించు శూన్యంగానే ఉన్నది సంవత్సరానికి సంవత్సరానికి. అంతే కాకుండా, 63-64 లో 18 వందల చిల్లర ఉంటే 64-65 లో మళ్ళీ 18 వందలు అయింది, తగ్గిపోయింది. అందుచేత, దీన్ని గురించి ప్రత్యేకంగా పరిశీలించాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

తరువాత ఈ హరిజనుల ఇళ్ళ స్థలాల సమస్య 17 ఏళ్లు గడిచినప్పటికి ఇంతవరకు పరిష్కారం కాలేదు ముఖ్యంగా డెల్టా area లో అసలు కూర్చోడా

నికి కూడా స్థలం దొరకదు ప్రతి అంగుళము, స్థలం ఎంతో విలువైనది, ఇంకొక విధంగా గ్రామాల నిమిత్తం ఉంటుంది అన్నమాట [illegible] areas లో ఇళ్ల సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలి. అసలు ఇళ్ళ [illegible] కేటాయించి నటువంటి సొమ్ము అయితే ఉన్నదో, ఈ ఎంతో [illegible], 30 లక్షలు, 40 లక్షలు ఇది అసలు ఏమీ సరిపోదు అందుచేత నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఒక పది కోట్లు రూపాయలు కనీసం కేటాయించి దానికి [illegible] ఖర్చుపెట్టి ఈ ఇళ్ళ సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేకంగా [illegible] సూచిస్తున్నాను. మీరు ఒక కోటి రూపాయలు కేటాయించి నాల్గవ ప్రణాళికలో [illegible] దీనికి ఖర్చుపెట్టినట్లయితే, పేద వారికి కొంత తలదాచుకోడానికైనా, ఒక గుడిసె అయినా నిర్మించుకోడానికి అవకాశం ఉంటుంది అందుచేత దానిని పరిశీలించాలని మనవిచేస్తున్నాను పోతే మునిసిపల్ పట్టణాలలో హరిజనులకు ఏమో ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, మామూలు గ్రామీణ ప్రాంతాలలో అయితే ఈ department బాధ్యత తీసుకుంటుంది. మునిసిపల్ పట్టణాల సంగతి ఏమిటని ఇదివరకు ఒక ప్రశ్నకూడా వచ్చింది. నిజమే. ఆ ప్రశ్నకు జవాబు చెప్తూ, మునిసిపల్ పట్టణాలలో మేము ఏమీ చేయలేము అని చెప్పారు. ఇది చాలా దారుణం, అన్యాయం కూడాను ఎందుచేతనంటె గ్రామీణ ప్రాంతాలలో ఉన్న టువంటి హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి provision ఉన్నదనుకోండి. ఇచ్చినా, ఇవ్వకపోయినా అది వేరే సంగతి కాని మునిసిపాలిటీలలో ఉన్నటు వంటి హరిజనులకు, ఇతరులకు దీనిని ఎందుకు అనుకూలపరచరు ఇక్కడ ఇస్తున్నట్లు గానె అక్కడ కూడా కొని ఇవ్వడానికి ఎందుకు మీరు అంగీకరించడం లేదు ? దానిని మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించాలి అక్కడ పాకీవారికి తదితరులకు ఇస్తున్నాము కదా అంటున్నారు. పాకీవారే కాదు, ఇంకా హరిజనులు, అరుంధ తీయులు, ఏనాదులు ఇతరులు కూడా పట్టణాలలో ఉన్నారు. పట్టణాలలో పనులు దొరుకుతాయని, రిక్షా లాగుకోవచ్చును లేక మరొకటి చేసుకోవచ్చునని గ్రామీణ ప్రాంతాలలో నుంచి అక్కడికి వచ్చి సిటీలో పడుతున్నారు. అందుచేత వాళ్లకు కూడా యీ ఇళ్ల పథకం వర్తింపచేటట్లుగా చేయాలని నేను కోరుతు న్నాను. యీ మంచినీటి బావులకోసం ఇస్తున్నటువంటి డబ్బు మీరు ఇక్కడనుంచి కేటాయిస్తే, అది సమితులవారిగా కేటాయించడం జరిగితే సమితికి ఒక బావి వస్తుంది సంవత్సరానికి. అందుచేత ఇది చాలా తక్కువ. దానిని పెంచాలని కోరు తున్నాను. యీ scholarships లో కూడా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి, అలాగే Christians కు మిగిలినవారికి మీరు ఇస్తున్నటువంటిదాన్ని బటి చూస్తే christains విషయంలో, ఇద్దరు applications పెట్టుకొంటె ఒకరికే

వస్తున్నదన్నమాట అంటె సగము మందికే ఇస్తున్నారు అలాగే ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారి సంగతి కూడా - వచ్చినటువంటి applications, మీరు ఇచ్చింది లెక్క వేస్తే ఏడుగురికి ఒకరు చొప్పున ఇచ్చారు చాలా వ్యత్యాసం ఉన్నది. ఇది పరిశీలించాలని నేను మనవిచేస్తున్నాను. ఆ తరువాత non-residential scholorships చాలా తక్కువగా ఇస్తున్నారు ఇవి ఎక్కువగా ఇవ్వడం కోసం ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆ తరువాత, ఇప్పుడు బర్మా నుంచి అనేక మంది కాందిశీకులు వస్తున్నారు అటువంటివాళ్లలో కూలీలుగా పనిచేసేవాళ్లు ఎక్కువగా హరిజనులు, సెట్టిబలిజలు వెనుకబడిన తరగతులవారు, christians మొదలైనవారు ఉన్నారు. వారు ఆయా గ్రామాలలో వెళ్ళినపుడు; వారికి ఇళ్ల స్థలాలు కేటాయించవచ్చు గవర్నమెంటు స్థలాలు ఉంటేనని ప్రభుత్వము instructions ఇచ్చింది. కాని అక్కడ తహశీల్దారు వాళ్ళు అభ్యంతరం లేనివైతే ఇస్తామని అంటున్నారు అసలు డెల్టా area లో అభ్యంతరం లేని భూమి ఎక్కడ ఉంది? ప్రతి అంగుళం సాగు అయింది ఆయెను! అందుచేత పొంతలు, పోళ్ళు అటువంటివి ఉంటాయి. ఎప్పుడో వంద సంవత్సరాలకు పూర్వము అది ఒక పోతు అని వ్రాసి ఉంటుంది ఆ పోతు పోతుగా ఉండదు. అది మెరక అయిపోయి ఉంటుంది కాని పోతు అని వ్రాసి ఉంది కాబట్టి అభ్యంతరకరమని ఇవ్వడానికి వీలులేదు అని object చేస్తున్నారు. అందుచేత అక్కడ ఉన్నటువంటి అధికారులు ప్రభుత్వము ఏదో వంద సంవత్సరముల క్రిందట వ్రాసినదానిని అనుసరించిపోవడం తప్ప actual అక్కడ ఉన్న పరిస్థితి ఏమిటి, అది పోడుగా ఉన్నదా లేదా అని పరిశీలించి వీలు అయితే ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి తప్ప, అవసరమైతే ఆ record లో మార్పు చేయడానికి ప్రయత్నం చేయాలి తప్ప, ఉన్నది ఉన్నట్లుగా దాని వంక పెట్టి ఇవ్వకుండా ఉండడం న్యాయం కాదు అందుచేత దీన్ని గురించి పరిశీలన చేయాలని మనవిచేస్తున్నాను. తరువాత యీ హరిజనులకు పొంతలలోనో మరొక చోటనో ఇళ్ల అవసరము ఉంటె వాళ్లకు పట్టాలు ఇవ్వమని రెవెన్యూ డిపార్టుమెంటు తెలియజేస్తున్నారు. Revenue Department వాళ్ళు వారి దగ్గర ఉన్నదాన్ని బట్టి ఇది పోడు అనో ఇంకొకటి అనో చెప్పి వ్రాసి పంపిస్తారు కాని యీ వెనుకబడిన తరగతుల తరపున, వారి సంక్షేమం కోసం పనిచేసేటటువంటి యీ Social Welfare Dept. వారు కూడా పరిశీలన చేసి, ప్రభుత్వంలో పరిశీలించి, అవి వారికి దొరికేటట్లుగా, వారికి న్యాయం జరిగేటట్లుగా చూడవలసిన బాధ్యత యీ డిపార్టుమెంటు స్వీకరించవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి రుక్మిణీదేవి (మడకశిర) అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పద్దులను బలపరుస్తూ తమద్వారా కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ప్రస్తుతం మన దేశంలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమములన్నియూ సామాన్య మానవునియొక్క ఆర్థిక, సాంఘిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జరుపుట అవసరం. దేశంలో పాతుకుపోయిన అసమానత్వము, దారిద్ర్యము, అవిద్యను రూపుమాపినప్పుడే సోషలిస్టు సమాజం ఏర్పడును. ఈ సమాజ వ్యవస్థకొరకే మనము పంచవర్ష ప్రణాళికలను ఏర్పరచుకొని వాటిద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకొంటున్నాము. ఇప్పుడు మనము మూడవ పంచవర్ష ప్రణాళికను పూర్తిచేసుకుంటున్నాము అన్ని రంగములలో కొంత అభివృద్ధిని సాధించుకున్నాము. కాని హరిజనులలో చెప్పుకోదగినంతగా అభివృద్ధిని సాధించుకోలేదు ఈ నాటికీ గ్రామములలో హరిజనుల స్థితిగతులు ఏ మాత్రము కూడ చెప్పుకోదగినంతగా అభివృద్ధికరముగా లేవు. సంఘములో జరిగే అన్యాయము, మోసము, టక్కరితనము అరికట్టి సరైన జీవితము గడుపవలెనంటే మానవునికి విజ్ఞానవంతమైన విద్య ఎంతో అవసరము మన రాష్ట్రంలో అక్షరాస్యులు చాల తక్కువ హరిజనులలో అంతకంటె చాల తక్కువ హరిజనుల విద్యాభివృద్ధికై ఈ సంవత్సరం రు. 1,55,60,900 ఖర్చు పెట్టుచున్నారు ఇది గత సంవత్సరం ఖర్చుపెట్టిన మొత్తంకంటె 6 లక్షల చిల్లర తగ్గినది ఎందువలన తగ్గినదో తెలియకున్నది. విద్యార్థులకు ఇచ్చే విద్యార్థి వేతనముల మొత్తం గత సంవత్సరంకంటె యీ సంవత్సరం ఎక్కువ చేయబడి యుండుట చాల సంతోషం కాని వీటిని విద్యార్థులకు సంవత్సరాంతంలో యివ్వడము జరుగుతూయున్నది. దానివలన సంవత్సరారంభములో విద్యార్థులు పుస్తకములకు, గుడ్డలకు, స్పెషల్ ఫీజు మొదలగువాటికి డబ్బు సమకూర్చుకొనుటలో ఎన్నియో కష్టములు ఎదుర్కొనడమే కాకుండా, కొన్ని సమయములలో వారి చదువు సంవత్సరము మధ్యలో ఆపివేయుట కూడ జరుగుచున్నది. కాబట్టి సంవత్సరాంతములో యీ విద్యార్థి వేతనములను యిచ్చే పద్ధతికి స్వస్తిచెప్పి ఏ నెలకు ఆ నెల డిమాండు డ్రాఫ్ట్సు ద్వారా ఆ డబ్బును అందజేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ విద్యార్థి వేతనములు మంజూరుచేయు విధానంలో కేస్ట్ సర్టిఫికేట్ తీసివేసి పేరెంటు సర్టిఫికేట్ ఆధారంగా యిచ్చే విధానం పరిశీలనలో నున్నదని ఆర్థిక మంత్రిగారి బడ్జెటు ఉపన్యాసంలో తెలుపబడినది. ఈ కేస్ట్ సర్టిఫికేట్ లేకుండ చేసినట్లయితే హరిజనులకు చాల అన్యాయం జరుగగలదు. ఎవరైనా

ఇతరులు స్కాలర్ షిప్పు కొరకు కేస్ట్ సర్టిఫికెట్ లేకుండ పేరెంట్సు సర్టిఫికేట్ ఆధారంతో హరిజనులమని చెప్పుకునే అవకాశములు లేకపోలేదు. కాబట్టి యీ కేస్ట్ సర్టిఫికేటును ఉంచి ఇన్‌కమ్ సర్టిఫికేటును తీసివేసినట్లయిన ఎంతయో బాగుండును. కాబట్టి ఆ విధముగా చేయు విధానమును పరిశీలించవలయునని కోరుచున్నాను.

హెచ్. యస్. సి; యస్. యస్. యల్ సి పరీక్షలలో ప్రథమ శ్రేణిలో వచ్చిన మొదటి ముగ్గురికి కూడ మెరిట్ స్కాలర్ షిప్పు ఇచ్చి వారి ఉన్నత విద్యా కాలంలో సహాయపడుటకు నిశ్చయించినట్లు ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసంలో ఉన్నది. యీ విధంగా ప్రోత్సహించుట చాల సంతోషమే గాని యీ మెరిట్ స్కాలర్ షిప్స్ మంచి అవకాశాలు గల ధనవంతుల బిడ్డలకు, ఉన్నత ఉద్యోగస్థుల బిడ్డలకు లభించును యీ విధముగా కాకుండ ఇన్‌కమ్ - కమ్ - మెరిట్ ప్రాతిపదిక తీసుకొని మెరిట్ స్కాలర్ షిప్స్ మంజూరు చేసినట్లయితే పేద, మధ్య తరగతి విద్యార్థులను కూడ ప్రోత్సహించినట్లగును యీ విధానమును పరిశీలించవలయునని కోరుతున్నాను విద్యార్థి సంరక్షకుని యొక్క ఆదాయం సంవత్సరమునకు రు. 1500 లకు మించినట్లయితే ఇతరులతో బాటు హరిజన విద్యార్థులకు కూడ స్పెషల్ ఫీజు మొదలగునవి కట్టవలసి యుంటుంది. కాని హరిజనులు, గిరిజనులలో చదువుకున్న వారు చాల తక్కువ. ఒకరిద్దరు చదువుకొని ఉద్యోగములు చేయుచున్న వారున్నప్పటికీ వారిమీద ఆర్థికంగా ఎంతోమంది ఆధారపడియుందురు. ప్రస్తుత పరిస్థితులలో జీవితావసర వస్తువుల ధరలు ఆకాశమునకంటుచున్న సమయంలో ఒక ఉద్యోగస్థుడు తనచుట్టూ ఉన్న వారిని పోషిస్తూ తన బిడ్డలకు చదువుసంధ్యలు చెప్పించుట చాల కష్టముగ నున్నది. కనుక రు 1500 తీసివేసి నెలకు 300 పైన ఆదాయం కలిగినవారి పిల్లలకు - అనిమార్పు చేసిన బాగుండును ఆ విధముగా చేయవలయునని ప్రభుత్వమును కోరుచున్నాను

హరిజన, గిరిజన తదితర వెనుకబడిన జాతులవారికి యీ సంవత్సరము బోర్డింగ్ గ్రాంట్స్ పెంచుట చాల సంతోషము రు 15 నుంచి 17 వరకు పెంచిన ఈ రెండు రూపాయలు ఏ మాత్రము చాలవు విపరీతముగా పెరిగిన ప్రస్తుత జీవన వ్యయమును గుర్తుంచుకొని దీనిని రు 20 లకు పెంచి విద్యార్థుల జీవన వ్యయం బాగుపరచవలయునని మంత్రిగారిని కోరుచున్నాను.

జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు 200 మందికి హైదరాబాద్‌లో ఒక వసతి గృహము ఏర్పాటు చేయబడునని ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసంలో

ఉన్నది. అదే విధముగా జిల్లా హెడ్ క్వార్టర్సులోను, తాలూకా హెడ క్వార్టర్సు లోను బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి వసతి గృహములు ఏర్పాటు చేయుట చాల అవసరమని మంత్రిగారిని కోరుచున్నాను.

హరిజనులకు ఇచ్చే ఇళ్ల స్థలముల విషయంలో చాల అలస్యము జరుగుచున్నది. ఈ సంవత్సరం రు 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలియుచున్నది. కాని పంచాయతీ సమితులలో చాల అలస్యమగుచున్నది. ఇళ్ల స్థలములు కావలసిన హరిజనులు జిల్లా పరిషత్తువారికి అర్జీ పెట్టుకుంటే వారు ఆర్.డి.ఒ. ద్వారా పంచాయతీ సమితులకు పంపుట జరుగుచున్నది అక్కడ సోషల్ వెల్ ఫేర్ స్టాండింగ్ కమిటీలో పరిశీలించబడుతుంది. ఆ కమిటీలో చదువురాని, ఏ మాత్రం తెలియని హరిజనులను సభ్యులుగ చేర్చుకొనుచున్నారు. చదవుకొని యోగ్యత గలిగినవారిని ఈ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగ చేర్చుకొనుట లేదు. ఇక అక్కడ అర్జీల పరిశీలన – హరిజనులు పంచాయతీ సమితి ప్రెసిడెంటుకు అనుకూలమైన సభ్యునికి వోటు చేశారా అనేది మొదటి పరిశీలన. ఈ హరిజనులు కోరిన ఇళ్ల స్థలాలు వారికి అనుకూలమైన సభ్యునిదా, మరొకరిదా అనేది రెండవ పరిశీలన. ఈ రెండింటిలో ఏ ఒక్కటి అనుకూలముగ లేకపోయినను, హెల్త్ పాయింట్ ఆఫ్ వ్యూలో సరైనదని సర్వే చేసినా కూడా ఆ అర్జీలు తిరస్కరించబడుతున్నవి. చాల సమితులలో ఇటువంటివి కొన్ని వందల కేసులు కలవు. ఈ విషయము ప్రభుత్వము గమనించవలసి యుంటుంది. పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఈ ఇళ్ల స్థలముల పంపకం ఇవ్వకముందు ఎన్ని గ్రామములలో ఎంతమంది హరిజనులకు ఇళ్ళ స్థలములు ఇవ్వబడినవి, ఎన్ని అభివృద్ధి కార్యక్రమములు జరుపబడినవి, తరువాత పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు వప్పజెప్పినప్పటి నుంచి ఎన్ని గ్రామములలో హరిజనులకు ఇళ్ళ స్థలములు ఇచ్చినారు ఎన్ని అభివృద్ధి కార్యక్రమములు సాగించబడినవి – అప్పటికి, ఇప్పటికి లెక్కలు తీసినట్లయితే హరిజనులకు జరిగిన అన్యాయం తెలియడమే గాక ఎందుకు ఇంత డబ్బు లేప్స్ అవుతున్నదిఅనే విషయంకూడ తెలుసుకొనగలరు. కాబట్టి జిల్లాపరిషత్తుల నుంచి, పంచాయతీ సమితుల నుంచి ఈ సాంఘిక సంక్షేమ శాఖను తొలగించి ఎప్పటి మాదిరిగా ప్రభుత్వమే దీనిని నడుపవలయునని కోరుచున్నాను.

బంజరు భూముల పంపకము విషయములో గవర్నమెంటు జారీచేసిన ఉత్తర్వులలోనే లేండ్ లెస్ పూర్ అనే పదమునకు చాల విచిత్రమైన అర్థము వ్రాయబడి యున్నది. దానికి అర్థము భూమిలేని పేదవాడు అంటే ఆర్థిక స్తోమత గలిగిన

వారైనను సరే, ఉద్యోగస్థుడైనను సరే భూమి లేకపోయినట్లయితే అతడు బీద వాని క్రింద లెక్క-ఆ విధమైన నిర్వచనము సృష్టించి హరిజనులకు పేద రైతులు వ్యవసాయ కూలీలకు చాల అన్యాయాలు జరపబడుచున్నవి - క్రింది ఉద్యోగస్థుల చేత. కాబట్టి ఈ లేండ్ లెస్ అనే పదమునకు నిర్వచనము మార్చవలసియుంటుంది. ఒక ఉదాహరణ : మడకశిర తాలూకాలో ఛత్రము అనే గ్రామము మొదట శ్రోత్రీయ గ్రామము. ఇప్పుడు అది ప్రభుత్వ గ్రామము అక్కడ 30, 40 సంవత్సరముల నుంచి భూమిని సాగుచేస్తున్నప్పటికి కూడా లెక్కలలో వ్రాయడము గాని, రికార్డు పెట్టడము గాని జరుగుట లేదు. శ్రోత్రీయ గ్రామముగా ఉన్నప్పుడు రికార్డు పెట్టనందువలన - సెటిల్ మెంట్ ఆఫీసులో ఆ రికార్డ్సు మూలంగా రైత్వారీ పట్టాలు ఇవ్వబడతాయి - ఆ రికార్డు లేనందువలన 30, 40 సంవత్సరముల నుంచి సాగుచేస్తున్న ఆ భూములకు పట్టాలు ఇవ్వబడలేదు. అందువల్ల సెటిల్ మెంట్ జరిపినప్పుడు ఆ భూములన్నీ ప్రభుత్వ భూములుగా లెక్కలలో వ్రాయబడినవి. అక్కడ 30, 40 సంవత్సరముల నుంచి సాగుచేస్తున్న ఒక హరిజనుని భూమి ఆ గ్రామమునకు దాదాపు 20 మైళ్ల దూరమున నుండే ఒక బట్టల వర్తకునకు పట్టా ఇవ్వబడినది.ఆ వర్తకుడు భూమిలేని పేదవాడు అనే అర్థముతో అతనికి ఆ హరిజనుడు సాగుచేస్తున్న భూమిని ఇచ్చుట చాల అన్యాయం.

అతడు ఏ దినం కూడ వ్యవసాయం చేసి ఎరుగడు. ఆ భూమియే జీవనాధారముగా కలిగిన ఆ హరిజనుడు తనకు జరిగిన అన్యాయము తెలియక, వర్షములు పడిన వెంటనే ఆ భూమిని దున్నుటకు వెళ్లగా - ఇది నీది కాదు, వేరే వారికి పటా ఇవ్వబడినదని ఆ గ్రామ కరణము చెప్పినాడు. అంతట ఆ హరిజనుడు కలెక్టరునకు తనకు జరిగిన అన్యాయం తెలిపితే ఆయన సబ్ కలెక్టరుకు రిపోర్టు చేసుకోమనినాడు. అది సబ్ కలెక్టరుకు తెలిపితే ఇతరులకు ఇవ్వబడిన పట్టా ఫారముతో బాటు - ఎసైన్ మెంట్ డి ఫారము కాపీతో జతపరచి అప్పీలు పెట్టమన్నాడు. అసైన్ మెంటు డి-ఫారమ్ కాపీ కొరకై తహశీల్ దారుకు అర్జీపెడితే, అర్జీ పెట్టిన మూడు మాసాలకు ఈ కాపీ వచ్చింది. ఇవన్నీ జతపరచి సబ్ కలెక్టర్ కు అపీల్ పెడితే, అపీల్ పెట్టె గడువు పూర్తయినది అందువల్ల నీ అపీల్ రిజక్టు చేయడమైనది అన్నారు. జరిగిన ఈ అన్యాయానికి ఎవరు బాధ్యులు అంటే, ఈ జి. ఓ. లో ఉండే ఈ 'లేండ్ లెస్ పూర్' అన్న పదానికి ఇచ్చిన నిర్వచనం లోపమే. కాబట్టి లేండ్ లెస్ పూర్ అనే పదమునకు నిర్వచనము - భూమిలేని పేదవారు, అని కాకుండ భూమిలేకుండా ఉన్న పేదవారైన హరిజనులు, లేక వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉండి ఈ నాడు పేదవారుగా

ఉన్న వ్యవసాయ కూలీలు అనే నిర్వచనము ఇచ్చి ఈ జీ. ఓ. తమ క్రింద ఉన్న ఉద్యోగులు తమకు అనుకూలమైన విధంగా, పేద రైతులకు, హరిజనులకు మిగతా వారికి అన్యాయం జరగకుండా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

అధ్యక్షా, ఇంక స్త్రీ సంక్షేమశాఖ గురించి రెండు మాటలు చెప్పి ముగిస్తాను. రాష్ట్రంలోని అన్ని డిపార్టుమెంట్సుకు పురుషులు డైరెక్టర్సుగా ఉన్నారు. స్త్రీల విషయమై ఉన్న స్త్రీ సంక్షేమశాఖకు కూడ పురుషులనే డైరెక్టర్‌గా వేయడమంటే - ఆ శాఖ నిర్వహణకు అర్హత కలిగిన స్త్రీలే లేరా? ఉన్నా, వేయకుండా ఉండటం జరిగిందా? లేక స్త్రీ జనాభ్యుదయంమీద ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవటం లేదా అన్నది తెలియకున్నది. కాబట్టి స్త్రీ సంక్షేమ శాఖకు త్వరలోనే ఒక అర్హత కలిగిన స్త్రీని వెతికి డైరెక్టర్‌గా వేయవలసిందిగా మంత్రిణిగారిని కోరుతున్నాను. జిల్లాల్లో ఉండే స్త్రీ సంక్షేమ శాఖాధికారులకు ఒక్కరికి కూడ జీపులు లేవు ప్రస్తుతం మంత్రిణిగారు ఇచ్చిననోటులో స్త్రీ, శిశు సంక్షేమమునకై ఎన్నో అభివృద్ధి కార్యక్రమములు జరుపుతున్నట్లు తెలిపి ఉన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమములన్నీ జిల్లాలలోని మారుమూల గ్రామములలో కూడ జరుపబడవచ్చును. జిల్లాలలో మారుమూల గ్రామములలో కొన్ని బస్సులు పోని గ్రామములు కూడ గలవు ఆ స్థలములలో ఈ కార్యక్రమం జరుపబడుతున్నప్పుడు, ఆ స్థలములకు వెళ్లి ఈ కార్యక్రమములను చూసి, సరైన సలహాలు ఇచ్చి ఎప్పటికప్పుడు ప్రాపర్ చెకింగ్ ఉండుట అవసరము. అటువంటప్పుడు ఈ స్త్రీసంక్షేమ శాఖ అధికారులు అక్కడకు నడిచి వెళ్లవలసి ఉంటుంది. నడిచి వెళ్ళాలంటే టైం వేస్ట్. అక్కడ గడపవలసిన టైం తక్కువగా ఉంటుంది. జిల్లా అధికారులందరికి టూర్ చేయటానికి జీపులు ఉంటాయి. కాని స్త్రీ సంక్షేమ శాఖాధికారిణికి మాత్రం జీపులు లేవు అంతేకాదు. జిల్లా ఉద్యోగస్థులందరు గెజిటెడ్ రేంక్ వారు కాని స్త్రీ సంక్షేమశాఖాధికారిణి గెజిటెడ్ రేంక్ కాదు. ఆ విధముగా ఉండుట చాలా అన్యాయము ఈ స్త్రీ సంక్షేమశాఖాధికారిణికి జీపు ఇవ్వమంటే - బ్లాకులకు పోయినపుడు బ్లాకువారు జీపు సప్లయి చేయగలరని అనవచ్చునేమో. మన రాష్ట్రములో బ్లాకుల సంఖ్య తగ్గించి విస్తృతమైన బ్లాకులు ఏర్పాటు చేయడమైనది ఈ విస్తృతమైన బ్లాకులలో తిరిగి పనిచేయటానికి 200 లీటర్స్ పెట్రోలు మాత్రమే ఇవ్వబడుతున్నది. బి.డి.ఓ. తిరిగి పనిచేయటానికి 200 లీటర్స్ పెట్రోలు చాలటంలేదు అటువంటప్పుడు వారు, ఉమెన్ వెల్‌ఫేర్ ఆఫీసర్ తిరగడానికి పెట్రోలు ఏ విధముగా ఇవ్వగలరు? ఈ జీపుల విషయం

వస్తే - స్త్రీ సంక్షేమశాఖకు ఫండ్స్ తక్కువగా ఉన్నవి ఉన్న ఫండ్స్ అన్నీ జీపులకే పోతుందని అనవచ్చునేమో కాని మన రాష్ట్రములో బ్లాకులు తగ్గించారు. ఆ తగ్గించిన బ్లాకుల జీపులన్నీ ఏమైనవి ? ఆ జీపులలో జిల్లాకు ఒక జీపు స్త్రీ సంక్షేమశాఖ అధికారిణికి ఇస్తే చాలా బాగుంటుంది అదృష్టవశమున, ఈ స్త్రీ సంక్షేమశాఖ స్త్రీ మంత్రిణిగా ఉన్న మీ చేతిలోనే ఉన్నది స్త్రీల కష్టసుఖాలు మీకు బాగా తెలుసు కాబట్టి, ఈ స్త్రీ సంక్షేమశాఖాధికారి పదవిని గెజిటెడ్ రేంక్ చేస్తూ ప్రతి జిల్లా స్త్రీ సంక్షేమశాఖాధికారిణికి జీపు ఎలాట్ చేయవలసినదిగా మంత్రిణిగారిని కోరుతున్నాను.

ఈ నాటి బాలలే రేపటి పౌరులు. వారు సుశిక్షితులైన పౌరులుగా పెరిగి దేశ గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేయవలసినవారుగా చేయవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. అటువంటి బాలల సంక్షేమమునకు ప్రభుత్వము ఎన్నో ప్రణాళికలు, స్కీములు వేసి అనులుపరుస్తున్నారు. కనుక తాలూకాకు ఒకటి చొప్పున ఈ బాల గృహములను ఏర్పాటు చేయవలసినదిగా మంత్రిణిగారిని కోరుతున్నాను మన రాష్ట్రములో స్టేటు సోషల్ వెల్ ఫేర్ ఎడ్వయిజరీ బోర్డు అని ఒక సంస్థ ఉంది. అది స్త్రీ సంక్షేమ కార్యక్రమములను నిర్వహిస్తున్నది. మన స్త్రీ సంక్షేమశాఖ కూడ ఈ స్త్రీ సంక్షేమ కార్యక్రమములను నిర్వహిస్తున్నది. అంటే రెండు పేరలల్ గా ఒకేదానిని నిర్వహిస్తున్నవి అన్నమాట. కాబట్టి ఈ రెండింటిని మెర్జి చేస్తే, దీని ఫండ్స్, దాని ఫండ్స్ కలిసి, ఈ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఇంకా ఎక్కువ పనులు అమలుజరిపి, ఇంకా ఎక్కువ కార్యక్రమములను అభివృద్ధి పరచటానికి వీలుగా ఉంటుంది కాబట్టి, ఈ స్త్రీ సంక్షేమ శాఖను, ఈ స్టేట్ సోషల్ వెల్ ఫేర్ ఎడ్వయిజరీ బోర్డును - యీ రెండింటిని మెర్జి చేసే విషయమును పరిశీలించవలెనని మంత్రిణిగారిని కోరుతూ, నాకు యీ అవకాశము ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలుపుతున్నాను.

(*Mr. Speaker in the Chair*)

శ్రీ కె రామచంద్రారెడ్డి : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ పద్దుమీద ఈ రోజు చర్చ సాగుతున్నది. హరిజనుల యొక్క కనీస కోర్కెలు - ఇండ్ల స్థలములు, మంచినీరు - గురించి ఇక్కడ అసెంబ్లీలో ప్రతి సంవత్సరం చెబుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం ఈ 16 ఏండ్ల నుండి వారియొక్క ఆ కనీస కోర్కెలను తీర్చలేకపోయింది. ఒకవైపున హరిజనోద్ధరణ చేస్తున్నామని చాలా గొప్పగా ప్రభుత్వం ప్రచారం చేసుకోవట్టం జరుగుతున్నది కాని ఈ ప్రభుత్వం కనీసం ఈ రెండు

కోర్కెలనైనా తీర్చలేని మీరు (ప్రభుత్వం) ఇంత అసమర్థంగా పరిపాలన ఎందుకు చేస్తున్నారో అర్థం కాకుండా ఉంది. నేను సూటిగా మంత్రిగారిని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో 26 వేల గ్రామాలున్నవి ప్రతి గ్రామంలో హరిజనుల ఇండ్ల స్థలాల కొరకు రెండు ఎకరాల భూమి చొప్పున 26 వేల గ్రామాలకు మొత్తం 52 వేల ఎకరాల భూమి ఖర్చు చేస్తే ఎంత అవుతుంది? ఎకరానికి 500 రూపాయల చొప్పున రెండు కోట్ల 60 లక్షల రూపాయలు పెట్టి ఈ 52 వేల ఎకరాల భూమి ఖరీదు చేసి, హరిజనులకు ఇండ్ల స్థలాల సమస్య శాశ్వతంగా పరిష్కారం ప్రభుత్వం చేసిందని అనిపించుకోటానికి వీలవుతుంది. ప్రభుత్వం ఎందుకు ఆ విధంగా చేయటానికి పూనుకోవటం లేదో, ఈ విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నదో అర్థం కావటం లేదు. ఏదో పడ్డేవానికి కొద్ది కొద్దిగా పెట్టినట్లు, ప్రతి సంవత్సరం కొంత కొంత డబ్బు ఇచ్చినంత మాత్రమున ఈ సమస్యా పరిష్కారం కాదు ప్రభుత్వం ఈ సమస్యను చావనివ్వకుండా, బ్రతకనివ్వకుండా ఎంతో జాప్యం చేస్తూ అశ్రద్ధ వహిస్తున్నది. ఇక హరిజనులకు మంచినీరు సమస్య ఉన్నది. ప్రతి గ్రామంలో కలరా వచ్చినా, స్ఫోటకం వచ్చినా మొదట ఈ హరిజనవాడ నుండి ప్రారంభం అవుతుంది. ఎందుకంటే వారికి త్రాగటానికి మంచి నీటి సౌకర్యం లేక, మురికిగుంటలలోని నీరు త్రాగటం వల్ల అనేక రోగాలు సంభవిస్తున్నవి. ఈ మంచినీటి సమస్య పరిష్కరించటంలో ప్రభుత్వం ఇదివరకే అపజయం పొందింది ఒక్కొక్క గ్రామంలోని హరిజనవాడకు ఒక్కొక్క మంచినీటి బావి చొప్పున 26 వేల గ్రామాలకు, 26 వేల బావులు త్రవ్వించటానికి - బావికి వెయ్యి రూపాయల చొప్పున - ఈ మంచినీటి బావులకు 2 కోట్ల 60 లక్షల రూపాయలు ఖర్చవుతుంది మొత్తం మంచినీటి, ఇండ్ల స్థలాలకు కలిపి హరిజనులకొరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టటానికి ఎందుకు జాప్యం చేస్తున్నది? అంత మాత్రం ఖర్చుపెట్టి ఆ సమస్య పరిష్కరించలేని ఈ ప్రభుత్వం ఏ విధంగా అనేక అభివృద్ధి ప్రణాళికలను జయప్రదంగా నిర్వహించగలదో నాకు అర్థం కావటం లేదు హరిజనులయొక్క కనీసమైన ఈ రెండు కోర్కెలు ప్రభుత్వం తీర్చలేకపోయిందనే ఆవేదన, బాధ ఇక్కడ ప్రతి గౌరవ సభ్యులు ప్రతి బడ్జెట్ సమావేశంలో వెల్లడించటం జరుగుతున్నప్పటికీ, ప్రభుత్వానికి ఏమీ పట్టినట్లు కనుపించటం లేదు. వచ్చే బడ్జెట్ సమావేశంనాటికి హరిజనులయొక్క ఈ మంచినీరు, ఇళ్ల స్థలాల సమస్యను పూర్తిగా పరిష్కారం చేస్తామని ప్రభుత్వం హామీ, ఇస్తుందా అంటె, నాకేమీ ప్రభుత్వం అట్లా గ్యారంటీ ఇస్తుందనే నమ్మకం లేదు. హరిజనుల ఆర్థిక పరిస్థితిని బాగుపర్చాలి. మనం కోట్ల

రూపాయల ప్రణాళికలు వేసుకొని అమలుజరుపుతున్నాము. అందులో ఈ హరిజనుల వెనుకబడిన జాతులవారి ఆర్థిక అభివృద్ధిని బాగుపర్చటానికి ఏ శాతంవరకు ఖర్చుపెడుతున్నారు ? సాంఘిక సంక్షేమ సంస్థలకు సహాయక గ్రాంట్సుట మంత్రిగారు ఇచ్చిన నివేదికలో చూపించారు 64-65 లో 12 లక్షల రూపాయలు ఇచ్చారు. ఈ సంవత్సరం 3 లక్షల 41 వేలకు తగ్గించారు ఎవరికోరకైతే ఆ డబ్బు వారికి సహాయం చేస్తున్నారో, ఆ డబ్బు వారికి ఉపయోగపడటం లేదు. ఈ సహాయక సంస్థలకు అధిపతులు ఎవరైతే ఉన్నారో వారు కాజేస్తున్నారు కాబట్టి ఈ సారి తక్కువ చేశారు అసలు ఈ సహాయక గ్రాంటులు ఎందుకు ఇవ్వాలి ? నేరుగా హరిజనులకు ఉపయోగపడటానికి ప్రభుత్వం ఎందుకు ఇవ్వకూడదు ? హరిజనులకు చెందే డబ్బు ఈ లక్షల రూపాయలు - ఈ మధ్యనే ఎవరైతే ఉన్నారో వారిలో - ఈ డబ్బు కాజేసే మహాశయులు లేకపోలేదు Hostels విషయం చెప్పారు గవర్నమెంటు వైపునుంచి 173 hostels. ప్రైవేటు వ్యక్తులు నిర్వహించేవి 974 hostels గవర్నమెంటు నిర్వహించే hostels కూడ పిల్లవానికి నెలకు 15 రూపాయలు ఇస్తున్నారు ఇది చాలదు అని చెపుతున్నాము రోజుకు ½ రూపాయి. పూటకు రు 0-4-0 చెప్పగా చెప్పగా రెండు ఎక్కువ చేశారు. 17 రూపాయలు చేశారు. రోజుకు 9 అణాలు. పూటకు 4½ అణాలు. ఈ రోజున ఎంత ధర ఉన్నదో, ఈ డబ్బుతో వాళ్ళు ఎట్లా నిర్వహిస్తున్నారో, ఏ విధంగా పిల్లవాళ్లకు తిండి పెట్టగలుగుతున్నారో చాల అసాధ్యంగా ఉన్నది అందుచేత ఇంకా ఎక్కువ చేయాలి. ప్రైవేటు వ్యక్తులకు అంతే ఇస్తున్నది ప్రభుత్వం hostels కు నెల 1 కి 17 రూపాయల చొప్పున ఇస్తున్నది. వ్యక్తులు నిర్వహించే hostels కు కూడా నెలకు 17 రూపాయలు ఇస్తున్నది 17 రూపాయలు ఇస్తున్నప్పుడు వ్యక్తులకు ఎందుకు అప్పజెప్పాలి ప్రభుత్వమే నిర్వహించినట్లయితే సక్రమంగా ఉపయోగపడుతుంది ఆ వ్యక్తుల యాజమాన్యాన్ని తీసివేయాలని నేను సూచనచేస్తున్నాను Tribes అన్నప్పుడు ఆంధ్ర ప్రాంతంలో లంబాడీలను పిలిని వారిని tribes లో చేర్చారు తెలంగాణా ప్రాంతానికి సంబంధించి లంబాడీలను, ఎరుకలను యానాదులను tribes గా ఈ ప్రభుత్వం గుర్తించలేదు గత అసెంబ్లీలో ప్రశ్నలు వచ్చినాయి - కేంద్ర పరిశీలనలో ఉన్నదని చెప్పారు. ఇప్పుడు వారు ఇచ్చిన నివేదికలో కూడ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ పరిశీలన ఎంత కాలం ఉంటుంది ? ఒక రాష్ట్రంలో ఒక ప్రాంతంలో గుర్తించబడి చట్టబద్ధంగా వారికి సౌకర్యాలు యిస్తూ, తెలంగాణా ప్రాంతంలో గుర్తించడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తున్నది? క్రొత్తగా

గుర్తించవలెనా? సగం ప్రాంతంలో గుర్తించబడి సౌకర్యాలు ఇస్తున్నాము. మిగతా తెలంగాణా ప్రాంతంలో వారిని ఎందుకు tribes గా గుర్తించి సౌకర్యాలు ఇవ్వరని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం ఎంతకాలం వేచి ఉంటుంది? దానిని పరిశీలించడానికి నెల, రెండు నెలలు, సంవత్సరం, రెండు సంవత్సరాలు అని కాలపరిమితి లేదా? అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. తక్షణం ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకువచ్చి ఆ జాబితాలో చేర్పించడానికి ప్రయత్నించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

హరిజనుల సమస్య వచ్చినప్పుడు ఇందులో చూపెట్టారు. వారికి రు 2,74,00,000 లు 66 లో ఖర్చుపెడుతున్నాము అని. అయితే ఎంత ఖర్చు పెడుతున్నారు, వారి సంఖ్య ఎంత? హరిజనులు 49,73,616 మంది, tribes 13,24,362 మంది మొత్తం 62,95,984 మందికి రు. 2,74,00,000 లు ఖర్చు పెడుతున్నారు. మనిషికి ఎంత పడుతుంది? 4 రూపాయల 50 నయాపైసలు పడుతుంది. హరిజనోద్ధరణ, అడవి జాతుల అభివృద్ధికి ఖర్చుపెట్టేది ఎంత అంటే మనిషికి సంవత్సరానికి 4 రూపాయల 50 పైసల చొప్పున ఖర్చుపెడుతున్నారు. ఈ విధంగా మేము బాగుచేస్తామని, ఈ మాత్రం పెట్టి వారిని ఏదో చేస్తాము అని అనడం సరైనది కాదు. కనీస కోరికలు మీరు చెప్పిన ప్రకారంగా ఇళ్ల సమస్య పరిష్కారం చేయండి. మంచినీటి బావులు పరిష్కారం చేయండి. బైట ప్రపంచంతో, పట్టణాలతో సంబంధం పెట్టుకోడానికి అటవీ ప్రాంతంలోని ప్రజానీకానికి రాను పోను సౌకర్యాలు, ఇవన్నీ కలుగచేయమని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మాధ్యమిక పాఠశాల, high school ఉన్న ప్రతిచోట తప్పనిసరిగా హరిజన విద్యార్థులకు ఒక hostel ఏర్పాటు చేయాలి. మా నల్లగొండ జిల్లా తీసుకుంటే ఒక్క నల్లగొండ పట్టణంలో, కొన్ని తాలూకా centres లో తప్ప మిగతా area లో ఎక్కడా లేవు. అక్కడ నుంచి వారు పోవాలంటే చాలా ఇబ్బంది అవుతోంది కనుక ఎక్కడెక్కడైతే మాధ్యమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు ఉన్నాయో ఆ గ్రామంలో విద్యార్థులకు hostels ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఆ hostels లో 25 మంది చొప్పున అని చెప్పారు. 25 మంది కంటె ఎక్కువ accommodation పెంచి ఆ ప్రకారంగా సహాయపడాలని నేను మీ ద్వారా మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి మహేంద్రనాథ్ (నాగర్ కర్నూలు) అధ్యక్షా, నేను గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖామాత్యులవారిని, ఈ నాడు వారు మనకు ఇచ్చిన నివేదికను అనుసరించి ఒక విషయాన్ని గురించి అభినందిస్తున్నాను. ఇప్పుడు రామచంద్రారెడ్డిగారు చెప్పారు. లంబాడీలు, సుగాలీలు, ఎరుకలు ఆంధ్రలో tribes గా పరిగణించబడి, తెలంగాణాలో ఇంతవరకు పరిగణించబడక ఉండిరి ఇప్పుడు వారిని పరిగణించినట్లు, tribes గా గుర్తించినట్లు Central Government వారు State Government కు తెలియపరిచినారు ఈ విధంగా వారిని పరిగణించడానికి మంత్రిగారు ప్రత్యేకంగా కృషి చేసినందుకు వారిని నేను అభినందిస్తున్నాను ఈ నాడు మనం హరిజన welfare కార్యక్రమాన్ని గురించి ఆలోచించినప్పుడు గాంధీ గారిని మన స్ఫురణలో తెచ్చుకోక తప్పదు. ఎప్పుడో గాంధీగారు దీనిని ఒక జాతీయ కార్యక్రమంగా గుర్తించి అస్పృశ్యతా నివారణే గాక వారి ఆర్థికాభివృద్ధికి, విద్యాభివృద్ధికి అనాడే ఎంతో కృషిచేశారు. ఈ నాడు ఉన్న మన రాష్ట్ర నాయకులు గాని, తదితర పెద్దలు గాని వారి అడుగుజాడలలో నడిచి చాలవరకు ఈ కార్యక్రమం చేసినారు గాని దేశానికి స్వతంత్రం వచ్చి రాజ్యాంగాన్ని ఆమోదించి 17 సంవత్సరాలు గడిచినప్పటికి హరిజనులు ఆర్థికంగా గాని, విద్యా విషయకంగా గాని, సాంఘికంగా గాని వారికి న్యాయం కలుగుతోందా అని ఆలోచించి చూసినట్లయితే ఈ నాడు ప్రథమ దివసంలోనే ఉన్నామా అనిపిస్తుంది ఇంకో విషయం చాలా విచిత్రంగా మంత్రిగారు మనకు అందజేసిన నివేదికలో ఉన్నది Scheduled tribes కు కేటాయించిన మొత్తాలు వచ్చేటప్పుడు వివరంగా scheduled tribes కు ఈ సంవత్సరం ఇంత మొత్తం ఇవ్వబడింది, గత సంవత్సరం ఇంత ఖర్చుచేయబడిందని వివరాలు ఇవ్వబడ్డాయి. కాని Harijan Welfare కు వచ్చినప్పుడు Harijans and other economically backward classes and Harijan, Christian అని ఏ పద్దులో చూసినా ఈ విధంగా వివరిస్తున్నారు. కాని నిజంగా గవర్నమెంటువారు ఈ హరిజనులకు ఆ యొక్క కార్యక్రమాలకు కేటాయించిన మొత్తం ఎంత? ఈ నివేదికను బట్టి, budget విషయాలనుబట్టి తేల్చుకోవడం సాధ్యం కాకుండా ఉన్నది. అందుకొరకు నేను మంత్రిగారిని వినయపూర్వకంగా కోరుతున్నాను. గత సంవత్సరం గాని, ఈ సంవత్సరం గాని మన ప్రభుత్వం హరిజనుల ఆర్థికాభివృద్ధికి, వారి విద్యాభివృద్ధికి సాంఘికంగా న్యాయం కలిగించడానికి ఏ యే పద్దులో ఎంతమాత్రం ఖర్చుచేశారో వారి ప్రత్యుత్తరంలో వివరంగా చెప్పాలని వారిని కోరుతున్నాను ఈ నాడు ప్రభుత్వం హరిజనులకు

విద్యాభివృద్ధి చేయడానికి hostels స్థాపించింది. అవి ప్రభుత్వ hostels గాను, subsidized hostels గాను నిర్వహించబడుతున్నాయి. Subsidized hostels దేశం మొత్తం కొన్ని వేల సంఖ్యలో నిర్వహించబడుతున్నాయి. Government hostels సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. Subsidized hostels ఎక్కువ సంఖ్యలో నిర్వహించబడడానికి సమాజంలో ఉన్న కార్యకర్తలు, హరిజనుల అభివృద్ధి కోరేవారు వీటిని ఒక ఉద్యమంగా start చేయడం జరిగింది. మరో విధంగా గ్రంథాలయోద్యమం దేశంలో ఏ రకంగా నడిచిందో ఆ ప్రకారంగానే ఈ హరిజనులను బాగుపరచడానికి సానుభూతిపరులుగా ఉన్న వ్యక్తులు హరిజన కార్యకర్తలను encourage చేసి ఈ కార్యక్రమానికి దోహదం చేసినారు అయితే ఈనాడు ఇంత ధరలు పెరిగినప్పటికి ఈ boarding లో ఉండే విద్యార్థులకు 15 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. అనేక సార్లు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చిన తరువాత ఇటీవల ఆ 15 రూపాయలకు ఇంకొక రెండు రూపాయలు పెంచారు. మేము చాలా సంతోషించాం. కనీసం రెండు రూపాయలైనా పెంచారని. చివరికి బడ్జెట్ సమావేశంలో పాల్గొనడానికి వచ్చేటప్పటికి, హెచ్చించిన ఈ రెండు రూపాయలు last quarter కు మాత్రమే వర్తిస్తుంది అన్నారు. అంటే జూలై ఒకటి నుండ పది మాసాలకు ఇచ్చే గ్రాంటులో ఇది ఉండదు. చివరి నాలుగు మాసాలు ఇచ్చే దానిలో మాత్రం ఈ రెండు రూపాయల హెచ్చింపు ఉంటుందని తెలిసినది. ఇది ఏ విధంగా న్యాయం? గత రెండు సంవత్సరాల లోపల ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి, ఇంకా పెరుగుతున్నాయి. హాస్టల్ మేనేజర్స్ నానా ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. నాకు తెలుసు - తెలంగాణాలో హాస్టల్సును నిర్వహించడానికి అనేక మంది మేనేజర్స్ అనేక అప్పులకు గురి ఐనారు చాలా ఇబ్బందిగా ఈ హాస్టల్సు నడుపుతూ వచ్చారు. ఇటువంటప్పుడు కనీసం ఈ రెండు రూపాయలనైనా మొత్తం పది మాసాలకూ వర్తించేట్లు చేయవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొక విషయం. ఈ హాస్టల్సుకు గ్రాంట్సు ఇచ్చే విధానంలో తెలంగాణాలో ఎప్పుడో నైజాంగారు ఉన్నప్పుడు అమలులోనికి వచ్చిన నియమాలే మరో రూపంలో ఇప్పటికీ ఉన్నట్లుగా కనపడుచున్నవి. దేశంలో సాధారణంగా, పాఠశాలలన్నీ సెలవులు అయిపోయిన తరువాత జూన్ నెలలో ప్రారంభమవుతాయి. విద్యార్థులు జూన్ ఒకటికి గ్రామాల నుండి బయలుదేరి పాఠశాలలు ఉన్న ప్రాంతాలకు వెడతారు. కాని, ఇక్కడ దురదృష్టకరమైన విషయమేమంటే - స్కూల్సు జూన్ నెలలో ప్రారంభమైతే

బోర్డింగులు మాత్రం తెరవడం జూలై నెలలో హరిజనుల విద్యార్థులు, గిరిజన విద్యార్థులు తదితర వెనుకబడిన జాతుల విద్యార్థులు ఎవరయితే హాస్టలు ద్వారా విద్య నభ్యసించవలయుననుకుంటారో - అసలు స్కూల్సులో అడ్మిషన్స్ దొరకడమే కష్టం - అందులో ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్ళి చదువుకునే వారి సంఖ్య చాలా తక్కువ. ఎవరయినా జిజ్ఞాస గలిగి, మనం కూడా విద్యావంతులం కావాలి, సమాజంలో ఒక వ్యక్తిగా బ్రతకాలి అని అనుకుంటారో వారికి నిరుత్సాహకరంగా ఈ పద్ధతి ఉన్నది ఈ పది మాసాలకు ఇచ్చే గ్రాంటును పదకొండు మాసాలకు ఇచ్చేట్లుగా ఏర్పాటు చేయాలని, దీనివలన ప్రభుత్వానికేమీ పెద్ద నష్టం రాదని నేను వారికి మనవిచేస్తున్నాను.

ఇకపోతే, ఆంధ్ర ప్రాంతంలో కొన్ని ప్రత్యేక పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు, రాత్రి పాఠశాలలు నడపబడుచున్నట్లుగా మంత్రిగారు ఇచ్చిన నివేదికలో ఉన్నది. అయితే తెలంగాణా ప్రాంతానికి ఎందుకీ దురదృష్టం వచ్చింది ? ఇక్కడ కూడా కొన్ని రాత్రి పాఠశాలలు నడపవలసిన అవసరమున్నది. శిక్షణా కేంద్రాలు స్థాపించవలసి ఉన్నది. ప్రత్యేక పాఠశాలలు కూడా ప్రారంభించవలసి ఉన్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదో తెలియడంలేదు. తమ ద్వారా ఈ విషయాల్ని, ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. జనాభా దృష్ట్యా చూస్తే హరిజనుల జనాభా దాదాపు 50 లక్షల వరకు ఉన్నది. అందులో దాదాపు 22 లక్షల పైచిల్లర తెలంగాణాలో ఉన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారంగానయినా ఇక్కడ వారి అభివృద్ధికి కూడా కృషిచేయవలసి ఉన్నది. దేశంలో అందరికంటే వెనుకబడి ఉన్నవారు హరిజనులు. అందువలన ఇక్కడ కూడా ఈ శిక్షణా కేంద్రాలను, ప్రత్యేక పాఠశాలలను స్థాపించి వారి విద్యాభివృద్ధికి దోహదం చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది - ఇళ్ళ స్థలాల గురించి అన్ని పక్షాలవారు చెబుతున్నారు, నేను కూడా చెబుతాను. తెలంగాణాలో ఈ సమస్యను పరిష్కరించదలచుకుంటే ప్రభుత్వం పది సంవత్సరాల క్రిందట అయితే ఎకరానికి వంద రూపాయల ప్రకారం భూమి సంపాదించి హరిజనులకు ఇవ్వడానికి వీలు ఉండేది. ఈ పది పదిహేను సం[illegible] తహసీలులో స్థల సేకరణ కేసులు అనేకం పెండింగులో ఉన్నవి. [illegible] 800 రూపాయలు ఖర్చుపెట్టినా తెలంగాణాలో ఇళ్ళ స్థలాలు [illegible]. ఒక సంవత్సరంపాటు ప్రత్యేక సిబ్బందిని కేటాయించి [illegible] పూర్తిచేయదలచుకుంటే ప్రభుత్వానికి ఇదేమీ పెద్ద విషయం

కాదు. ప్రతి బడ్జెటు సమావేశంలోను ఈ విషయమై ఆందోళన, విచారాన్ని వ్యక్తపరుస్తూనే ఉన్నాను. ఇప్పటికయినా ప్రభుత్వం దీనినొక ప్రత్యేక కార్యక్రమంగా తీసుకొని, సిబ్బందిని వేసి వచ్చే సంవత్సరమే ఈ కార్యక్రమాన్ని చేపట్టి, పూర్తి చేయాలని, తెలంగాణా 8, 9 జిల్లాలలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలంటే వారికి బహుకొద్ది మొత్తం ఖర్చు అవుతుందని మనవి చేస్తున్నాను.

మంచినీటి బావుల విషయమున్నది. ఈ నాడు బ్లాకుల ద్వారా, జిల్లా పరిషత్తుల ద్వారా కేటాయింపు చేస్తున్నాం. కంట్రిబ్యూషన్ ఇస్తే గాని బావులు త్రవ్వడం జరగదని చెబుతున్నారు. హరిజనులు ఈ నాడు తినడానికి తిండి లేని సమయంలో మంచినీటి బావులకు కంట్రిబ్యూటు చేయవలయునంటే అది వారి జన్మలో అయ్యేపని కాదు హరిజనులు, గిరిజనుల విషయంలో ప్రభుత్వ ధనం తోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

హరిజన వెల్ ఫేర్, సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటులో ఒక భాగంగా ఉండిపోవడం వల్ల దీనికి సంబంధించిన అంకెలు గాని, ఇతరమైన లెక్కలు గాని సేకరించడం, పరిశీలించడం సాధ్యం కావడం లేదు. ఇతర సభ్యులు కోరినమాదిరి గానే నేను కూడా ఈ హరిజన వెల్ ఫేర్ కార్యక్రమానికి ప్రత్యేక డైరెక్టర్‌ను నియమించాలని కోరుతున్నాను Land assignment, health మొదలైన ఇతర డిపార్టుమెంట్స్‌కు, ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన కార్యక్రమమంతా వారు సమన్వయం చేసి, ప్రతి సంవత్సరం వారి అభివృద్ధికి మనం ఎంతవరకు తోడ్పడ్డామో ప్రజల ఎదుట పెట్టడానికి వీలు ఉంటుందని, ఆ ప్రకారంగా చేయవలసిందిగా మరొకసారి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, హరిజన డిమాండుపై మాట్లాడే ముందు, ఇక్కడ ఇంకొక డిమాండు ఉంది—Other miscellaneous social and developmental organisations' అని ఉంది. దానిని గూర్చి ముందు మాట్లాడి తర్వాత హరిజన డిమాండుకు వస్తాను. అసలు ఈ డిమాండు ఇక్కడకు ఎట్లా వచ్చిందో నాకు బోధపడడం లేదు. బహుశా ఆర్గనైజేషన్స్ అన్నీ ఈ మంత్రిగారి స్వాధీనంలో ఉన్నవని నేను అనుకోవడం లేదు. [illegible] స్టాటిస్టికల్ డిపార్టుమెంటు ప్లానింగ్ డిపార్టుమెంటు క్రింద ఉన్నది. [illegible] తెలియదు స్టాటిస్టికల్ డిపార్టుమెంటు ఉపయోగకరమైనంత పనిచేయడంలేదు. సరియైన data సరియైన సమయంలో ఇవ్వకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నాం. దానికి సరియైన

సమయంలో సరియైన data వారు ఇవ్వకుండా, వారిలో వారు సర్దుకుంటు న్నారు, adjust చేసుకుంటున్నారు. అందువలననే నేను ప్రభుత్వాన్ని కోరేదే మంటే—ఇదివరకు quarterly statistical information bulletin ఇచ్చేవారు. అది ఆపేశారు మొన్నటి నుండి ఇస్తున్నారు అలా గాకుండా, మొదటి నుండి publish చేసి ఇచ్చేందుకు ప్రయత్నించాలి తరువాత గ్రామీణ లెక్కల విషయంలో అశ్రద్ధ చేస్తున్నారు మంత్రిగారు ఇచ్చిన బడ్జెట్ స్పీచ్‌లో లేవు. ఇంకా ఎక్కడా కూడా అందకుండా చేస్తున్నారు. స్టాటిస్టికల్ డిపార్టు మెంటును ఇంకా strengthen చేయాలనే దానితో నేను కూడా అంగీకరిస్తు న్నాను. దానితో పాటు వారు తయారుచేసే లెక్కలు, వాటి ఫలితాలు ఎప్పటి కప్పుడు ప్రజలకు అంద జేస్తే వాటివలన ప్రయోజనం ఉంటుంది. ఆ విధంగా చేయవలసి ఉంది.

రెండవది—ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని అభినందించవలసిన విషయం. ఆంధ్రుల చరిత్ర వ్రాయడానికి 10 వేల రూపాయలు శాంక్షన్ చేయమని ఇం దులో చెబుతున్నారు. కమిటీ వేస్తాం అంటున్నారు. ఇదివరకు ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం వినకపోయినా, ఇప్పుడు 'ఆంధ్రుల చరిత్ర' వ్రాయడానికి ఇంత శాంక్షన్ చేస్తున్నామని బడ్జెట్‌లో చూపించడం తప్పకుండా అభినందనీయమైన విషయం. నేను ప్రభుత్వాన్ని ఈ సందర్భంలో హృదయపూర్వకంగా అభినందిస్తూ ఈ పది వేలే గాక ఇంకా ఎంత అవసరమైతే అంత డబ్బును శాంక్షన్ చేయాలని పెద్దలచేత దీనిని వ్రాయించి ప్రకటించడం చాలా అవసరమని నేను చెబు తున్నాను.

ఆ తర్వాత, స్వాతంత్ర్యోద్యమ చరిత్ర ఒకటి వ్రాస్తున్నాం అన్నారు. 'హైద్రాబాద్ స్వాతంత్ర్య చరిత్ర' అన్నారు ఇంకొకటి—'Freedom struggle in Andhra Pradesh' అన్నారు ఈ రెండింటిలో ఒక చిక్కు ఉన్నది. హైదరాబాద్ హిస్టరీ వ్రాయడం అయిపోయింది. 1, 2 భాగాలు వచ్చాయి. 3, 4 రావలసి ఉన్నాయి. అవి ప్రింటులో ఉన్నవి. దానిలో వ్రాయవలసిందేమీ లేదు. అవి ఎప్పుడు వస్తాయో చూడాలి. కంపైలేషన్ ఆఫ్ ఫ్రీడం మూవ్ మెంట్సులో ప్రాసక్తదృష్టి ప్రభుత్వానికి, రచయితలకు ఉండడం చాల పొరపాటు. జైళ్ళకు వెళ్ళినవారివి లెక్క వ్రాసేటప్పుడు రెండు వేల మంది పేర్లు వ్రాస్తే సరిపోతుంది అనుకుంటున్నారు. ఆ వేళ మీ అందరి పేర్లు రావు. జైళ్ళకు వెళ్ళ వద్దు అంటే వెళ్ళకుండా ఉండేవారేమో. కాని వార్లు ఎప్పుడూ కూడా పుస్త

త్రాలలో తమ పేర్లు పడతాయని వెళ్ళలేదు. వారంతా మహావీరులుగా, వీరాధి వీరులుగా, స్వాతంత్ర్య యోధులుగా చనిపోయారు. రెండు వేల ఏంతో ఎక్కువ పేర్లు తీసుకోమనే చరిత్రకారుల దృక్పథం చాల తప్పు అని, చరిత్రలో పాల్గొన్న వారు లేకపోతే ఎంత పెద్ద చరిత్రకారుడైనా కన్స్ర్వేటివ్ భావం ఉంటుంది కాని ఉన్నతమైన భావం రాదు. కాబట్టి అందులో మార్పు తేవాలని కోరుతు న్నాను ఉమన్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఉంది. స్త్రీని ఎందుకు వేయలేదు అంటే అటువంటిది ఎక్కడా లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జి. ఓ. లను వారే మరచిపోతున్నారేమో నాకు తెలియదు 61 వ సంవత్సరంలో ఒక జి.ఓ. ఇష్యూ చేశారు. ఇట్లా ఉంది అందులో:

'Appointment of Women Welfare Officer :- No candidate other than a woman shall be eligible for the appointment to this Class.'

సమయం వచ్చినప్పుడు రికార్డు అంతా ఇస్తాను. స్త్రీని డైరెక్టరుగా వేయక పోవటం చాల అన్యాయం, అసలు స్త్రీయే స్త్రీ హృదయం లేకుండా వ్యవహ రించిందనుకుంటే పురుషుని అక్కడ పెట్టితే - ఇక పురుషుల వెల్ఫేర్ అని పెట్టు కుంటే సరిపోతుంది. టెంపొరరీ అయినా. ఏమైనా స్త్రీని పెట్టడం చాలా అవస రం అక్కడ ఉన్న కాడర్ చాల నిరుత్సాహపడుతున్నారు. ఉమన్ వెల్ఫేర్ వర్కు చేయడం - గ్రామ సేవికల పనిచేయడం చాల కష్టమని గ్రహించాలి. వారిని హాస్పిటల్లో తేలికగా నవ్వులపాలు చూచి, అట్లా మాట్లాడితే - కష్టపడి చదువుకొని సేవ చేద్దామని ఆ అమ్మాయి గ్రామానికి వెడితే ఎంకరేజ్ మెంట్ ఇవ్వవలసింది పోయి - కావలసిన ప్రొటెక్షన్ డిపార్టుమెంటు ఇవ్వలేదు. పురు షులు పై అధికారులుగా ఉంటే అటువంటి ప్రొటెక్షన్ ఎన్నడూ జరగదు కాబట్టి ఇన్ని ఇబ్బందులు పడ్డా కూడా పురుషులకే ఇవ్వడం కరెక్టు కాదని నేను ఘంటా పథంగా చెప్పగలను. హరిజన సంక్షేమం గురించి జయప్రకాష్ నారాయణ్ గారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. అందులో గ్రామీణ వెనుకబడిన తరగతులకు ఇంతవరకు చేసిన మొత్తం ప్రయోజనంలో విసరంత ప్రయోజనం జరగలేదు, ఒకవేళ జరిగి ఉంటే ఉన్నత వర్గాలు ఉపయోగ పెట్టుకొన్నాని తప్ప వారికి యోగ్యులకు రిలీఫ్ రాలేదని చెప్పారు. జయప్రకాష్ నారాయణ్ కమిటీ గ్రామ సీమలలో ఆర్థికంగా బలహీనపడిన వర్గాల గురించి ఏమి చెప్పింది గ్రామ సీమలలో ఆర్థికంగా బలహీన వర్గాలుగా వున్న వారు నానాటికి అట్లాగే పోతున్నారు. ఎన్నో స్కీములు పెట్టినా

ఇతరవర్గాలుబలపడినట్లుగా బలహీనవర్గాలకు లాభం కలుగలేదు. బలపడిన వర్గాలకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మధ్య వున్న అగాధం ఇదివరకు కంటె ఏమాత్రం కూడ తగ్గలేదు అని చెప్పారు గ్రామరాజ్య విషయంలో కూడ జయప్రకాష్ నారాయణ్ గారు చెప్పారు. ఈవేళ గ్రామసీమలలో పంచాయతీ రాజ్యంలో హరిజనులను కలిపినందువల్ల వారి స్వార్థానికి, పెత్తందారీతనానికి, ముఠాలకు ఉపయోగపడుతున్నది కాని యాక్చువల్ గా వారికి వెళ్ళడం లేదు. ఎద్దులు, దున్నపోతులు, పందులు కొనుక్కోడానికి వృత్తులకు సంబంధించిన డబ్బు ఇస్తున్నాము అంటున్నారు ఇది పెద్దలు సంతకాలు చేయించుకొని తాము మింగడం తప్ప 5 పర్సంటు కంటె క్రిందివారికి ఇచ్చినది లేదు. హరిజనులకు భూములు ఇవ్వలేము అంటున్నారు. ఇండ్ల స్థలాలు — కష్టం అంటున్నారు కంట్రాక్టరులు సరిగా కట్టలేదు కనుక శిక్ష హరిజనులమీద వేస్తున్నారు, ఇంతకంటె అన్యాయం ఉందా. వారికి సరాసరి ఇచ్చారా, ఇచ్చిన డబ్బు సమయానికి ఇచ్చారా ? కావలసిన సామానులు ఇచ్చారా ? ఏమీ ఇవ్వకుండా ఇళ్లు కట్టుకోలేదని డిఫాల్టు అంటె న్యాయం కాదు హరిజనులకు ఇళ్లు ఇవ్వాలి కాబట్టి వారి డబ్బు కంటె ఎక్కువ కాదు అని. అయితే, కాజేయుని నేను చెప్పను అది తప్పు అని చెబుతున్నాను. కాని అలాట్ అయిన మొత్తం చాల తక్కువ. వారిలో వారికే తధిణామం. పశ్చాత్తాపం వస్తుంది. హరిజనులతో పాటు గిరిజనులు ఉన్నారు వారి విషయం అసలు పట్టించుకోవడం లేదు, ఎన్నో కమిటీలున్నాయి, తాత్కాలికంగా చేస్తున్నాము అంటున్నారు. ముఠాదారీ పద్ధతి తీసేశాము అంటున్నాము గాని ఆ పంచాయతీ పెత్తనం ముఠాదారుకే అప్పజెప్పాము. ఇదివరకు ఉండే ముఠాదారు పోయి ఈవేళ మఠాధిపతిగా నెత్తిన కూర్చున్నాడు సోషల్ స్ట్రక్చరులో మార్పు రానిదే ప్రయోజనం లేదు హరిజనుల హాస్టల్సులో డబ్బు ఎక్కువచేయడానికి ప్రయత్నం చేయకపోతే ప్రయోజనం లేదు. హరిజనులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటె తక్కువ డబ్బు ఉందంటున్నారు ఇండ్ల స్థలం లేకపోతే చనిపోయినప్పుడు తగలేయడానికి స్థలం ఇస్తారా ? హరిజనులు చనిపోతే శవాలు తీసుకుపోవడానికి — పెద్ద రైతులు స్వాధీనం చేసుకుంటె కదిలించడానికి ప్రభుత్వానికి చేతకాకుండా ఉంది. వారు రోడ్డు ప్రక్కన పూడ్చిపెట్టుకునే దురదృష్టకర పరిస్థితికి వచ్చారు. ఏ దేశంలో జరగవలసిన పనేనా ఇది ? ఇది హృదయవిదారకమైన పరిస్థితి. పైన అంతంత అనుభవిస్తాము. మూడు, నాలుగు పల్లెలకు పోతే ఊరి మొత్తానికి ఎలక్ట్రిసిటీ లైట్లు ఉంటాయి కాని వారికి మాత్రం వుండవు. వారు బజార్లలో బహిరంగంగా తిరగడానికి వీలులేదు గాంధీగారు చనిపోయారు

కాని అస్పృశ్యత నివారణ అయిందా ? మెరమెచ్చుల కోసం నివారణ అయినట్లు చెబుతున్నాము. లోపల క్రూరంగా చేస్తున్నాము. వారు బానిసలుగా బాధపడుతున్నారు. ఆ స్థితిలోంచి బయటకు రావడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను ఒకటి రెండు విషయాలతో మీతో ఏకీభవించడం లేదు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నవారి చరిత్ర వ్రాయాలి, వారు వీరులు, ధీరులు అని చెప్పారు. మీరు చెప్పినట్లుగా వారు ఆ రోజుల్లో త్యాగాలు చేసినప్పటికీ, వీరు చరిత్ర వ్రాస్తారని, వ్రాయాలని ఉద్దేశంతో వారు పోలేరు. వారు ఏమి ఘనకార్యాలు చేసారో నాకు తెలియడం లేదు. వారి చరిత్ర వ్రాసేటప్పుడువారిని సంప్రదించకుండా,వారికి తెలియకుండావ్రాస్తే బాగుంటుందని నేననుకుంటున్నాను రెండవది, వారు గొప్పవారు, త్యాగాలు చేశారు, ప్రాణాలు అర్పించారు. బాగానే ఉంది I feel that everybody born in this country owes a duty to this country. మన ధర్మం మనం నెరవేరుస్తున్నామంటె గొప్ప ఘనకార్యం చేశామనుకోవడం పొరపాటని నా అభిప్రాయం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : వారు దేశసేవ చేయకపోతే యీనాడు ఇది వచ్చేదే కాదు వారు ఎంత చేశారనేది వేరు. వారెవ్వరూ కూడ తమ పేర్లు చరిత్రలో ఉంటాయని పోలేదు. కాని మన బాధ్యత ఏమంటె – మనం వారి పేర్లు కూడ వేయకపోతే చరిత్రకు అన్యాయం చేసినవారం అవుతాము.

మిస్టర్ స్పీకర్ · చరిత్ర వ్రాయడానికి పూనుకున్నవారు వ్రాస్తారు. ఉదాహరణకు మీరే త్యాగం చేశారనుకోండి, మిమ్మలినే ఏమి చేశారు, ఏమిటి అని సంప్రదించి వ్రాయడం బాగాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య 1980 వ సంవత్సరంలో 6 వేలమంది జైళ్ళకు వెళ్ళారని లెక్క వేసుకున్నాము. తక్కిన ఉద్యమాలు ఉన్నాయి. 15-20 వేలమంది వెళ్ళారు. పేర్లు ఎక్కువ అయినాయి కాబట్టి అడుగువారిని కొట్టేయమనడం న్యాయం కాదు.

శ్రీ పి. వెంకటరావు (చెయ్యేరు) : అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారి పద్దును బలపరుస్తూ వారి దృష్టికి మీ ద్వారా రెండు మూడు ముఖ్యమైన అంశాలను తేదలచుకున్నాను. గత పదెనిమిది సంవత్సరాలలోను చూసినట్లయితే మన బడ్జెటు అంచనాలను చూస్తే gradual గా రమారమి $2\frac{1}{2}$ కోట్ల

వరకు నిరుటి సంవత్సరం పెరుగుతూనే వచ్చింది అదయినా మాత్రం వారి యొక్క సంక్షేమానికి సరిపోతుందా అనే సంశయం వేయకపోలేదు గ్రామాలలో హరిజనవాడలు, గొందె ప్రాంతాలు, అక్కడ ఉండే గిరిజన ప్రాంతాలు, కోయి గూడాలు పోయి చూసినప్పుడు వారిలో అభివృద్ధి మనం అనుకున్నంతగా కనిపించటం లేదు. మనం ఇస్తూ వచ్చినటువంటి ధనం ప్రభుత్వానికి ధనాభావంవల్లనైతే నేం మనం ఇచ్చిన ధనం పూర్తిగా వ్యయం జరుగుతోందా లేదా అనే సంశయం కలుగకపోవడం లేదు. ఏదయినప్పటికీ మంత్రిగారి దృష్టికి రెండు మూడు విషయాలు తీసుకురాదలచుకున్నాను హరిజన బాలుర విద్య కోసం ఖర్చుపెడుతున్న సొమ్ము direct గా ముడుతోందా లేదా అనే అనుమానం లేకపోలేదు మిత్రులు మాట్లాడుతూ కాలాతీతం అవుతోంది సక్రమమైన టైములో చేరడం లేదని చెప్పారు. సక్రమంగా జరగకపోవడానికి కారణం ప్రభుత్వానిదా లేకుంటే హాస్టల్సు నిర్వహించే వారిదా అని నాకు కొంచెం సంశయం కొన్ని కొన్ని విషయాలు చూసినందువల్ల కలుగకపోలేదు హాస్టల్సు రెండు రకాలుగా ఉన్నాయి ప్రభుత్వంవారి మేనేజిమెంటుతో నిర్వహిస్తున్నవి ప్రయివేటు మేనేజిమెంటులో ఉన్నవి. ప్రయివేటు మేనేజిమెంటులో నడత సరిగా లేకపోవడం వల్లను, సకాలంలో finish చేయవలసిన కార్యక్రమాలు పూర్తిచేయకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని నేను భావిస్తున్నాను హాస్టల్సు విషయంలో మనం ఖర్చుపెట్టే ప్రతి పైసా బాలురకు ఏ విధముగా యిస్తే ముడుతుందనే వివక్షతతో ప్రభుత్వం పరిశీలించి ఆ విధముగా అందజేస్తే బాగుంటుందని నా సలహా. మధ్యాహ్న భోజనానికి 16 పైసలు ఇచ్చేవారము 25 కి పెంచినామని చెప్పారు సంతోషం. కాని పెరిగిన ధరల దృష్ట్యా 25 పైసలు కూడా భోజనం పెట్టడానికి ఏ మాత్రం సరిపోదు. ప్రతి మానవునికి అనుకొనడానికి ఆక్షేపణ లేదు ఈ విషయంలో కొంచెం అభివృద్ధిపరచి బిడ్డలకు కడుపునిండా ఆహారం పెట్టించవలసినదిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇండ్ల స్థలాలు చాలా పెద్ద ప్రాబ్లెమ్. అధ్యక్షా, డెల్టా ప్రాంతంలోవిది ప్రత్యేక సమస్య నా నియోజకవర్గం చెయ్యేరులో 12 సంవత్సరాల నుంచి ఒక కేసు పెండింగులో ఉంది కమాని ఉభయ గోదావరి మధ్యంగా ఉంది. రమారమి 500 కుటుంబాల ఇండ్లు గోదావరిలో కొట్టుకుపోయాయి. [illegible] [illegible] ప్రభుత్వం అంకలు ఇచ్చినారు – ధర్మిలా గోదావరి మధ్య నివేశన స్థలాలు [illegible] వీలులేదని జి. ఓ. పుట్టిన తరువాత డెల్టా ప్రాంతానికి ఈ నాటి వరకు భూమి చిక్కలేదు. కారణం ఏమిటంటే అక్కడ ఉండే భూములు ఎక్కువ సారవంతమైనవి. ఒక్కొక్క ఎకరం రమారమి 8 వేలు, 9 వేలు, 10

వేలు కిమ్మత్తు కలిగి ఉంది. ఆ కారణంచేత భూములు ఇవ్వడం అంటే కేటాయించిన సొమ్ములో ఒక గ్రామంలో 500 ఇండ్లకి జిల్లాకిచ్చిన allotment సరిపోయేలా లేదు. రాష్ట్రంలో ఇచ్చినది సమానంగా పంచినట్లు కనిపిస్తోంది. కొండ ప్రాంతాలలో గరువు భూములు చాలా చవుకగా భూమి దొరుకుతుంది. కాని డెల్టా ప్రాంతంలో భూమి ఎక్కువ ధర అవడం వల్ల, density of population కోనసీమ, అమలాపురం, సెంట్రల్ డెల్టాలో అంత density ఇంక ఎక్కడా లేదు అటువంటి చోట్ల హరిజనులు ఇంచుమించుగా 40% వరకు హరిజనులున్న గ్రామాలున్నాయి. అక్కడవారికి ఇదివరకుండే పేటలలో చాలినంత స్థలాలు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. అది దృష్టిలో పెట్టుకొని డెల్టా ప్రాంతాలకైనా అదనపు కోటా ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. వికలాంగులకు ఏర్పాటుచేసినటువంటి గృహాలను గురించి రెండుచోట్ల హైద్రాబాద్, విజయవాడలో ఏర్పాటు చేసినట్లుగా మనకు మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటులో ఉంది. అక్కడ ఏ మూలనో శ్రీకాకుళం మూలనుంచి హైద్రాబాద్, విజయవాడ తీసుకువచ్చి అప్పచెప్పే పరిస్థితులలో చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి జిల్లాకు కనీసం వచ్చే ప్రణాళికలోనైనా అటువంటి ఒక్కొక్క గృహం ఉండే లాగ ఏర్పాటుచేసి సహాయం తప్పకుండా అందచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భిక్షుకులను చూస్తే మన రాష్ట్రంలో ఎక్కువ మంది భిక్షుకులుగా కనిపించేవారు మదరాసువారు, ఒరిస్సావారు అయివున్నారు. అక్కడ ప్రభుత్వం ఏదయినా ban చేసినదేమో తెలియదు. చాలినంత ధర్మదాతలు లేరేమో తెలియదు. గోదావరి మండలంలో ధర్మ మనస్తత్వం ఉన్నవారు భిక్షుకులను పోషించడం చేతకాక ఏదో భిక్షం వేయడం దానికి అలవాటుపడి వస్తున్నారేమో చెప్పలేను. కాని భిక్షుకులుగా కనిపించేవారు చాలవరకు మదరాసువారు, ఒరిస్సావారు ఉన్నారు మనవారు కూడా లేకపోలేదు. మన రాష్ట్రంలో భిక్షాటనగురించి పూర్తిగా జంట నగరాలలో ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకోవడం కాదు. రాష్ట్రం అంతటా కూడా మనం భిక్షాటన చేసేవారికి ఏదో ఏర్పాటుచేసి వారిని తగ్గించడం, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారిని అరికట్టవలసినదిగా ప్రభుత్వానికి మీ ద్వారా మనవిచేసుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): అధ్యక్షా, ఈ సోషల్ వెల్ఫేర్ డిమాండు సందర్భంగా కొంతమంది కాంగ్రెసు సభ్యులు ప్రకటించిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అదేమిటంటే సోషల్ వెల్ఫేర్ జిల్లా పరిషత్తులకు, జిల్లా సమితులకు అప్పగించినందువల్ల ప్రభుత్వం చేయదలచుకున్న సహాయం సక్ర

మంగా అమలుకాలేదని పలువురు చెబుతున్నది వాస్తవమైన విషయం గౌరవ మంత్రిగారు రిపోర్టు రప్పించినట్లయితే సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ జిల్లా పరిషత్తులకు ఇచ్చిన allotments ఇంతవరకు ముట్టుకోకుండా distribute చేయకుండా స్కాలర్ షిప్పుకి సంబంధించినంతవరకు ఎన్ని జిల్లాలున్నవి అనేది మంత్రిగారు సమాధానంలో చెబితే చాలా సభ్యులకు అది కాస్త మార్గదర్శంగా ఉండగలదని అభిప్రాయపడుతున్నాను. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ మాత్రం welfare duty ని జిల్లా పరిషత్తుల నుంచి, పంచాయతీ సమితుల నుంచి ఎంత త్వరగా తెప్పించినట్లయితే అంత త్వరగా ప్రభుత్వం చేస్తున్న ఏ కొద్దిపనిఅయినా ప్రజలు నాకు ఈ ఉపకారం ప్రభుత్వం చేసినదని గుర్తించడానికి అవకాశం ఉంటుంది కాని లేకుంటే ఇదివరకు చేసిన దానికి కూడా విలువ లేకుండా పోతుంది సర్వ విధాలా దుర్వినియోగం అవడం, సక్రమంగా వ్యవహారం జరగక పోవడం, స్కాలర్ షిప్పు renewals మార్చి ఆఖరు అయిపోతున్నది నాకు తెలిసినంత వరకు ఆరేడు జిల్లాలలో renewals ఇంతవరకు జరగడం లేదు Renewals జరగనందువల్ల ఆ జిల్లాలో allotments కుర్రవాళ్ల గతి ఏమవుతుందో తెలియదు. పరీక్షలు దగ్గరకు వస్తున్నవి. బోర్డింగు హాస్టల్సులో ఉన్న పిల్లవాళ్ళు గ్రాంట్ వస్తుందా, స్కాలర్ షిప్పు వస్తుందా అనే ఆందోళనలో పడి ఉండవలసిన పరిస్థితి ప్రతిబంధకంగా ఉండగలదని మాత్రం మనవిచేస్తున్నాను. నేను మాట్లాడవలసిన విషయాలు ముఖ్యంగా other backward classes సమస్యమీద ఏదో మాట్లాడినారు సమాజంలో ఒక విధమైన అపోహ ఏర్పడింది. పేదవారు ఒక backward classes లోనే ఉన్నారా లేక మిగతావారికి న్యాయం జరుగకూడదా, ఇదేమిటి అన్యాయం, backward classes అనడంతోటే ఎంత గొప్పవారైనా, ఆస్థిపాస్తులున్నా వారికే ఉద్యోగాలు ఇచ్చేయాలా స్కాలర్ షిప్పు ఇచ్చేయాలా అనే ఒక అపోహ అధికారంలో ఉన్న పెద్దలయొక్క ఉపన్యాసముల ప్రచారంవల్ల ఎక్కువగా ఈనాడు వ్యాపించి ఉన్నది. వాస్తవాన్ని కప్పిపుచ్చడానికి కావాలని మధ్యపెట్టి ప్రచారం చేస్తున్నారని చెప్పకతప్పదు. ఎందువల్లనంటే వాస్తవం వేరు. అగ్రజాతి వర్ణస్థులలో పేదవారికి సహాయం చేయకూడదని backward classes ఎవరైనా చెప్పారా అంటే చెప్పలేదు జరగడం లేదా అంటే జరుగుతున్నది. జరిగింది జరగలేదని భ్రమ కల్పించే ఉపన్యాసాలు చేయడం, వాస్తవాన్ని కప్పిపుచ్చడం, అది చాలదంటే సబబుగా ఉంటుంది. కాని ఈనాడు తమరు పరిశీలించితే బడ్జెట్ ఎస్టిమేట్సు 192 వ. పేజీలో తమరు పరిశీలించినట్లయితే గత మూడు సంవత్సరాల నుంచి 1963-64 లో ఎడ్యుకేషన్

డిపార్టుమెంటు వారు స్కాలర్‌షిప్పు క్రింద రూ. 18,78,172 లు ఖర్చుపెట్టి ఉన్నారు. 1964-65 లో రూ. 84,47,800 లు ఖర్చుపెట్టినారు. స్కాలర్‌షిప్పు 18 లక్షల నుంచి 84 కి వచ్చేసరికి 84 లక్షలు పెరిగింది. 65-66 కి తమరు పరిశీలించినట్లయితే ఇప్పుడు allotment రు. 89,88,000 లు. ఇది Director of Public Instruction కు సంబంధించిన allotment. ప్రత్యేకంగా backward classes కు కాని, హరిజనులకు కాని, గిరిజనులకు కాని ఇందులో దమ్మిడీ ఇచ్చే విధానం లేదని తమకు స్పష్టంగా తెలుసుననే నా విశ్వాసం. Backward classes కు ఈ డబ్బులో రాదా అంటే Social Welfare Department హరిజనులకు, గిరిజనులకు, backward classes కోసం ఉన్నది కాబట్టి హరిజన, గిరిజన, backward classes కు సంబంధం లేనివారి గురించి చూడవలసిన బాధ్యత ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ వారికి ఉన్నది కాబట్టి ఈ డబ్బు వారికే కేటాయించి వారికే బట్వాడా చేస్తున్నామన్నారు. దీనికి backward classes కాని, scheduled castes కాని, scheduled tribes కాని ఎవరూ objection చెప్పడం లేదు. ఎంత ఎక్కువ చేసినా సంతోషిస్తున్నారే కాని ఇంత ఎక్కువ ఎందుకు చేసారని అడగడం లేదు. అగ్రవర్ణస్థుల్లో పేదవారికి సహాయం జరుగలేదనే అపోహ ఉన్నది కాబట్టే ఇది తమ దృష్టికి తెస్తున్నాను. అటువంటి అభిప్రాయం ఆధారరహితమైనది, అర్థం లేనిదని చెబుతున్నాను వాస్తవానికి సమాజంలో ఎవరు ఏ తరగతికి చెందినప్పటికి ప్రతిభ కలిగిన పేదవారిని పోషించుకోలేకపోతే సమాజమే నష్టపోతుంది; అది అందరికి వచ్చే నష్టం. ఏ వర్గంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా ప్రతిభ గలిగిన పేదవారుంటె వారిని పోషించుకోవలసిన బాధ్యత సమాజానికి ఉన్నది. అందులో సందేహం లేదు. వివాదం కాని, అభిప్రాయ భేదాలు కాని, వాదోపవాదాలు కాని అక్కడ ఉంటె సాంఘికంగా వెనుకబడిన పేదవారిని ఆర్థికంగా వెనుకబడిన తనమే పేదతనమని నిర్వచనమిచ్చి, తరతరాల నుంచి సంస్కృతి, నాగరికత, విద్య, విజ్ఞానం కలిగిన పేద కుటుంబానికి చెందిన కుర్రవానితో వంశపారంపర్యంగా విద్యాగంధం లేని సాంఘికంగా వెనుకబడిన పేద కుర్రవానిని merit మీద పోటీపడు నీవు అని, merit చూపిస్తేనే ఏమైనా నీకు ఉంటుంది. ఇద్దరు మాకు సమానమే, ఎవరికి merit ఉంటె వారికి సహాయం చేస్తాము, మిగతా వారికి సంబంధం లేదని చెప్పడం సరియైనది కాదు. తరతరాలుగా విద్యాగంధం లేని సంఘంగా వెనుకబడిన పేద కుటుంబంలో పుట్టడమే మహాపాపం అంటె నేను సమాధానం చెప్పలేను. అటువంటి కుటుంబాల్లో పుట్టిన వానికి తరతరాలు సంస్కృతి కలిగి విద్యా

గంధం కలిగిన పేద కుటుంబంలోని వానికి ఇద్దరు మాకు సమానమే ఎవరు ప్రతిభ చూపిస్తే వారికే సహాయం చేస్తామని చెప్పడం మనం ప్రకటించుకున్న పంచమహాపాతకాలని నేను అనను, పంచవర్ష ప్రణాళికలో చూపినటువంటి పాలసీ స్టేటుమెంట్లులను ఈనాడు కావాలని కాలదన్ని దానిని అతిక్రమించడం తప్ప మరొకటి లేదని మనవిచేస్తున్నాను తమరు పరిశీలిస్తే రెండవ ప్లాన్‌లో review of progress గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి ఉన్నది అందులో 596 వ పేజి 2 వ పేరాలో స్పష్టంగా చెప్పి ఉన్నారు—

"Apart from Harijans and ex-criminal tribes, there are other backward classes who are backward and are in need of help."

ఇది రెండవ పంచవర్ష ప్రణాళిక రివ్యూ 596 పేజీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన విషయం. ఇండియా గవర్నమెంటు ప్రకటించిన మూడవ ప్రణాళిక పాలసీ స్టేటుమెంటు 700 పేజీలో ఇట్లా స్పష్టంగా వ్రాశారు—

"The programmes for bringing the scheduled tribes and scheduled castes and other backward classes to the level of the rest of the community are among the most significant undertaken during the first and second plans."

ఇండియా గవర్నమెంటు మూడవ ప్రణాళిక పాలసీ స్టేటుమెంటులో స్పష్టంగా వ్రాసి ఉన్నది. ఇండియా గవర్నమెంటు ప్రకటించిన మూడవ ప్రణాళికలోని మరొక భాగం పరిశీలిస్తే 123 వ పేజీలో—

"The plan contains additional provisions in the interests of particular sections of the community notably scheduled tribes and scheduled castes and other backward classes."

అని ఉంది. మూడవ ప్రణాళిక ఇంకా పూర్తి కాలేదు. మధ్యలోనే కత్తిరింపులు జరుగుతున్నాయి. తమరు పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన మూడవ ప్లానులో welfare of scheduled castes, vimukthajatis and other backward classes అనే శీర్షిక క్రింద "The Constitution of Free India imposes an obligation on the State to take special measures to ensure that the economic and social conditions of the backwadrd classes of the population be raised

to the level of the rest of the people. Apart from the scheduled tribes dealt with within a separate chapter, scheduled castes, vimuktajatis or denotified tribes and other socially, economically and educationally backward classes only under the description of backward classes, special measures of protection and assistance should be undertaken for the uplift of these classes over and above the general programmes of economic and social development.'' అనివ్రాయబడింది. Descuption కూడా స్పష్టంగాను నవిచేసిఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడవ ప్రణాళికలో చెప్పిన చరిత్ర అది. జరుగుతున్న చరిత్ర దానికి భిన్నం. మూడవ ప్రణాళిక mid-term appraisal review పరిశీలిస్తే అందులో స్పష్టంగా ఒప్పుకునే ఉన్నారు. 159 పేజీలో "The education of young and backward people is of vital importance. Unless they are provided with facilities like scholarships and boarding grants, etc. the poor scheduled castes and backward classes students cannot prosecute their studies. Even at the state of Social Welfare Advisory Committee meeting held on 12-10-1963, all the members were unanimous in favour of the provisions of additional funds for the education of scheduled castes and other backward classes.'' అని ఉంది. ఇది స్పష్టంగా మూడవ ప్రణాళిక mid-term review లో వ్రాసిన విషయం. ఈ చరిత్ర దృష్టిలో పెట్టుకుంటే మన ప్రభుత్వం జారీచేసిన జి. ఓ. 301 ఏ విధంగా తాము వ్రాసి, ప్రకటించుకొని శాసనసభలలో ఆమోదం పొందిన మూడవ ప్రణాళిక ప్రోగ్రామ్సుకు ఏ విధంగా వ్యతిరేకంగా ఉంటున్నది తెలుస్తుంది. స్వతంత్ర పార్టీ వారికి ప్లాన్‌మీద విశ్వాసం లేదుకదా అంటె అది వేరే విషయం ప్లాన్‌మీద విశ్వాసం ఉన్నవారు చేస్తున్న పని ఏమిటి అని నా మనవి, స్వతంత్ర పార్టీవారికి ప్లాన్‌మీద విశ్వాసం లేదుకదా అంటె ప్లాన్ మాత్రం వేరు, సిద్ధాంతం వేరు. ప్లాన్ పేరుతో చేస్తున్న పరిపాలనా విధానాన్ని [illegible]న్నది, ప్లాన్ అనేది ప్రతి కుటుంబానికి ఉంటుంది. ప్రతి వ్యక్తికి ప్లాన్ [illegible] ఆలోచన ఉంటుంది. ఆలోచన లేకుండా ఎవరూ ఉండలేరు ప్లాన్ అనే పేరుతో [illegible]చేసే పద్ధతి వేరు. ప్లాన్‌లో విశ్వాసం ఉన్న కాంగ్రెసు అధికార [illegible] తాము ప్రమాణపూర్తిగా చేసుకున్న పంచ వర్ష ప్రణాళికలను శాసనసభలు ఆమోదించిన తరువాత జి. ఓ. 301 issue

చేయడానికి నైతికంగా ప్రభుత్వం ఏ విధమైన సమాధానం చెప్పగలదని నా మనవి స్థూలంగా చెప్పడానికి చేతులు ఎత్తేవారున్నారు కాబట్టి పరవాలేదు. right is right అనే పద్ధతిగా చలామణి అవుతున్నదే గాని డెమోక్రసీలో దీనికి సమాధానం చెప్పడానికి నైతికంగా ఏమీ ఆస్కారం లేదు. జి. ఓ. 301 ఫిబ్రవరి 3, 1964 న issue అయినది. 1-4-1964 నుంచి other backward classes జాబితాలను రద్దుచేస్తున్నామన్నారు. ఎందుకంటె other backward classes అనే కాని backward classes అని లేదు అని మంత్రిగారి ఉపన్యాసంలో economic backward classes అనేవి మధ్యలో వచ్చాయి మధ్యలో వచ్చిన జి. ఓ. ను బట్టి ఉపన్యాసముల ధోరణి మారుతుంది ఆర్థిక ప్రాతిపదికపై సమాజాన్ని analyse చేసుకున్నప్పుడు haves, have-nots అని సమాజం రెండు భాగాలుగానే ఉంటుంది. మధ్య మరొక పేరుకు అవకాశం లేదు రాజ్యాంగం వ్రాసిన పెద్దలు కాని, అధికార పక్షంలోని కాంగ్రెస్ సభ్యులు కాని అంటరానితనమనేది పోవాలని అందరు అంటున్నప్పటికి ఇంకా ఉన్నదని ఒప్పుకుంటూనే ఉన్నారు. ఉన్నది లేదని చెప్పడం, స్థూలంగా ఉన్నదని చెప్పుకోవడానికి హక్కు లేదని ఉన్నది చెప్పకుండానే ఉండే పద్ధతి ఆచరణలో చూపించే పద్ధతులు నానాడు సాగిపోతున్నాయి జి. ఓ. 301 లో ఒక విషయం దృష్టికి తెస్తున్నాను—

Under Art 340 of the Constitntion, the Government of India contributed a Backward Classes Commission. ఒక కారణం ఇందులో వ్రాశారు తాము ప్రముఖ న్యాయవేత్తలు కాబట్టి రాజ్యాంగ వ్యవహారాలు క్షుణ్ణంగా చదివే ఉన్నారు ఈ chapter మరల చదివితే నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు రాజ్యాంగంలోని ఈ chapter చదివితే criteria అనేది doubtful గా మిగిలిందా అనేది నా ప్రశ్న రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారంలో ఉన్నవారు కల్పిస్తున్నారు The President may by order appoint a Commission consisting of such persons as he thinks fit to investigate the conditions of socially and educationally backward classes Special గా ఇందులో definition అనేది ఇచ్చి ఒక criteria అనేది చూపించి, సాంఘికము, విద్యా విషయకముగా వెనుకబడ్డ తరగతులయొక్క ఆర్థిక పరిస్థితి పరిశీలించడానికి ప్రెసిడెంటుగారు ఒక కమిషను ఏర్పాటు చేయాలని వ్రాసిన వ్రాత దానికి criteria పరిశీలించండి అనే వాదన కల్పించడానికి - ఇందులో ఎక్కడా కూడ terms of reference స్పష్టముగా వున్నవి అధ్యక్షా, Within the

territory of India and the difficulties under which they labour and to make recommendations ఏమి చేయాలో కూడా Act. 340 లో స్పష్టపరచబడి ఉంది. ఇప్పుడు క్రొత్తది కృత్రిమముగా add చేసి తగాదా కల్పించాలనే చేసిన కృత్రిమ ప్రయత్నం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. "To make recommendations as to the steps that should be taken by the Union or any State to remove such difficulties and to improve their condition and as to the grants that should be made for the purpose by the Union or any Stute and the conditions subject to which such grants should be made, and the order appointing such Commission shall define the procedure to be followed by the Commission."

కమిషన్ ఏమీ చేయాల్సినేది 1, 2, 8 గా స్పష్టముగా ఆ Article లోనే వ్రాసివున్నారు. అక్కడ వ్రాసివుంటే కూడా క్రొత్తగా criteria పరిశీలించి సిఫార్సు చేయండి అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంటుగారి ఆర్డరులో ఒక క్రొత్త reference కల్పడము ఇది ఆ article లో చెప్పిన, రాజ్యాంగ చట్టములో చెప్పిన ధర్మాలకు గాని, నీతికి గాని ఏ విధముగా సరిపోలేదు. Social and educational backward classes అని స్పష్టముగా చెప్పి ఉన్నప్పుడు అది కాదు ఇది economic backward classes అని చెప్పడం, రాజ్యాంగ చట్టాన్ని ఉల్లంఘించడం పంచవర్ష ప్రణాళికలలో తాము వ్రాసి ప్రకటించుకొని పదే పదే ప్రమాణాలు చేసుకొన్న ప్రణాళికలను కూడా దిగనాడడము తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. ఇందులో 846 ఆర్టికల్ పరిశీలించాలి అధ్యక్షా. ఆర్టికల్ 804 (2) మనవిచేస్తాను. (2) A Commission so appointed shall investigate the matters referred to them and present to the President a report setting out the facts as found by them and making such recommendations as they think proper." అనేది వారు ఒక రిపోర్టు వ్రాయమన్నారు. 348 ఆర్టికల్ చాల ముఖ్యము. The President 340 (3) The President shall cause a copy of the report so presented together with a memorandum explaining the action taken thereon to be laid before each House of Parliament. దానిమీద ప్రెసిడెంటుగారిచ్చిన [illegible], అది article 348 క్లాజు (8) అనుసరించి ప్రెసి

డెంటుగారు issue చేసిన మెమోరాండం పేజీ 11 లో backwardness అనే పేరు క్రింద స్పష్టముగా మనవిచేసినది ఏమంటే "The State Governments have been requested to continue to render every possible assistance and to give all reasonable facilities to the people who are included in their existing lists." అది పార్లమెంటులో approve చేయబడిన మెమోరాండం Existing lists mention కావాలి. ఆ existing list లో ఉన్న వారికి ఏ యే సౌకర్యాలు ఇస్తున్నారో అవి continue చేయాలనేది ఇది ప్రెసిడెంటుగారి ఆర్డరు. ఇది పార్లమెంట్ ఉభయ సభలలోను ఆమోదించిన చరిత్ర. ఈ విధముగా ఉంటే ఈ నాడు ఈ జి ఓ లో స్పష్టముగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమి వ్రాస్తున్నది అంటే "The Government of India have decided not to draw up any all-India lists of backward classes." అని మన జి ఓ లో mention చేయబడి ఉంది. Article 338 (3) తమరు పరిశీలిస్తే, రాజ్యాంగ చట్టాన్ని ఇది తృణీకరించడం, ఉల్లంఘించడం తప్ప మరొకటి కాదు. 338 (3)లో "In this article, references to the Scheduled Castes and Scheduled Tribes shall be construed as including references to such other backward classes as the President may, on receipt of the report of a Commission appointed under clause (1) of article 340, by order specify and also to the Anglo-Indian community. There shall be a Special Officer for the Scheduled Castes and Scheduled Tribes to be appointed by the President. There is a Special Officer as per Article 338 (1) ఆర్టికల్ 338 (3) ఏమి చెప్పుతున్నదంటే 341 ప్రకారంగా appoint అయిన కమిషన్ ఆర్టికల్ 342 ప్రకారంగా ఇచ్చిన రికమెండేషన్స్‌మీద, ప్రెసిడెంటుగారి ఆర్డరుపైన backward class list publish చేయాలి దానిలో ఉన్న ప్రజలందరు ఈ కమిషనర్ protection క్రింద పెట్టాలని వ్రాసిన ఆర్టికల్. దీనికి ఈరోజు వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా "మేము లిస్టు తయారుచేయము" అన్నది. కాబట్టి మాక economic criteria adopt చేస్తున్నది. అందువల్ల ఉన్న వారిని ఉద్వాసన చేశాము. త్రిశంకు స్వర్గానికి పంపించాము అని ఇప్పుడు వారు చెప్పడం రాజ్యాంగచట్టాన్ని ఏ రూపముగా ఆలోచించినప్పటికి ఇది సరిపోదని మనవిచేస్తున్నాను Fundamental rights chapter మీరు పరిశీలిస్తే article 54 లో స్పష్టంగా

ప్రాశారు. Nothing in this Article 15 (1) and (2) and in clause (2) of Article 29 shall prevent the State from making any special provision.

మిస్టర్ స్పీకర్ : లచ్చన్నగారూ, లీగల్ పొజిషనులోకి పోతున్నారు. Good, it is pending in the High Court. I don't think the Minister there will be in aposition to reply to all the legal points raised by you. కాని I can understand somebody on behalf of the Government who is able to understand the legal implications. దానిలో ఉన్న legal implications అర్థం చేసుకొని జవాబు చెప్పగలిగినవారు ఉంటే బాగానే ఉండది. కాని మీరు చెప్పిన విషయా లంతకు వారు ఏదో సమాధానము చెప్పాలనే ఉద్దేశ్యముతో మీరు చెబుతున్నా రని నా ఉద్దేశ్యం వారు దానికి సరియైన సమాధానం చెప్పాలనే ఉద్దేశ్యంతో మీరు బహుశా ఆ విషయం గురించి ప్రస్తావన చేస్తున్నారనుకొంటాను.

శ్రీ జి. లచ్చన్న : ఉద్దేశాలన్నీ గొప్పవే. ప్రతిపక్షం కాని, అధికార పక్షం కాని, ఎవరైన, ఏదయినా చెబితే మంత్రులు ఏదయినా సమాధానం చెబుతారు అని....

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి : గౌరవ లచ్చన్నగారు raise చేసే legal points అంతా మొన్ననే కోర్టువారు లీగల్ తీర్మానం ఇచ్చారు. అది నేను నా reply లో మనవిచేస్తున్నాను.

*Mr. Speaker :* Very good. Then, she will cover your point in her reply.

శ్రీ జి. లచ్చన్న : ఇప్పుడు వారు చెప్పినా, చెప్పకపోయినా శాసనసభ్యు నికి తాను ఏది ధర్మమనుకుంటారో అది చెప్పడం విధి. ప్రభుత్వం వింటుందని. దానితో సబబు ఉంటే గ్రహించి చేస్తుంది అని, ఆ అలవాటు ప్రభుత్వానికి లేదని తమరు చెప్పినది నేను గ్రహించాను.

శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి : అట్లా ఏమీ కాదు.

*Mr. Speaker :* I only said that the Minister in the absence of legal qualifications may not be able to follow the legal implications that you are raising.

శ్రీ జి లచ్చన్న వారే కాదు. Follow అయిన వారు కూడ అమలులో పెట్టారు

*Mr. Speaker :* I am glad that the Minister says that she is competent to reply to all these points.

శ్రీ జి లచ్చన్న . High Court Judgment వచ్చింది. కాబట్టి ఇంత deep గా ఈ సమస్యపై పెడుతున్నాను. దానిని మంత్రిగారు గమనించాలి. ఇది సుప్రీం కోర్టుకు వెళుతుంది. రేపు ప్రొద్దున్న ఇక్కడ ఈ డిమాండుమీద వారు ఇచ్చే సమాధానం "High Court వారు కూడ మా stand ని ఆమోదించారు" అని High Court ఆమోదించినవి సుప్రీమ్ కోర్టు రద్దుచేసిన ఘట్టాలున్నవి సుప్రీమ్ కోర్టు, హైకోర్టు ఆమోదించినవి ప్రజలచేత దిద్దుకొనే సంఘటనలున్నవి. అది వేరే విషయం ఇప్పుడు అప్రస్తుతం. మొత్తంమీద ఇప్పుడున్న పరిస్థితి ఏమంటె fundamental rights లోని Article 15 (4)లో "Nothing in this Article or in clause (2) of article 29 shall prevent the State from making any special provision for the advancement of any socially and educationally backward classes of citizens or for the Scheduled Castes and Scheduled Tribes." అని ఉంది. Socially and educationally backward class citizens అని స్పష్టంగా వ్రాసి ఉన్నారు. దానిలోనే మనవి చేస్తాను 16 (4) లో equality of opportunity in matters of public employment.

*Mr. Speaker :* Nothing shall prevent the State from taking steps for ameliorating their position ఎవరైనా చేయదలచుకొంటె — The question arises only if the Government is going to make something.

శ్రీ జి. లచ్చన్న · తమరు చెప్పినది వాస్తవమే. Article 16 (4) గురించి ఏదయినా సలహా ఇస్తే సంతోషిస్తాను. "Equality of opportunity in matters of public employment." That is the sub-heading. "Nothing in this article shall prevent the State from making any provision for the reservation of appointments or posts in favour of any backward class of citizens which in the opinion of the State, is not adequately represented

in the services under the State." అందువల్ల వారు ఏమనలచుకొంటె అడ్డురావని తమ అభిప్రాయం. తరువాత Article 46 లో కూడ Promotion of educational and economic interests of Scheduled Castes, Scheduled Tribes and other weaker sections: "The State shall promote with special care the educational and economic interests of the weaker sections of the people, and, in particular, of the Scheduled Castes and the Scheduled Tribes, and shall protect them from social injustice and all forms of exploitation" అని ఉంది ఇక్కడ 'shall prevent' కాదు, 'the state shall promote' అని prevent అనే సమస్య ఇక్కడ లేదు ఈ విషయాలన్నీ constitutional గా చూసుకొంటె దీని position ఎలా ఉన్నా తము దృష్టికి తీసుకొని రావాలను కున్నది ఏమంటె ఈనాడు ఒకప్రక్క backward class అనే పేరు, demand heading ఇస్తున్నాము. దానిక్రింద allotment 14 లక్షలు ఇచ్చారు. 11 లక్షలు ఖర్చుపెట్టారు 8 లక్షలు ఖర్చు కాలేదేమి అంటె జిల్లా పరిషత్తుల గ్రాంటు పెరిగింది చూడండి అని ఫైనాన్సు మినిష్టర్ గారు జనరల్ డిబేట్‌లో సమాధానం ఇచ్చారు. జిల్లా పరిషత్తులకు గ్రాంట్సు పెరిగి ఉన్నవి ఎవరికి పెరిగింది ఎవరికి దక్కినది అనేది categorical గా వస్తే అది వేరే సంగతి. దాన్ని గురించి ఇప్పుడు ఇక్కడ allotment పెరిగివుంది కాని ఖర్చుకాలేదు అక్కడ ఏది మిగులుతుందో ఎంతవరకు సోషల్ వెల్‌ఫేర్ డిమాండునుంచి exchequer కి వెళ్ళిపోతుందో చెప్పలేకుండా వున్నాము. మొత్తం మీద నేను ఇక్కడ మనవి చేసేది ఏమిటంటే ఎకనమిక్ బాక్‌వర్డ్ క్లాస్ అనేదానికి మీరు ఒకప్రక్క డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ క్రింద 40 లక్షల రూపాయలు ప్రావిజన్ చూపించారు. అది ఖర్చు పెట్టటానికి ఎలాట్‌మెంట్ వుంచారు ఇప్పుడు బాక్‌వర్డ్‌క్లాస్‌లో ఒక ఎలాట్‌మెంటు ఇచ్చారు. షెడ్యూల్ కాస్ట్‌ది షెడ్యూల్ కాస్ట్‌కు వెడుతుంది. షెడ్యూల్ ట్రైబ్స్‌ది షెడ్యూల్ ట్రైబ్స్‌కు వెడుతుంది. దీనిలో ఎవరు ఏమీ విడదీయడానికి 1972 వరకు వీలువలేదు. అది వేరే సంగతి. పోతే బాక్‌వర్డు క్లాస్ సంగతి-ఈ ఎకౌంట్ కూడా ఎకనమిక్ పూర్ పేరుతో అందరకూ బట్వాడా అవుతున్నది. తమరు గమనించవలసిన విషయం ఏమిటంటే డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ డిపార్ట్‌మెంటులో ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్ గ్రాంటు అనేది పర్టిక్యులర్‌గా ఒక సెక్షన్ ఆఫ్ ది పీపుల్‌లో వున్న పూర్ బాయిస్‌కే అది డిస్ట్రిబ్యూటు అవుతూవుండగా బాక్‌వర్డు క్లాస్ అనే పేరుతో

వున్న ఎలాటు మెంటు గవర్నమెంటు వారు కొత్తదిగా ఈ పంచవర్ష ప్రణాళికలలో పుట్టిన అభివృద్ధిని అనుసరించి ఎకనమిక్ పూర్ అనే పేరుతో అది అందరికీ డిస్ట్రిబ్యూటు చేస్తున్నారు ఇది డబుల్ ఎడ్వాన్టేజ్ ఓన్లీ టు ది ఎడ్వాన్స్‌డ్ సెక్షన్ They are 25 percent అనే సంగతి తమకు తెలిసినదే. ఈ 25 పర్సంటుకు 40 లక్షలుఇచ్చినా నేను సంతోషిస్తాను. కాని ఇక్కడవున్న సమస్యఏమిటంటే సోషల్ బాక్‌వర్డునెస్ అనేది క్లాస్ అనేది ఏతోటు మెన్షనింగ్ ది నేమ్ ఆఫ్ ది కాస్టు కెన్ ఇట్ బి పాసిబుల్ టు డిఫైన్? అనేద తమరు పరిశీలించవలసిన విషయం. అదే నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వం చక్కగా కాబినెట్ సబ్ కమిటీ క్రైటీరియా సంగతి పునరాలోచించటానిక వేశామని అంటున్నారు. ఇది ఎట్లా వున్నదంటే వున్నది ఊడగొట్టి ఏమండీ ఏమిటిది అన్యాయంఅంటే మీసంగతి ఆలోచించటానికి కమిటీ వేస్తున్నామని చెప్పటం ప్లానులో ఒక అలవాటు అయింది ఆ అలవాటు ప్రకారం ప్రజల దృష్టిని మరల్చటాని; గాను ఈ నాడు కాబినెట్ సబ్‌కమిటీనే వేశారు శాపుచేసింది తప్పుఅని గ్రహించి గిల్టికాన్షన్స్‌వల్ల వేశారా? లేక బాక్‌వర్డ్ క్లాసుకు అన్యాయం జరిగిందని మనసుకో తట్టక పోతే వేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఆచేతులలో ఉన్నది ఊడబెరికి, వున్నది పూర్తిగా రద్దుచేసి బాక్‌వర్డుక్లాస్ లిస్టును పూర్తిగా తీసి పారేసి ఈ రోజు దేశంలో ఆందోళన వస్తే కాబినెటు సబ్‌కమిటీ వేశామంటున్నారు. కాబినెటుసబ్ కమిటీ ఏమి చేస్తుంది, ఎప్పుడు చేస్తుంది యింకా ఏమీ తెలియదు. పత్రికలలో మాత్రం వార్త వచ్చింది. వారి ప్రొసీజర్ ఏమిటో, ఎప్పుడు సమావేశం అవుతారో తెలియదు. ఈ గవర్నమెంటుకు Backward class పై తీర్పు ఇవ్వాలనే సదుద్దేశంలో సబ్ కమిటీ వేసివుంటే నేను తప్పకుండా కృతజ్ఞత తెలుపవలసి వుంది. నేనే కాద, దేశం అంతా కృతజ్ఞత తెలియజేస్తుంది పెద్ద పరిశోధన చేసి, పరిశీలన చేసి స్టాటిస్టిక్స్ గేదర్ చేయవలసిన సమస్య దీనిలో ఏమీలేదు. ఈరోజు socially backward class అనే దానిని చెప్పటానికి కులం పేరు ఉండాలా లేదా అనేది point, కులం పేరు ఉండాలా లేదా అనే point చెప్పటానికి నిజంగా స్పష్ట పరచాలనే ఉద్దేశంతోనే కాబినెట్ సబ్ కమిటీ వేసివుంటే ఏప్రిల్ ఆఖరులోగానే కాకపోతే మే నెలాఖరు లోగానే వారి అభిప్రాయం తెలియజేసి కాబినెట్ తమ నిర్ణయాన్ని తెలియజేయాలి. లేకపోతే ఎకడమిక్ ఇయర్‌కి ఈ backward class, poor boys యొక్క గతి ఏమిటి, వారి భవిష్యత్తు ఏమిటి? Fail అయినవారికి కాలేజీలో సీటు ఇవ్వమని ఎవ్వరూ అడగలేదు. తాతముత్తాతల నుండి విద్యాగంధం లేని కుటుంబంలో పుట్టిన పేదవాడు ఎంత కష్టపడితే pass

marks తెచ్చుకోగలడో నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు Pass అవుతున్న వారిలో మెరిట్ కాంపిటీషన్ పెట్టి కాలేజీలలో మెరిట్ ఉన్న వారికే స్థానం ఉంటే వంశపారంపర్యంగా సంస్కృతి, నాగరికత, విద్యాగంధం కలిగిన కుర్ర వాడితో ఏనాటికైనా విద్యాగంధం లేని బీద కుటుంబంలోని విద్యార్థి పోటీ చేయగలడా ? ఈనాడు హరిజనులు, గిరిజనులు కాక తదితర వెనుకబడిన తరగతులవారు 45% వున్నారనే మాట అంగీకరించక తప్పదు. మన లెక్కలలో 40% వున్నారంటున్నారు. ఈనాడు ప్రభుత్వానికి కట్టే సేల్స్‌టాక్స్ కాని, ఎక్సైజ్ డ్యూటీ కాని లెక్కలు చూస్తే ఆస్థిపాస్తులు ఉన్నవారి కంటే ఆస్థిపాస్తులు లేనివారే గవర్నమెంటుకు ఎక్కువ డబ్బు చెల్లిస్తున్నారన్నది నగ్న సత్యం ఇలా పేదలనుండి వచ్చిన రెవెన్యూలో ఏర్పడిన ఉన్నత విద్యాసంస్థలు ఆ బీద ప్రజల పిల్లలు ప్రవేశించటానికి అవకాశం లేకుండా నిబంధనలు నిర్ణయించబడ్డాయి ఈ విధంగా వున్న పరిస్థితిని విచారించటానికి కాబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం వేసింది సబ్ కమిటీవారు తొందరగా తమ నిర్ణయం తెలియపరుస్తే తమ భవిష్యత్తు ఏమిటో గ్రహించటానికి వెనుకబడిన తరగతుల పిల్లలకు అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను G.O. లో పేదలు ఎవరు అనేదానికి నిర్వచనం ఇచ్చారు. కుటుంబానికి 1500 రూపాయల కంటే తక్కువ ఆదాయం కలిగిన వారే పేదవారన్నారు అంటే దాని ఫలితం నెలకు 125 రూపాయలు ఆదాయం కలిగినవారు గొప్ప కుటుంబంవారు ఆ కుటుంబంలోని పిల్లలకు గవర్నమెంటు యొక్క స్కాలర్‌షిప్స్ కాని, ఎటువంటి సహాయం కాని అడిగే హక్కు ఉండదు Backward, forward అనే సమస్య దీనిలో రాదు. అందరికీ, అన్ని వర్గాలకు ఈ సూత్రం వర్తిస్తుంది ఈ సహాయం పొందాలంటే joint family అయినాసరే నెలకు 125 రూపాయల కంటే తక్కువ ఆదాయం వుండాలి. ఖార్యార్థులు higher grade teachers ఇప్పుడు ప్రభుత్వం వేసిన అభివృద్ధి ప్రణాళిక క్రింద వారందరూ గొప్పవారుగా ఉన్నారు. వారి పిల్లలను కాలేజీలో చదివించుకోవాలంటే స్వయంశక్తిపైననే చదివించుకోవాలి. గవర్నమెంటు సహాయం పొందే హక్కు లేదు అని G.O. ఏర్పాటు చేసింది. ఈనాడు దేశంలో అన్ని వస్తువుల ధరలు ఎలా పెరిగాయో అందరికీ తెలుసు. ఎకనమిక్ ప్రావర్టి యొక్క limit ఇదివరకు 8 వేల రూపాయలున్న సంగతి మీ అందరకూ తెలుసు. దేశంలో cost of living పెరిగింది, poverty limit తగ్గించింది మన ప్రభుత్వం ఎంత progress లో వున్నదో ఆలోచించండి. 8 వేల రూపాయలకు తక్కువ ఆదాయం వున్నవాడు poverty certificate తెచ్చుకొనే దానికి

అర్హుడు. ఏప్రిల్ 1, 1964 నుండి 1500 లకు తక్కువ ఆదాయం తెచ్చుకొంటేనే అర్హుడవుతాడు. ఇది మొత్తం సమాజాభివృద్ధికి తీరని ప్రతిబంధకం అవుతుంది కనుక నేడు పెరిగిన ధరవరల ప్రకారం కుటుంబ ఆదాయం 4000 రూపాయలకు తక్కువ వున్నవారినందరిని poverty క్రింద treat చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ దీనిగురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. సూరిదొర (పాచిపెంట) అధ్యక్షా, గౌరవనీయులైన సోషల్ వెల్ఫేర్ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలిచాను. గిరిజన ప్రాంతాలలో ఏ పనులు కూడా తృప్తికరంగా లేవు గిరిజన ప్రాంతాలలో స్కూల్సు లేవు. వారు అడవిలోని కర్ర కంప కొట్టుకొని సంతలకు పోయి జొన్న, సజ్జ తిని బ్రతికే ప్రజలు అలాంటి వెనుకబడిన వారిని ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని వారికి స్కూల్సు, సంతలకు రావటానికి మంచి రోడ్లు నిర్మించాలని కోరుతున్నాను.

*(Mr. Deputy Speaker in the Chair)*

ఇది కాక ఇప్పటికి సుమారు 2 సంవత్సరముల క్రింతం జిల్లాలో ఏజన్సీ గిరిజనుల అభివృద్ధి నిమిత్తం తార అనే గ్రామంలో ఒక వైద్యశాల నిర్మాణం చేసినారు గవర్నమెంటు. సంతోషమే కాని అక్కడ సరైన మందులు లేవు. ఏవో మందులున్నా డాక్టరు లేకపోవటం చాలా విచారకరం ఈ విషయం నేను తమద్వారా మనవి చేసుకుంటున్నాను వైద్యశాల నెలకొల్పినంత మాత్రాన సౌఖ్యం లేదు. కాని వెంటనే ఆ వైద్యశాలకు ఒక డాక్టరును పోస్టు చేయగలరని నమ్ముతున్నాను అధ్యక్షా, ప్రస్తుత సాలూరు డాక్టరుగారిని ఇన్‌ఛార్జి చేసినారు. దానివల్ల ఫలితం లేక ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది సాలూరు నుంచి వారమునకు ఒకసారి రావడం అక్కడ ఒక గంట ఉండి సాలూరు పోవడం ఈ రకంగా జరుగుతున్నందువల్ల మా ఏజన్సీ గిరిజనులకు ఏ విధంగా సౌకర్యం జరగలేదు కనుక మీ ద్వారా త్వరలో ఒకసారి వెంటనే డాక్టరు గారిని పోస్టు చేయించవలసినదని పూజ్యులైన మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశం మీరు ఇచ్చినందుకు ధన్యవాదాలు సమర్పిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) · అధ్యక్షా, సాంఘిక సంక్షేమానికి సంబంధించినటువంటి ఈ పద్దును బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలు మాత్రం

చెప్పదలచుకున్నాను ప్రభుత్వంవారు హరిజన, గిరిజన తదితర వెనుకబడ్డ జాతుల యొక్క ఆర్థిక, సాంఘిక విద్యాభివృద్ధి విషయాలను గురించి చేసే ఈ నిరంతర మైన కృషికి ప్రభుత్వాన్ని నేను మొట్టమొదటగా అభినందిస్తున్నాను తరువాత పలువురు సభ్యులు ఈ విషయంలో తమయొక్క అభిప్రాయాలను వెలిబుచ్చారు ఆ అభిప్రాయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. కాని ఒక విషయం ఇటీవల ముఖ్యమంత్రిగారు హరిజన, గిరిజన సభ్యులందరిని కూడా చేర్చి ముఖ్యమైన ఉద్యోగస్థులతో ఈ విషయాలను గురించి ఏ విధంగా ఈ హరిజనులను, గిరిజను లను అభివృద్ధికి తీసుకొని రావాలని వారికి సంబంధించిన విషయాలను గురించి చర్చించారు. వారుకూడా ఈ విషయాలను, అంటే ఇండ్ల స్థలాలు పంపకం విష యంలో గాని, స్కాలర్‌షిప్పులు ఇవ్వడంలో కాని, మిగతా ఇతర అభివృద్ధి విష యాలలో గాని జాప్యం లేకుండా త్వరగా దానిని పరిష్కారం చేయాలనే ఉద్దే శ్యమును వెలిబుచ్చారు. అందుకు వారిని కూడా నేను అభినందిస్తున్నాను తరు వాత ఈ సందర్భంగా నేను కొన్ని ముఖ్యమైన విషయాలను మాత్రం మనవి చేస్తు న్నాను. హరిజనులకు ఇప్పుడు ఇచ్చినటువంటి డబ్బు చాల తక్కువగా ఉంది ఏదో మన సామెత చెబుతారు – పిండికొద్ది రొట్టె అన్నట్లుగా ఎక్కువగా పిండి ఉంటే రొట్టె కూడా ఎక్కువగా ఉంటుంది కాని ఇక్కడ ఇచ్చిన డబ్బు ఈ జాతు లకు అన్ని విధాలా అభివృద్ధి కలుగజేయడానికి చాలదేమోనని నా అభిప్రాయం. ఇంకా ఎక్కడ డబ్బు ఖర్చుపెట్టి వారియొక్క అభివృద్ధిని ఎక్కువచేసి ఉంటే చాలా బాగుంటుందేమో. కాని ఏవో కొన్ని లక్షలు ఎక్కువ చేసినంతమాత్రాన వారి కోర్కెలన్నీ తీరవని నా అభిప్రాయం. ఇండ్ల స్థలాల విషయం పదే పదే చర్చకు తీసుకొని వచ్చారు. అనేక మంది గౌరవ సభ్యులు దాని విషయం మాట్లాడి ఉన్నారు. మాట్లాడినప్పుడల్లా దానిలో చాల జాప్యం జరుగుతున్నది. ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో కొంత ప్రత్యేకమైన ప్రొసీజర్ ఉంది. అయితే ఎంక్వ యిరీ చేసిన తరువాత కూడా దానిని పంచడంలో జాప్యం జరుగుతున్నది. 2, 8 సంవత్సరాలు, కొన్ని సందర్భాలలో 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు అయినా అక్వైరు చేసిన భూమిని పంచడం జరగకుండా నిలిచిపోయిన ఉదా హరణలు ఎన్నో ఉన్నాయి. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే దీనిని సక్ర మంగా జరిపించాలంటే దీనికి ప్రత్యేకమైన స్టాఫ్‌ను ఏర్పాటుచేసి దానిని త్వరగా పంచి ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. లేకుంటే ఈ సమస్య ప్రభుత్వం వారు తీర్చలేరని, ఇప్పుడున్నటువంటి సిబ్బందితో ఇది జరుపలేరని. ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతి ప్రకారం ఎక్కువ ఆలస్యం జరగడానికి వీలుంటుందని నేను

మనవిచేస్తున్నాను తరువాత ఈ స్కాలర్‌షిప్స్ విషయంలో డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్‌వారు జిల్లా పరిషత్తులకు ఒక ఉత్తర్వు ఇచ్చారు. జిల్లా పరిషత్తు బాధ్యత తీసుకొని ఈ ఫైనాన్షియల్ ఇయర్ పూర్తికాకముందు, మార్చి 31 వ తేదీకి ముందుగా ఈ చదువుచున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందించాలని. అలాచేస్తే బాగుంటుంది. కాని జిల్లా పరిషత్తువారు ఈ పైకాన్ని ఇంకా స్టూడెంట్సుకు ఇవ్వకుండా స్టూడెంట్సుకు చాలా ఇబ్బందులు కలుగజేస్తున్నారు. అటువంటి జాప్యం జరగకుండా డిసెంబర్, జనవరి నెలలలోనే యీ స్కాలర్‌షిప్పులు వాళ్ళకందరకు అందే రకంగా చూడవలసినదిగా ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఉన్నాను తరువాత ముఖ్యంగా ఇంకొక విషయం ఇదివరలో నేను అనేక పర్యాయాలు ఇక్కడ మాట్లాడడంలో గాని లేక డైరెక్టరుగారిని కలుసుకొన్నప్పుడు గాని నేను ఒక సలహా ఇచ్చాను. మద్రాస్ స్టేటులో ఒక ఎన్యూరెన్సు ఇస్తున్నారు. యీ హరిజన, గిరిజన విద్యార్థులు ఎవరైతే కాలేజీలో చదువుతున్నారో వారికి బోర్డింగు ఛార్జెస్ ఎంతైనా ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము వారికి ఎలాంటి ఇబ్బంది కలుగజేయబోకండి, వాళ్ళను హాస్టల్స్‌లో మీరు చేర్చుకోండి. వాళ్ళకు భోజనం పెట్టండి అని ఒక ఎన్యూరెన్సు ఇచ్చినారు. అలాగే మన ప్రభుత్వంవారు కూడా ఇస్తే బాగుంటుందని చెప్పాను. ఆ సలహా తీసుకొని వారు ఇక్కడ నుంచి ఉత్తర్వులిచ్చారు. కాని కొన్ని కాలేజీస్‌లో దానిని అనులుచేశారు. కొన్ని కాలేజీస్‌లో దానిని అమలుపరచకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారు ప్రభుత్వం ఒకతూరి ఉత్తర్వు ఇచ్చిన తరువాత, అది అందిన తరువాత ఆ కన్‌సెరన్డ్ ప్రిన్సిపాల్సు దగ్గర నుంచి కాని, ఆ స్కూలు హెడ్‌మాష్టర్సు దగ్గరనుంచి కాని ఈ జీ. ఓ. ను అమలుపరుస్తున్నారా లేదా అని చెప్పి చూడవలసిన బాధ్యత దీనికి సంబంధించిన డిపార్టుమెంటుకు ఉందని మనవిచేస్తున్నాను నేను ప్రత్యేకంగా ఉదాహరణలు మనవిచేస్తాను. నా [illegible] కాలేజి అని ఉంది ఆ కాలేజీలో ఇద్దరు హరిజన విద్యార్థులు చదువుతున్నారు పాపం ప్రతినెలా మీరు డబ్బు కడితే కట్టండి, లేకపోతే వెళ్ళిపోండి. స్పెషల్ ఫీజు కట్టండి, లేకుంటే పాత ఫీజు కట్టండి అని ఈ విధంగా నానాహింసలు పెడుతూ ఉంటే ఆ విషయాన్ని గురించి వారి తలిదండ్రులు డిపార్టుమెంట్సువారికి, డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్‌కు, డిస్ట్రిక్టు హరిజన వెల్ఫేర్ ఆఫీసర్‌కు కూడా మనవిచేసుకున్నట్లు నాతో చెప్పారు. ఆ విషయాన్ని గమనించి ఇటువంటివి జరగకుండా మీరు ఇచ్చినటువంటి ఉత్తర్వులు వారందరు సక్రమంగా అమలుపరచేటట్లుగా చూడవలసిందని నేను మీకు మనవి

చేస్తున్నాను. తరువాత ఈ దరఖాస్తుల విషయంలో నేను మనవిచేయవలసినది, హరిజనులయొక్క ఆర్థికాభివృద్ధికి మనం చేసేటటువంటిది ఏమిటని చెప్పి యీ బడ్జెటు స్పీచ్ చూసినట్లయితే ఏమీ లేదని తెలుస్తుంది టైలరింగ్ సెంటర్ పెడుతున్నాము. లేకుంటే చెప్పులు కుట్టడానికి లోన్సు ఇస్తున్నాము అంటే అది వీళ్ళ యొక్క ఆర్థిక పరిస్థితి బాగుచేయడానికి తోడ్పడుతుందా ? ఇది కాదు. హరిజనులలో చాలామంది అగ్రికల్చరల్ లేబరర్స్ ఉన్నారు. కౌలుకు పైరు తీసుకున్నవారు చాలామంది ఉన్నారు అందుకని ప్రభుత్వం ఇప్పటివరకు ఏదో ఈ యొక్క దరఖాస్తులిచ్చే విషయంలో ఎసైన్‌మెంటుపైన ఇన్న బాన్ తీసివేశారు. దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గొప్పగా వర్ణించవలసిన విషయం కూడాను అది అంతా కూడా ముఖ్యమంత్రిగారిని మేము కలుసుకొని చెప్పిన తరువాత జరిగింది. బంజరుల విషయంలో ఇంతకుముందు, ఎప్పుడో బ్రిటిష్‌వారు వ్రాసినటువంటి బి.ఎస్.ఒ. లలో కూడా చాప్టర్ 15 క్రింద బంజరు భూములు పంచే విషయంలో ప్రభుత్వంవారు యీ హరిజనుల ఎడల ప్రత్యేకమైన ప్రాధాన్యత చూపవలెనని, వారిపట్ల కొంత ఉదారత చూపించాలని ఎప్పుడో వ్రాసిపెట్టారు ఇంకా మనం వెల్ఫేర్ స్టేటులో ఉన్నాము మనం నడిపేదంతా కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ఇటువంటి కులాలన్నిటిని అభివృద్ధిలోకి తీసుకొని వచ్చేటటువంటి బాధ్యత అధికంగా ఉంది కాబట్టి యీ బంజరులు పంచే విషయంలో వారిని కొంత దయతో చూడాలని మనవిచేస్తున్నాను. రెవెన్యూ డిపార్టుమెంటువారు చూస్తున్నారు. మాకు, సోషల్ వెల్ఫేర్‌కు ఏమి ఉంది అంటే ప్రయోజనం లేదు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు రెవెన్యూ డిపార్టుమెంటును కన్‌సల్టు చేసి లేకపోతే కాబినెట్‌లో యీ విషయాన్ని గురించి చర్చకు వచ్చినప్పుడు వారితో సంప్రదించి దీనికి రెండు డిపార్టుమెంటులు కలిసి ఒక విధమైన జి. ఓ. ను జిల్లా కలెక్టర్లకు అందజేయాలని మనవిచేస్తున్నాను. అప్పుడు ఒక ఎకరమో, రెండెకరాలో భూమి వాళ్లు తెచ్చుకున్నట్లయితే వాళ్ళ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది వాళ్ళకు ప్రభుత్వం అనేక సహాయాలు చేస్తున్నారు. బావులు త్రవ్వడానికి లోన్సు ఇస్తున్నారు, ఎడ్లు కొనుక్కోవడానికి లోన్సు ఇస్తున్నారు, అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సుకు లోన్సు ఇస్తున్నాము, చెరుకు పండించేదానికి లోన్సు ఇస్తున్నాము ఇవన్నీ వాళ్ళకు భూములు ఉంటేనే వస్తాయి. భూములు ఉంటేనే వాళ్ళకు ఒక స్టాటస్, సంఘంలో ఒక స్టాటస్ ఏర్పడుతుంది. ఒక రైతుగా వాడికి నిలకడ ఉంటుంది. కాబట్టి అటువంటి సహాయం మనం కల్పించడం చాలా అవసరం అని మనవిచేస్తున్నాను. తరువాత హరిజనులకు, పైరు చేసు

కొనేటటువంటి వారందరికి వాళ్లకు ఎద్దులు లేకుండా ఇబ్బంది పడుతున్నారు ఆ భూస్వామి దగ్గర ఎక్కువ అప్పుతీసి అప్పు తీర్చుకోలేక, అప్పుతో పాటు వడ్డీ కూడా తిరిగి ఇచ్చుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల subsidy గా ఒక 3 వందలో. 4 వందలో ఇచ్చి కొన్ని blocks లో ఉచితంగా ఎద్దులు కొనిప్పవలెనని మనవిచేస్తున్నాను తరువాత agricultural implements కొనుక్కోడానికి కొంత డబ్బు ఇస్తే బాగుంటుంది. వాళ్ళయొక్క ఆర్థిక పరిస్థితి చాలా మెరుగవుతుంది తరువాత untouchability విషయంలో ప్రభుత్వం వారి కృషి చాలా తక్కువగా ఉన్నది. ఇది సమాజంలో ఒక పెద్ద మచ్చలాగా ఏర్పడుతున్నది. దీనిని తొలగించడానికి అన్ని విధాలా ప్రభుత్వం కృషి చేయవలెనని నేను మనవిచేస్తున్నాను. తరువాత drinking water గురించి ఈనాడు హరిజనులు, ఇతర ప్రజలు అందరూ కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీసం త్రాగడానికోసం అయినా మంచినీటి బావులు త్రవ్వించి వారికి మంచి నీటి సౌకర్యం తప్పక కలుగజేయవలసిన అవసరం ఉన్నది. అందులో ముఖ్యంగా హరిజనులు ఇదివరలో ఏటికాలవలో గుంటలలో నీరు తీసుకొని త్రాగేవాళ్లు. త్రాగే నీటిబావి కూడా త్రవ్వుకోడానికి కూడా వీలులేకుండా ఇప్పుడు ప్రభుత్వం వచ్చిన తర్వాత rural water supply అనేక గ్రామాలలో కలుగజేస్తున్నారు. త్రాగేనీటి బావులు కలుగజేశారు. అయినా ఇంకా ఎక్కువ చేయవలసి ఉంటుంది. దీంట్లో ముఖ్యంగా ఒక విషయం ఉన్నది. Social Welfare Department వారు ఇచ్చేటటువంటి grant పూర్తిగా ఇస్తున్నారు గాని, సమితులలో ఇచ్చే works లో వారు అది ఏదో 25 percent contribution ఇవ్వవలసి నందువలన, పూర్తిగా social welfare వారు grant ఇచ్చినప్పుడే ఎవరైనా contractors ముందుకువచ్చి ఆ బావి పని తీసుకొని చేస్తున్నారు. కాని సమితి ఇచ్చినప్పుడు ఎవరూ రావడం లేదు. అందుకని పోయిన సంవత్సరంలో 63-64లో చిత్తూరు జిల్లాకు ఒక 16 బావులకు ఇచ్చారు. సమితికి ఒక బావి లెక్కన ఇచ్చారు. అది ఎక్కడికి చాలుతుంది ! ఒక సమితిలో సుమారు నూరు గ్రామాలు పైన ఉంటే, ఒక గ్రామంలో హరిజన welfare department మూలంగా ఒక బావి త్రవ్వినంత మాత్రాన పరిస్థితులు మెరుగుపడవు కాబట్టి అవసరమైతే rules ను కూడా relax చేసి, వారికి 10 percent contribution మీద పెట్టి 90 percent ప్రభుత్వం భరించి, ఆ విధంగా వారికి మంచినీటి బావులు ఏర్పాటుచేయవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. గంగిసెట్టి (అల్లవరం) : అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సాంఘిక సంక్షేమ పద్దును నేను పూర్తిగా బలపరుస్తున్నాను ఈ సందర్భంలో ఒక విషయం చెప్పవలసి యున్నది ఇది ఒక సామాన్యమైన శాఖ అనేటటువంటి అభిప్రాయంలో ఇదివరకు ఉండేటటువంటి వాళ్ళము. కాని, మొన్న 13 వ తేదీ డిసెంబరున మన ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన జరిగిన హరిజన, గిరిజన సమావేశంలో చూసినప్పుడు ఈ సాంఘిక సంక్షేమంయొక్క ప్రతిభ, దాని గొప్పతనం ఏమిటో తెలుసుకొని ఆశ్చర్యపోయినాను. ఎందుచేతనంటె, Secretariat లో అన్ని శాఖలకు సంబంధించినటువంటి Secretaries, మరి Directorate లో ఉన్న Directors అందరూ అక్కడ సమావేశానికి వచ్చిన సందర్భంలో, ఇన్ని శాఖలకు సంబంధం కలిగినటువంటి పరిస్థితి ఈ శాఖకు ఉన్నదనేటటువంటి ఆనందం మాకు కలిగింది. ఇది ఒక గొప్పతనం అనేటటువంటి గర్వం కూడా మాకు కలిగిందని మనవిచేస్తున్నాను.

ఇక, ఈ శాఖ పూజ్య బాపూజీయొక్క సంపూర్ణ అభిమానం పొందినటువంటి శాఖ. ఇది వారికి ఒక గారాబు బిడ్డలాంటిది. ఈ శాఖను జాతీయ నాయకులకు, జాతీయ ప్రభుత్వానికి మహాత్మా గాంధీగారు అప్పచెప్పి, ఈ శాఖను అన్ని విధాలా పోషించి పెద్దచేయవలెనని వారు ఆదేశించారు. వారి ఆదేశాన్ని శిరసావహిస్తామని మన పెద్దలు ఒప్పుకొన్నారు. అయితే అప్పట్లో ఈ శాఖకు పూజ్యబాపూజీ హరిజన శాఖ అనేటటువంటి ఒక ముద్దుపేరు పెట్టి ఉండిరి. ఆ పేరు 1958 లో కాంగ్రెసు కర్నూలులో ప్రభుత్వం ఉండే రోజులలో గౌరవనీయ మాజీ మంత్రులు లచ్చన్నగారు మంత్రిగా ఉండేటప్పుడు ఈ హరిజన శాఖ పేరు మార్చి Social Welfare శాఖ అని పెట్టారు. ఇది దురదృష్టమైన విషయం. ఆటు తర్వాత ఈ శాఖను సవతితల్లికి అప్పచెప్పిన బిడ్డలాగా దీనిని మన ప్రభుత్వం సమితులకు అప్పచెప్పడం జరిగింది. ఇది వారివద్ద సవతితల్లి పోషణలాగా ఉంటున్నదని మనవిచేయవలసి యున్నది. ఈ శాఖకు ఏలాంటి ఇబ్బందులు ఉన్నాయో మనవిచేస్తున్నాను 1964-65 కంటె ఈ సంవత్సరం ఎక్కువగా grant ఇచ్చి సాలీనా 19,88,800 రూపాయలు అదనంగా ఇచ్చినారు. ఇందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అలాగే scholorships విషయంలో, తదితర విషయాలలో కూడా పెరిగిందని మేము ఒప్పుకొంటున్నాము. అందుకు కూడా హరిజనుల తరఫున అభినందిస్తున్నాను ప్రభుత్వాన్ని. అయితే ఒక విషయం మాత్రం మనవి చేయవలసియున్నది. సమితులలో, పంచాయతీలలో 15 percent హరిజనులకు,

3 percent గిరిజనులకు ఖర్చుపెట్టమని ఇచ్చినటువంటి ఆదేశాలు సక్రమంగా అమలుజరగలేదని, జరగడానికి అవకాశం ఉండడం లేదని కాబట్టి ఈ శాఖను ప్రభుత్వంయొక్క అజ్మాయిషీలోనే ఉంచవలసిందని మేము హరిజన, గిరిజన M.L.As. పలుసార్లు మనవిచేసుకొన్నాము. తర్వాత మొన్న కూడా ముఖ్య మంత్రిగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో కూడా వినయపూర్వకంగా విన్న వించుకున్నాము. ఇప్పుడు కూడా మేము హరిజన, గిరిజన M. L As ఈ విధంగా కోరుతున్నాము. ఈ కోరికను ముఖ్యమంత్రిగారు అంగీకరిస్తారని కూడా నాకు సంపూర్ణమైన ఆశ ఉన్నది.

ఇక సమితులలో పనులు ఏ విధంగా కుంటుపడుతున్నాయో ప్రభుత్వం వారు అనుమతిస్తే ఒక ఉదాహరణ మనవిచేస్తాను. ఇదివరలో ఈ Social Welfare పాఠశాలలు ఆకులతోను, గడ్డితోను కట్టబడినటువంటి వాటిలో నడప బడేటటువంటివి. ఇవి సమితులకు వెళ్లిన తర్వాత, ఇప్పుడు ఆ పాకలు కూడా లేకుండాపోయి, గుడి అరుగులపైననో, ఇళ్ళ అరుగులపైననో పాఠశాలలు నడు పుతున్నటువంటి దుస్థితి మా ప్రాంతములలో ఏర్పడిందని మనవిచేస్తున్నాను. ఇక నివేశన స్థలాల విషయంలో 64-65 కంటె 65-66 కు మరో 10 లక్షలు అద నంగా కేటాయించారు. 80 లక్షల రూపాయలు ఈ సంవత్సరం వ్యయిం అని చెప్పుతున్నారు అందుకు కూడా ప్రభుత్వానికి హరిజనుల తరఫున కృతజ్ఞత తెలి యజేస్తున్నాను. అయితే ఈ డబ్బును శీఘ్రకాలంలో సక్రమమైనటువంటి పంథా లో ఖర్చుపెట్టటానికి తగినటువంటి చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. ఇక వీరికి hostels లో boarder ఒక్కంటికి 15 రూపాయలు boarding grant ఇచ్చేవాళ్లు. Scholarships కూడా అంతే ఇచ్చేవాళ్ళు. అయితే ఇప్పుడు అది 15 నుంచి 17 రూపాయలకు పెంచినందుకు, అది అభివృద్ధి కార్యక్రమమేనని నేను అంగీకరిస్తున్నాను అందుకు కూడా హరిజనుల తరఫున, విద్యార్థుల తరఫున ప్రభుత్వానికి నేను కృతజ్ఞత తెలియజేస్తున్నాను. అయితే ఈ 17 రూపాయలు కూడా ధరలు విపరీతంగా పెరిగినటువంటి ఈ పరిస్థితులలో ఏ మాత్రం చాలదని మొన్ననే ఆర్థిక మంత్రిగారు సెలవిచ్చినదాని ప్రకారం 20 రూపాయలకు జూలై 65 లో ప్రారంభం అవుతున్న సంవత్సరంలో చేయగలుగు తారని నాకు సంపూర్ణమైన ఆశ కూడా ఉన్నది. Mid-day meals విషయం లో కూడా 25 నుంచి 50 కు చేసినట్లు తెలుస్తున్నది. అందుకు కూడా మాకు సంతోషమే. ఇప్పుడు క్రొత్త hostels recognition విషయంలో కూడా ఇక

సమస్య ఉన్నది. ఇదేదో కొన్ని hostels నడపడం కోసం ప్రభుత్వం ఒక policy నిర్ణయం చేసిందని మేము అభిప్రాయపడుతున్నాం. విద్యాభివృద్ధి గా త్తిగా అవకాశాలు లేకుండా ఉన్నటువంటి పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. అందుచేత నే ఈ ఇచ్చేటటువంటి hostels లో స్త్రీలకు ఎక్కువగా ఉండేటట్లు చూడవలసిందని, ఆ తర్వాత hostels ఇచ్చేటప్పుడు కొద్దిగా ఇస్తున్నారు. 20 జిల్లాలలో లలో ఇవ్వవలసినటువంటి సమస్య ఇది. అందుకోసం high school ను అనుకొని పూర్తిగా hostels లేనటువంటి ప్రదేశాలలోనే ఈ hostels ఇవ్వడానికి ప్రయత్నం చేసి ఇది న్యాయం కలిగించేటటువంటి సక్రమమైన పంథాలో జరిగింది. ఇది, బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో జరిగినటువంటి న్యాయమని అనిపించవలసిందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

బంజరు భూముల పంపకం విషయంలో సోషల్ వెల్ఫేర్ శాఖవారు ప్రత్యేకమైన బాధ్యతవహించాలి ఆ భూములు సాగుచేస్తున్న ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసయిటీలు కూడ ఉన్నవి. అవి అనేక వత్తిడులకు రెవెన్యూ డిపార్టుమెంట్ నుంచి గురి అవుతున్నవి. ఆ భూములకు పట్టాలు ఇవ్వడం లేదు. భూములు లీజుకు ఇవ్వడం లేదు. సాంఘిక సంక్షేమశాఖ హరిజనుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న శాఖ గనుక తగు చర్యలు తీసుకొని హరిజనులు ఇబ్బందులకు గురి కాకుండ సౌకర్యములు కలుగజేస్తే బాగుంటుంది.

ప్రయివేట్ హాస్టల్సులో దుబారా జరుగుతోందనే ఆరోపణ ఉన్నది. అది సత్యం కాదు సక్రమ పంథాలో ఆదర్శవంతంగా నడిపే హాస్టల్సు కూడా ఉన్నవి ఏ హాస్టలు సక్రమంగా నడుపబడుతున్నదో, ఏది అక్రమంగా నడుపబడుతున్నదో విచక్షణ చేయలేని పరిస్థితిలో ఈ డిపార్టుమెంట్ ఉన్నది గాని అన్నియు అక్రమంగా, అన్యాయంగా జరుగుతున్నవనే మాట సత్యదూరమైన విషయం. బోర్డింగు గ్రాంట్సు స్కాలర్‌షిప్పుకు డైరెక్టర్ ఆఫీసునుంచి, గవర్నమెంట్ వారిని కొన్ని లక్షల రూపాయలు కావలెనని కోరినట్లు తెలియుచున్నది. ఈ మాదిరిగ అదనపు గ్రాంట్స్ ఇస్తుండటం ఆర్థిక మంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారున్న రోజులనుంచి అలవాటున్నది. ఈ సంవత్సరం కూడ డైరెక్టరేటు నుంచి కోరిన ధనమున్న ఇప్పించి వీరి ఇతోధిక అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. కోటయ్య (పాతేరు): అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరు

స్తున్నాను. స్వరాజ్యం వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో హరిజన, గిరిజన తదితర వెనుకబడిన జాతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో అవకాశములు కలిగి ఉంది ముఖ్యంగా హరిజన, గిరిజన విద్యార్థులకు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మన రాష్ట్రంలో 1147 హాస్టల్సు స్థాపించబడి సుమారు 39640 విద్యార్థులకు విద్యాబోధన కలుగజేస్తున్న ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను బయటనుంచి వచ్చే విద్యార్థులకు దగాడా స్కాలర్‌షిప్పు ఇస్తూ, పుస్తకములకు డబ్బు ఇస్తూ, స్కూలు ఫీజు ఇస్తూ సహాయం చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను కాని ఈ విద్యార్థులలో పురుషులకంటె స్త్రీలు చాల తక్కువ పురుషుల సంఖ్య 31571. స్త్రీల సంఖ్య 7869 స్త్రీల సంఖ్య పురుషులతో సమానం కావలెనంటె యింకా అదనంగా 23902 మంది విద్యార్థినులకు అవకాశం కలిగించాలి. దానికి ఇంకా అదనంగా కొత్త హాస్టల్సు స్థాపించాలి అయితే నవంబర్‌లో ప్యాసయిన జి.ఓ నెం 3074 ప్రకారం చూస్తే ఈ రాష్ట్రంలో కొత్త హాస్టల్సు స్థాపించుటకు వీలులేకుండ ఉన్నది అలా స్థాపించినట్లయితే రికగ్నిషన్ ఇవ్వడానికి వీలులేదని ప్రభుత్వం ప్రకటించారు కాబట్టి ఇంతకుముందు పెట్టిన హాస్టల్సుకే చాలామంది భయపడుతున్నారు ఈ మధ్య రెండు గ్రూపులుగా తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో స్థాపించిన హాస్టల్సు మేనేజర్స్ అంతా పెద్ద సమావేశాలు జరిపి ముఖ్యమంత్రిగారిని, ఆర్థిక మంత్రిగారిని, సోషల్ వెల్ఫేర్ మంత్రిగారిని అందరిని సమావేశపరచుకొని వారి సాధకబాధకాలు చెప్పారు. ఈ జి. ఓ. జూన్, జూలై నెలలలో ప్యాసయియుంటే వారు హాస్టల్సు స్థాపించకుండ ఉండేవారు. కాని నవంబర్ నెలలో ప్యాస్ చేయుటవలన ఎన్నో విధాల బాధలుపడి, అప్పులు తెచ్చి హాస్టల్సు స్థాపించిన మేనేజర్సుకు కష్టం గనుక ఆ జి ఓ ను రద్దుచేసి హరిజనుల అభివృద్ధి కావాలని ప్రభుత్వానికి ఉంటే ఇంకా కొత్త హాస్టల్సు పెట్టడానికి అవకాశాలు కల్గించాలని కోరుతున్నాను. 18-2-65 తేదీన మరల రెండవ జి. ఓ. ప్యాసయినది. జి ఓ. నెం. 5075 పేరా నెం 1 లో హాస్టలులో చేరే విద్యార్థులు వారి ఫోటో తెచ్చి అడ్మిషన్ ఫారంలో అంటించి హాస్టలులో అడ్మిషన్ కావాలంటున్నారు. ఫోటోలు దొంగలను పట్టుకొనుటకు కావాలి ఈనాము విద్యార్థులను దొంగలనుగా చిత్రించడం చాల విచారకరం. ప్రభుత్వంలో ఎన్నో డిపార్టుమెంట్సు ఉన్నవే ఎంతోమంది ఆఫీసర్స్ చెక్ చేస్తున్నారే. స్కాలర్‌షిప్పు తీసుకున్న విద్యార్థులను పట్టుకొనలేకపోతే ఇంక యీ దేశంలో జరిగే అన్యాయాలు అక్రమాలు ఎట్లా పట్టుకుంటారు ? ఈ ఫోటో ద్వారా పట్టకోవాలనే దృఢ విశ్వాసముంటే నాకు అభ్యంతరం లేదుగాని నేను ఈ పద్ధతికి అంగీకరించుటలేదు.

వారు అసలే ఆర్థికంగా వెనుకబడినటువంటివారు. కట్టుకొనుటకు బట్టలు లేవు. నెత్తికి నూనె ఉండదు, చదువుకునేందుకు పుస్తకాలు ఉండవు. అటువంటివారు ఫొటోలు అడ్మిషన్ ఫారంలో పెట్టుకురావాలంటే వారికి సాధ్యపడే విషయం కాదు. కనుక యీ జి.ఓ. ను రద్దుపరిస్తే సాంఘిక సంక్షేమ కార్యకర్తలకు, ఆ డిపార్టుమెంటుకు గౌరవం ఉంటుందని మనవిచేస్తున్నాను. స్కాలర్‌షిప్పు ఇవ్వడంలో కూడ ఎన్నో తేడాలున్నవి. ఆ తేడాలు లేకుండ విద్యార్థులకు సకాలంలో దొరికే ఏర్పాటు చేయవలెనని మనవిచేస్తున్నాను. హరిజనులకు, ఒక విధంగా బేక్ వర్డ్ క్లాసెస్‌కు ఒక విధంగా ఉన్నవి. జి. ఓ. నెం. 35812 జి. డి. తే. 10-9-58లో హరిజన పిల్లలకు ఫస్టు ఫారం చదివేవారికి రు. 30, అంతకుపైగా చదివేవారికి రు. 60 లు ఉన్నది బేక్‌వర్డ్ క్లాస్ పిల్లలకు రు. 70 లు ఇస్తున్నారు. అది ఏమంటే జి.ఓ. అలా ఉన్నదంటున్నారు హరిజన పిల్లలకు తక్కువ, సమాజంలో ముందుకు పోయి కలిసిమెలిసి తిరిగి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఎక్కువ ఇవ్వడం న్యాయం కాదు ఆ జి.ఓ. పునఃపరిశీలన చేసి అందరికీ సమానంగా దొరికే ఏర్పాట్లు చేస్తారని మనవిచేస్తున్నాను. ప్రయివేట్ హాస్టల్సు వలన కూడ ప్రభుత్వమునకు ఏమీ నష్టం లేదు. ఎందుకంటే ప్రయివేట్ హాస్టలులోని విద్యార్థులకు, ప్రభుత్వ హాస్టలులోని విద్యార్థులకు తారతమ్యం గురించిన లెక్కలు మా జిల్లాలో సేకరించిన వాటినిబట్టి చెబుతాను. నేలకొండపల్లిలో ప్రభుత్వ హాస్టలులో 25 మంది విద్యార్థులున్నారు. దానికి కేటాయించిన డబ్బు రు. 7352. అయితే ఆ విద్యార్థులకు కూడ ప్రయివేటు హాస్టలులో ఇస్తున్నట్లు రు. 15 లు ఇస్తున్నారు. ఆ లెక్కన 25 మందికి భోజనాలకు ఇచ్చేది రు. 3750. మిగతా డబ్బు రు. 3825 వృధా అవుతోంది అయినప్పుడు ప్రభుత్వ హాస్టల్సు కంటె ప్రయివేటు హాస్టల్సులో ఏమీ అన్యాయం లేదు. 25 మందికి కేటాయించిన డబ్బు ప్రయివేటు హాస్టల్స్‌కు ఇస్తే 50 మందికి సరిపోవటమే గాక, ఇంకా ఎక్కువమందిని చేర్చుకోటానికి వీలున్నది. కాబట్టి ప్రయివేటు హాస్టల్సు వల్ల ప్రభుత్వానికి ఏమీ నష్టంలేదని మనవి చేస్తున్నాను. 25 మంది పిల్లలను మేనేజ్ చేయటానికి ప్రభుత్వ హాస్టలులో ప్రభుత్వ ఉద్యోగులకు రు. 3-825 అయితే. ఆ పిల్లల భోజనం క్రింద రు. 3.750 ఖర్చు అవుతున్నది. కాబట్టి ప్రయివేటు మేనేజ్‌మెంట్ క్రింద ఉన్న హాస్టల్స్‌కంటే ప్రభుత్వ మేనేజ్‌మెంటు క్రింద నడిచే హాస్టల్సులో ఎక్కువ ఖర్చు అవుతుందని మనవి చేస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు చాలా విశాలహృదయంతో వచ్చే సంవత్సరంలో 20 రు. చేస్తామన్నారు ఇతర రాష్ట్రాల్లో ఉన్న హాస్టల్సులో ఏ విధంగా ఇస్తున్నారో

ఆ వివరాలను వారు సేకరించారు. అవన్నీ సమగ్రంగా పరిశీలించి 20 రు చేస్తామని ఇదే సెషనులో మనవి చేశారు. అందుకు మా హరిజనుల పక్షాన కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. పోయిన జూన్ నెలలో బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చినపుడు ప్రప్రథమంలోనే మేము కోరకుండానే, నేటిధరల పెరుగుదల దృష్ట్యా హరిజన విద్యార్థులకు 17 రు, చేసినందుకు మన ముఖ్యమంత్రిగారికి కూడ కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. ఈ ట్రయిబల్సుకు కేటాయించిన భూములకు సకాలంలో పట్టాలు కావడంలేదు. మా ఖమ్మంజిల్లా బూర్గంపాడు తాలూకాలోని జానకంపేట గ్రామ ట్రయిబల్సుకు కేటాయించిన భూమి సర్వేనెంబరు 5136 బంచరాయి భూమిని వారు సాగు చేసుకుంటుంటే, అక్కడి ఒక పెత్తందారీ, పట్వారీ రామచంద్రారావు గారనే ఆయన ఆ భూమినుండి వారిని అదిలించి బెదరించి తొలిగించి అక్కడ వున్నవారికి ఆ భూమి నాదేనని చెప్పి, ఆంధ్రనుండి వచ్చిన రైతులకు ఆ భూమిని అమ్ముకొంటున్నారు. ప్రభుత్వం వెంటనే దానిని ఎంక్వయిరీ చేసి 1136 సర్వేనెంబరు భూమి బంచరాయి భూమిఅయితే, ఆ భూమి ఆ ఏరియాలో ఉన్న ట్రయిబల్సుకు పట్టాయిప్పించాలని మనవి చేస్తున్నాను. మా కంటె సీనియర్ అయిన గౌ. సభ్యులు పోతుల గున్నయ్యగారు యీ ప్రయివేటు హాస్టల్సు మేనేజర్లలో వివోముతాతత్వాలు, కులతత్వాలు పెట్టుకొని గ్రూపులు చేస్తున్నారని చెప్పారు. మేము తెలంగాణా విషయంలో 16వ తేదీన మన ఆర్థిక మంత్రిగారిని, సాంఘిక సంక్షేమ మంత్రిగారిని, తెలంగాణా రీజనల్ కమిటీ అధ్యక్షులను ఆహ్వానించి, మా తెలంగాణాకు ఉన్న ప్రత్యేక హక్కులేమిటో, మా అవసరాలేమిటో వారికి విన్నవించాము. మొత్తం మన రాష్ట్రంలో ఉన్న 1147 హాస్టల్సులో 156 హాస్టల్సులో మాత్రమే తెలంగాణాలో ఉన్నవి. తెలంగాణాలో ఎక్కువ హాస్టల్సు వసతి కల్పించి, తెలంగాణా విద్యార్థులకు హెచ్చు వసతులు కల్పించమని కోరాము. వేరే ఆంధ్రకు ఒక కమిటీని, తెలంగాణాకు ఒక కమిటీ వేయాలని గాని, ఇందులో గ్రూపుతత్వాలు, కులతత్వాలు కావాలనిగాని మేము కోరలేదు. వారు ఏ ఉద్దేశ్యముతో చెప్పారో తెలియదు. వారికి ఆ భావం ఎట్లా వచ్చిందో నాకు అర్థం కావటంలేదు. ముఖ్యంగా నేను సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణీగారికి మనవి చేస్తున్నాను. వారు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వారు, వారు తెలంగాణాలోని పరిస్థితులను బాగా అర్థంచేసుకొని తెలంగాణాలో ఇంకా అదనంగా, పెట్టు హాస్టల్సుకు – మూడు మాసాలు నడిచిన హాస్టల్సుకు-రికగ్నిషన్ ఇచ్చి,, వారికి సహాయం లభింపజేయాలని కోరుతున్నాను. వారు స్త్రీలకు మంత్రిణిగారు హరిజన మంత్రిణిగారు ఈ నాడు స్త్రీలు సమాజంలో

వెనుకబడి ఉన్నారనే విషయం తమ దృష్టికి తెస్తున్నాను. హాస్టళ్లను, ఏ గృహాలు యీ రాష్ట్రంలో విపరీతంగా పెట్టించి ప్రతి ఒక చదువుకొన్న విద్యార్థికి, ఒక చదువుకొన్న అమ్మాయి దొరికేలాగున చేయాలని సూచిస్తూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. కె ఆర్. శర్మ: అధ్యక్షా అన్ని గ్రామాలలో యీ వెనుకబడిన తరగతులవారు, హరిజనులు ఏ పరిస్థితిలో ఉన్నారో వివరించటానికి, నా దగ్గర ఉన్న ఒక్క ఇన్‌సిడెంటు ఇక్కడ చెబితే, యీనాడు వారి పరిస్థితి ఏవిధంగా ఉన్నదో తెలుసుకోగలుగుతాము. ఇది నెల్లూరుజిల్లా కందుకూరు తాలుకా అయ్యప్పురాజుపాలెం తంగెళ్ల వద్ద జరిగిన సంఘటన. సుమారు 3? కుటుంబాల పేదలు 70 ఎకరాల మెట్టభూమికి పట్టాలు తీసుకుంటే-ఆ పట్టాలు సంపాదించు కున్నారని అక్కడవున్న కాస్టు హిందూ, మిగతా పెద్ద రైతులందరూ వారిని సోషల్ బాయకాటు చేశారు. వారు ఆ 70 ఎకరాలలో వేసుకొన్న పంట పైరున్నంగను అక్కడ ఉన్న కాస్టు హిందూస్ మిగతా రైతులు నాశనంచేసి, పశువులను మేప చెరచి బ్రహ్మాండమైన నష్టం కలిగించారని ప్రకటించారు. ఆదేవిధంగా జరిగినట్లు ఒక మిత్రుడు నాకు జాబుకూడ వ్రాశారు. అక్కడ ఉన్న మాలలు, రజకులు మిగతా వెనుకబడినవారు అందరూ చాలా దినాలుగా ఆ పొలం సాగుచేసుకుంటూ వారు తమకు ఆభూమికి పట్టా ఇవ్వమంటేనే-అపట్టాలు ఇవ్వటానికి అడ్డపడిన వక్తులు, పెద్దరైతులు ఎవరైతే ఉన్నారో వారందరు, వీరికి పట్టాలు ఎప్పుడైతే ప్రభుత్వంవారు ఇచ్చారో, ఇచ్చిన మరుసటి దినంనుండి, వీరిపైన ప్రత్యేకంగా ఒక కక్ష సాధిస్తూ, వారిని ఊళ్లో మంచినీళ్లు తెచ్చుకోడానికి బావుల దగ్గరకు రానివ్వటం లేదు కొన్ని రజక కుటుంబాల ద్వారా పనులు చేయించుకోవటం మాని వేశారు. వారు ఆ ఊరును కంప్లీటుగా వదలిపెట్టిపోయే పరిస్థితి యీవిధమైన సోషల్ బాయికాటు యీ 1965వ సంవత్సరంలో- ప్రభుత్వం కోట్లకొలది రూపాయలు ఖర్చుపెట్టి, సమాజంలో వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేస్తున్నామని అనుకొనే యీరోజుల్లో, వెనుకబడిన తరగతులవారిని పైకి తీసుకురావాలని బ్రహ్మాండమైన ఉపన్యాసాలు చేస్తున్న యీ దినాలలో- యీ పరిస్థితులు గ్రామాలలో ఉన్నవన్నది ప్రభుత్వం గుర్తిస్తే, యీనాడు వారికొరకుచేస్తున్న కార్యక్రమాలు మనం ఏవిధంగాజరుపుతున్నాము అన్నది పునరాలోచించ వలసిన అవసరం ఏర్పడుతుంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల

యంలో శ్రీ అచ్చన్నగారు ఒక ఉపన్యాసం చేశారు. చట్టము, కాన్‌స్టిట్యూషన్, మిగతా ప్రొవిజన్స్ వారు కోట్ చేసి చెప్పారు. అయితే దీనిలో ఏర్పడిన ఒక ప్రత్యేక పరిస్థితి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది ఆర్థికంగా వెనుకబడిన తరగతి అని ఏదైతే కేటాయించామో, దానివల్ల వచ్చిన ప్రమాదం ఏమిటంటే - గ్రామాలలో, అక్కడ ఉన్నటువంటి రెడ్డి సర్టిఫికేటో, కరణం సర్టిఫికేటో - ఇలాంటి సర్టిఫికేటు తీసుకొని - బాగా భూవసతి ఉన్నటువంటి వ్యక్తికూడ తన ఆదాయం 120 రూపాయల కంటె తక్కువ ఉన్నట్లు వేయించుకొని, వారంతా ఈ అవకాశం ఉపయోగించుకొని స్కాలర్‌షిప్స్ పొందడానికి అవకాశం ఉంటుంది నిజంగా వెనుకబడిన తరగతులకు చెందినవారికి, ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడిన వారికి - పట్టణాలలో ఉద్యోగస్థులుగా ఉండినవారికి, చిన్న చిన్న కొట్లలో పని చేసేవారికి, అతడు, అతని భార్య కలిపి సంపాదించినప్పటికి 120 రూపాయల రాబడి ఉంది, వారికి ముగ్గురు, నలుగురు పిల్లలు ఉంటే, వారు తమ పిల్లలకు చదువు చెప్పించుకోవాలంటే ఈ స్కాలర్‌షిప్సు వారికి అందకుండా పోయే ప్రమాదం వుంది గ్రామీణ ప్రజానీకంలో వుండే పెద్ద పెద్దవారు ఈ అవకాశాన్ని వుపయోగించుకొని, నిజంగా అవసరం వున్నవారికి ఈ స్కాలర్‌షిప్స్ అందకుండాపోయే ప్రమాదం దీనిలో వుందికాబట్టి ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రభుత్వం తిరిగి పరిశీలించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. జిల్లా స్థాయిలో బ్లాకుల క్రింద పనిచేస్తూ స్టేటస్టికల్ డిపార్టుమెంటు ఒకటి ఏర్పాటు చేశారు. దానిమీద కంట్రోలు అక్కడ వున్న బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్‌ది, ఆ బ్లాకుకు సంబంధించిన ఆఫీసర్‌ది. వారి కంట్రోలు వుండటమే గాక, ప్రతి విషయంలో వారిమీద ఆధారపడి వుండేటటువంటి డిపార్టుమెంటుగా ఈ స్టాటస్టికల్ డిపార్టుమెంటు ఏర్పడితే వారు సక్రమమైన స్టాటస్టిక్స్ ఇవ్వడానికి వీలులేకుండా పోతుంది. ఆ బ్లాక్‌కు ఏర్పాటుచేసిన ఫిజికల్ టార్గెట్సు ఆ ఫిగర్స్ పూర్తిచేశామనే పద్ధతిన ఆ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ చెబితే, ఆయన కంట్రోలు క్రింద వున్న ఈ స్టేటస్టికల్ డిపార్టుమెంటు ఆ బి.డి.ఓ. చెప్పిన ప్రకారమే స్టేటస్టిక్స్ తయారుచేయటం జరుగుతుంది. దానివల్ల ఏ ప్లాను, ఏ కార్యక్రమాలు ఏ టార్గెటు ఏర్పాటు చేసుకున్నామో, అవి పూర్తయినట్లు కాగితం రూపకంగా మాత్రమే యేర్పడేవిగా పరిణమిస్తున్నాయి. ఎగ్జిక్యూటివ్ వర్క్సు, కార్యక్రమములు నిర్వహించేటటువంటి ఎగ్జిక్యూటివ్ డిపార్టుమెంటుకు భిన్నంగా వుండగలిగే పద్ధతిలో దానికి సెపరేటుగా వుండే పద్ధతిలో ఈ స్టేటస్టికల్ డిపార్టుమెంటు యేర్పడితే

తప్ప, ఈ స్టేటస్టికల్ డిపార్టుమెంటు చేయవలసిన పని సక్రమంగా చేయటానికి వీలుండదు అనేది ప్రభుత్వ దృష్టిలో పెట్టుకోకపోతే ప్రయోజనం లేదు......

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- రేపు ఉదయం 8-30 గంటల వరకు యీ సమావేశం వాయిదా వేయడమైనది.

(The House then adjourned till Half past Eight of the clock on Saturday, the 20th March, 1965)